WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక


గురువారం మే 8, 2025 | సంపుటి - 21 | సంచిక 231 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam


## చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి

### ఆపరేషన్ సిందూర్‌పై రష్యా స్పందన



**మాస్కో:** ఉగ్రమూకలపై భారత్ ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ పై రష్యా స్పందించింది. ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించిన రష్యా భారత్, పాకిస్థాన్ చర్చల తో సమస్యను పరిష్కరించుకోవాలని సూచించింది. సిమ్లా ఒప్పందం, ▸▸తరువాయి 2లో


TV3 CHANNEL

ఆపరేషన్ సిందూర్ సరైన పేరు

- ఉగ్రమూకలపై దాడితో అమరుల ఆత్మశాంతి
- దాడిలో మరణించిన వినయ్ నర్వాల్ సతీమణి హిమాన్షీ




భారత యుద్ధ విమానాలు మరోమారు గర్జించాయి. పాక్ భూభాగంలోని ఉగ్ర మూకలు లక్ష్యంగా 'ఆపరేషన్ సిందూర్' చేపట్టింది. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిరది. అర్ధరాత్రి వేళ మన విమానాలు దాయాది ఆక్రమణలో ఉన్న ఆక్రమిత కాశ్మీర్ సహా పాక్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలను వైమానికదధలం ధ్వంసం చేసింది. కేవలం అరగంటలోనే ఈ తొమ్మిది స్థావరాలు భస్మీపటలం అయ్యాయి. ఈ విశేషాలను కేంద్ర విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ ప్రత్యేకంగా విలేకర్ల సమావేశంలో వెల్లడించారు.

# ఆపరేషన్ సిందూర్

## పాక్ గడ్డపై బాంబుల వర్షం - ఉగ్రస్థావరాలు లక్ష్యంగా దాడులు

కనీసం వందకు పైగానే ఉగ్రవాదుల హతం • వివరాలు వెల్లడించిన ఆర్మీ అధికారులు

## ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

- సైన్యానికి మనో ధైర్యం ఇచ్చేలా నేడు ర్యాలీ
- అసత్య ప్రచారాలు చేసే వారిపై కఠిన చర్యలు
- ఆస్పత్రులు, మందుల నిల్వలు, రక్త నిల్వలు సన్నద్ధం చేసుకోండి
- 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్
- ఉద్యోగులు, అధికారులు, మంత్రుల విదేశీ పర్యటనలు రద్దు
- అధికారులతో అత్యవసర సమావేశంలో ఆదేశించిన సీఎం రేవంత్

**న్యూఢిల్లీ, (నినాదం):** 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో సైన్యంతో మనమంతా వెన్నంటి ఉన్నామనే సందేశం ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం ఉదయం అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇలాంటి సమయంలో రాజకీయాలకు తావు లేదన్నారు. అత్యవసర సేవలు అందించే విభాగాల ఉద్యోగుల సెలవులను రద్దు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులు, ▸▸తరువాయి 2లో




## ఆర్మీని చూసి గర్విస్తున్నాం

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్



ఆపరేషన్ సిందూర్ ను చేపట్టిన భారత ఆర్మీని చూసి గర్విస్తున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లోని ఉగ్రస్థావరాలపై భారత బలగాల దాడుల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక





### లంకాదహనంలాగా

## సైన్యం దాడులు


### రక్షణమంత్రి రాజ్‌నాథ్

ఆపరేషన్ సిందూర్‌ను రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ లంకాదహనంతో పోల్చారు. హనుమాన్ లంకా దహనం చేసినట్లే.. మన సైన్యం ఉగ్రవాదులపై దాడి చేసిందని రక్షణ

### ఆపరేషన్ సింధూర్‌పై

## విదేశాలకు సమాచారం

ఆయా దేశాలకు తెలియచేసిన అజిత్ ధోవల్



### ఆపరేషన్ సింధూర్ మనందరికీ

## గర్వకారణం

- పహల్గామ్‌కు భారత్ ప్రతీకార దాడి
- కేబినెట్ సమావేశంలో ప్రధాని మోడీ వివరణ

2లో..


## అంతం కాదిది.. ఆరంభం మాత్రమే

- అసలు సినిమా ముందుంది - ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే వ్యాఖ్యలు

## బలగాలకు పవన్ సెల్యూట్

- మోడీ నాయకత్వంలో ఉగ్రవాదం అంతానికి బాసట
- సైనిక చర్యలపై ఎవ్వరూ అతిక్రమించి పోస్టులు పెట్టరాదు
- పెడితే ఖబర్దార్ అని హెచ్చరించిన పవన్ కళ్యాణ్

**హైదరాబాద్, (నినాదం):** పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండి యన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భం గా భారత బలగాలకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యల ను పవన్ కల్యాణ్ ప్రశంసిం చారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. ▸▸తరువాయి 2లో



# బారీ ఎన్‌కౌంటర్...

## 22మంది మావోల మృతి...

- కర్రెగుట్టలో కొనసాగుతున్న కూంబింగ్ • నలువైపులా చుట్టుముట్టిన భద్రతా బలగాలు
- డ్రోన్ కెమెరాల సాయంతో గాలింపు చర్యలు • ఎదురుకాల్పుల్లో మావో పార్టీకి బారీ నష్టం



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** ఆపరేషన్ కగార్ పేరుతో కర్రెగుట్ట ప్రాంతంలో కొనసాగుతున్న కూంబింగ్ ఆపరేషన్‌లో మావోయిస్టు పార్టీ బారీ మూల్యం చెల్లించుకుంది. మంగళవారం చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా ఊసూరు బ్లాక్ కర్రెగుట్టల్లో జరిగిన ఎన్‌కౌంటర్ లో 22 మంది మావోయిస్టులు మృతి చెందారు. గత 15 రోజులుగా ఆపరేషన్ కర్రెగుట్టల పేరిట భద్రతాబలగాలు చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్, సుక్మా, తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల సరిహద్దుల్లో విస్తరించి ఉన్నగుట్టల్లో కూంబింగ్ కొనసాగుతోంది. కర్రెగుట్ట ప్రాంతాన్ని ఆధీనంలోకి తీసుకున్న భద్రతా బలగాలు డ్రోన్ కెమెరాల సాయంతో ఈ ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నారు. అయితే ఈ క్రమంలో గుట్ట ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు కన్పించడంతో భద్రతా బలగాలు అప్రమత్తమయ్యాయి.ఈ నేపథ్యంలో భద్రతాబలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 22మంది మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీస్ వర్గాలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం బార్డర్ నుంచి పూజారి కాంకేర్ మీదుగా బలగాలు వెళ్తున్న క్రమంలోనే ఎదురుకాల్పులు జరిగాయని, ▸▸తరువాయి 2లో

### పోలవరం బ్యాక్ వాటర్

# ముప్పు తప్పించాలి

- కృష్ణా నీటి అక్రమవాడకాలకు చెక్
- వలుచోట్ల టెలీమెట్రీ ఏర్పాటు చేయాలి
- కేంద్ర జలసంఘాన్ని కోరిన మంత్రి ఉత్తమ్



**న్యూఢిల్లీ, (నినాదం):** కృష్ణా నది నుంచి ఎపి అక్రమంగా నీటిని తరలించకుండా నియంత్రణ అవసరమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మేరకు నదిపై వివిధ ప్రదేశాల్లో టెలి మెట్రీ పరికరాలను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే, పోలవరం బ్యాక్ వాటర్ వల్ల ముంపు ప్రమాదం ఉందని పేర్కొంటూ రిటెన్షన్ వాల్ నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైన్ తో తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢల్లీలో బుధవారం భేటీ అయ్యారు. వివిధ ప్రాజెక్టులతో పాటు అనేక అంశాలను చర్చించారు. మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు-రంగా రెడ్డి ప్రాజెక్టులపై వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు. మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడం పై జాతీయ డామ్ సంరక్షణ సంస్థ నివేదిక ఇచ్చిన నేపథ్యంలో తదుపరి కార్యాచరణ పై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగింది. అనంతరం సమావేశ వివరాలను ఉత్తమ్ వెల్లడిరచారు. తెలంగాణ రాష్ట్ర నీటిపారుదల ▸▸తరువాయి 2లో






### పార్టీ నిర్మాణంపై

# దృష్టి పెట్టాలి

- గ్రామ స్థాయిలో బూత్ కమిటీల వరకు ప్రత్యేక దృష్టి
- పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు జగన్ ఆదేశం



**అమరావతి (నినాదం):** మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారని.. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు పరిశీలకులు పనిచేస్తారన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు-లో ఉండేలా చూసుకోవాలని వైఎస్ జగన్ ఆదేశించారు. ▸▸తరువాయి 2లో

### దేశంలో భయానక

## పరిస్థితులు లేవు

- ప్రజలు అప్రమత్తంగా ఉంటే చాలు
- నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్



**హైదరాబాద్, (నినాదం):** దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ సూచించారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడవద్దని అన్నారు. ▸▸తరువాయి 2లో

### వంశీ రిమాండ్

## మరోమారు పొడగింపు

21 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు

**విజయవాడ,(నినాదం):** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని కష్టాలు వెంటాడుతూనే ఉన్నాయి. వంశీ రిమాండ్‌ను మరోసారి పొడిగిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులు ఇచ్చింది. ▸▸తరువాయి 2లో


### ఆదర్శవంతంగా రఘునాథపాలెం

## మండలం తీర్చిదిద్దుతాం

- కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం
- లాభసాటి పంటలు ఆయిల్ పామ్ సాగు చేసి రైతులు బాగుపడాలి
- వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

వివరాలు 3లో..



# భారత్ ఆపరేషన్ సిందూర్

న్యూఢిల్లీ, (నినాదం): పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసినట్లు– తెలిపారు. ఈసందర్భంగా కోట్లీలోని గుల్పూర్ టెర్రర్ క్యాంప్‌పై ఎలా దాడి చేశామనేది సోఫియా ఖురేషి వీడియో ప్రదర్శించారు. ఇక్కడే గతంలో 'పూంచ్' దాడులకు పాల్పడిన ఉగ్రవాదులు శిక్షణ తీసుకున్నారంటూ పేర్కొన్నారు. అర్ధరాత్రి 1.05 నుంచి 1.30 గంటల వరకు ఆపరేషన్ సిందూర్ నిర్వహించాం. దాదాపు 25 నిమిషాల పాటు సాగింది. పహల్గాం మృతులకు న్యాయం చేసేందుకే ఆపరేషన్ సిందూర్ నిర్వహించామని పేర్కొన్నారు. భావల్పూర్ టెర్రర్ క్యాంప్ అంతర్జాతీయ సరిహద్దుకు 30 కి.మీ. దూరంలోనే ఉంటుంది. లష్కరే తోయిబాకు చెందినదిగా గుర్తించాం. రాజౌరి – పూంచ్ ప్రాంతాల్లో ఇందులోని ఉగ్రవాదులు యాక్టివ్‌గా ఉన్నారు. ఇక్కడే 2023, 2024లో పూంచ్ దాడుల్లో కీలకంగా వ్యవహరించిన ఉగ్రవాదులు శిక్షణ పొందినట్లు మాకు సమాచారం ఉందని సోఫియా తెలిపారు. ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిలో 28 మంది మరణించిన సంగతి తెలిసిందే. ఈ ఉగ్రదాడి వెనుక పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాద సంస్థ హస్తం ఉన్నట్లు– పెద్ద ఎత్తున ఆరోపణలు వినిపించాయి. ఈ నేపథ్యంలోనే లష్కరే తోయిబా, జైషే మహ్మద్ వంటి ఉగ్రవాద సంస్థలపై భారత్ సైన్యం విరుచుకుపడిరది. భారత్ జరిపిన దాడుల్లో దాదాపు 100 మందికి పైగా ఉగ్రవాదులు చనిపోయినట్లు– తెలుస్తోంది. అంతేకాకుండా పలువురు తీవ్రంగా కూడా గాయపడ్డారని సమాచారం. అయితే, భారత్ ప్రతికారంపై దేశ వ్యాప్తంగా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. న్యాయం జరిగిందంటూ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు.

**ఆపరేషన్ సింధూర్ మనందరికీ గర్వకారణం**

పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార దాడులు చేసింది. దీనికి సంబంధించి బుధవారం క్యాబినెట్ సమావేశం జరిగింది. ఈ దాడి గురించి ప్రధాని మోడీ సభ్యులకు వివరించారు. ఇది మనందరికీ గర్వకారణమైన క్షణమని ఆయన హర్షం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. భద్రతాబలగాలు చేసిన కచ్చితమై దాడిగా 'ఆపరేషన్ సిందూర్'ను అభివర్ణించారని సమాచారం. పీఓకేలో ఐదు, పాక్‌లో నాలుగు ఉగ్రశిబిరాలను ఎలా లక్ష్యంగా చేసుకున్నారో ప్రధాని వారికి చెప్పారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రదాడి తర్వాత దేశ ప్రజల్లో ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఆ క్లిష్ట సమయంలో ప్రధాని మోదీ దేశాన్ని నడిపిన తీరును సభ్యులు కొనియాడారని తెలుస్తోంది. ఈ క్యాబినెట్ మీట్ తర్వాత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్మును మోదీ కలిశారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత తొలిసారి వీరు సమావేశం అయ్యారు. దీంతో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడిరది. ఇదిలా ఉంటే.. 'ఆపరేషన్ సిందూర్'ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సంగతి తెలిసిందే. ఇక, ఉగ్రవాద శిబిరాలపై దాడులను భారత ఉన్నతాధికారులు ప్రపంచ దేశాలకు వివరించారు.

**అంతం కాదిది.. ఆరంభం మాత్రమే**

అంతం కాదిది ఆరంభం అని భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. సినిమా అప్పుడే అయిపోలేదు..ఇంకా ఉంది' అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా.. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో భారత ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ నరవణే కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్ర స్థావరాలపై దాడిని ఉద్దేశిస్తూ..మాజీ చీఫ్‌ఆఫ్ ఆర్మీ స్టాఫ్ జనరల్ శంకర్ రాయ్ చౌదరి కూడా స్పందించారు. ఉగ్రస్థావరాలపై భారత బలగాలు చేసిన దాడిని అద్భుతమైన ప్రణాళికతో కూడిన గొప్ప ఆపరేషన్‌గా ప్రశంసించారు. ఈ దాడులను భారత్ ఆపకూడదని.. కొనసాగించాలని సూచించారు. ఇది యుద్ధం లాంటి పరిస్థితి కాదని.. ఇప్పటికే ఇరుదేశాల అప్రకటిత యుద్ధం కొనసాగుతోందని అన్నారు.

**పరస్పర చర్చలతో సమస్యలు పరిష్కరించుకోండి**

లాహూర్ డిక్లరేషన్ ఆధారంగా ఇరు దేశాలు సమస్యను పరిష్కరించుకోవాలని కోరింది. 21వ శతాబ్దంలో రక్తం చిందించడం ఆమోదయోగ్యం కాదని అభిప్రాయపడిరది. పాకిస్తాన్‌లోని బహవల్‌పూర్‌లోని సుభాన్ అల్లా మసీదుపై భారతదేశం జరిపిన దాడిలో తన కుటుంబంలోని 10 మంది సభ్యులు నలుగురు సన్నిహితులు మరణించారని పాకిస్తాన్‌లో నివసిస్తున్న మౌలానా మసూద్ అజార్ ప్రకటించాడు. అతను నాయకత్వం వహిస్తున్న ఉగ్రవాద సంస్థ – జైష్–ఎ–మొహమ్మద్ (జెఎం) బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో, మృతుల్లో అతని అక్క, ఆమె భర్త, అతని మేనల్లుడు, అతని భార్య, ఒక మేనకోడలు ఇంకా అతని కుటుంబంలోని ఐదుగురు పిల్లలు ఉన్నారని పేర్కొంది. ఈ దాడిలో అజార్ సన్నిహితులు ముగ్గురు, వారిలో ఒకరి తల్లి మరణించారని కూడా ఆ బృందం తెలిపింది. ఇలా ఉండగా, ఫిబ్రవరి 2019లో జెఎం భారత్ లో ఆత్మాహుతి బాంబు దాడి చేసింది. ఇది భారత పాలిత కాశ్మీర్‌లో 40 మంది సైనికులను పొట్టనపెట్టుకుంది. ఇక తాజాగా పహల్గాం దాడి తర్వాత భారత్ యుద్ధం చేసి ఉగ్రమూకను అంతం చేయాలని కంకణం కట్టు–కుని ముందుకు సాగుతోంది.

**ఆర్మీని చూసి గర్విస్తున్నాం**

గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సచిన్ పైలట్ తదితరులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రస్తుత పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం ఉగ్ర స్థావరాలపై ఉక్కుపాదం మోపిన భారత సాయుధ దళాలను చూసి గర్విస్తున్నట్లు ప్రకటన విడుదల చేశారు. ఇక, ఆపరేషన్ సిందూర్ పై ఖర్గే మాట్లాడుతూ.. దేశ రక్షణ విషయంలో సైనికులు తీసుకొనే ప్రతి నిర్ణయానికీ కాంగ్రెస్ మద్దతు ఉంటుందని తెలిపారు.దేశ రక్షణ కోసం మనమంతా ఐక్యంగా ఉండాలని ఖర్గే అన్నారు. కాగా, భారత సాయుధ దళాలు.. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌లోని బహవల్‌పూర్‌లోని జైష్–ఎ–మొహమ్మద్ ప్రధాన స్థావరంతోపాటు– మురిద్కేలోని లష్కరే–ఎ–తోయిబా వంటి తొమ్మిది ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని మిస్సైల్స్‌తో విరుచుకుపడ్డాయి. భారత సైనికుల దాడుల్లో భారీగా ఉగ్రవాదులు మరణించినట్లు– సమాచారం.

**లంకాదహనంలాగా సైన్యం దాడులు**

మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో పాకిస్తాన్‌కు గట్టి సమాధానం ఇచ్చామని మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. పాక్‌లోని ఉగ్రదాడుల శిబిరాలపై భారత్ బుధవారం వేకువజామున దాడి చేసిన విషయం తెలిసిందే. ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 50 బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల ప్రారంభోత్సవం సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన సైనికులు రాత్రి అద్భుత పరాక్రమం ప్రదర్శించారన్నారు. మన సైనికులు రాత్రి ఒక చరిత్ర సృష్టించారన్నారు. సాధారణ పౌరులకు ఎలాంటి సిబ్బంది లేకుండా దాడులు చేశారన్నారు.

**ఆపరేషన్ సింధూర్‌పై విదేశాలకు సమాచారం**

పహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ఆపరేషన్ సిందూర్‌తో ప్రతీకారం తీర్చుకుంది. పీఓకే, పాకిస్తాన్‌లోని మొత్తం 9 ఉగ్రస్థావరాలపై 24 దాడులు నిర్వహించింది. ఈ దాడుల్లో లష్కరే తోయిబా, జైషే మహ్మద్ ఉగ్రవాదులు పదుల సంఖ్యలో మరణించారు. అయితే, ఈ దాడుల గురించి జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ ప్రపంచదేశాలకు వివరించారు. భారతదేశానికి ఉద్రిక్తతల్ని పెంచే ఉద్దేశ్యం లేదని, ఒక వేళ పాకిస్తాన్ దాడి చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని, దృఢంగా ప్రతీకారం తీర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నట్లు– మిత్ర దేశాలకు వెల్లడిరచారు. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లో ఉగ్రవాద స్థావరాలపై భారత్ ఎటాక్ చేసిన తర్వాత, అజిత్ దోవల్ యూకే, యూఎస్, సౌదీ అరేబియా, జపాన్, రష్యా, ఫ్రాన్స్‌లతో మాట్లాడారు. తాము ఉగ్రవాద స్థావరాలను మాత్రమే టార్గెట్ చేశామని, సామాన్య ప్రజలు, పాక్ ఆర్మీ ఆస్తులపై దాడులు నిర్వహించలేదని తెలిపారు. భారత్ తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానం గురించి దోవల్ తన సహచరులతో పంచుకున్నారు.

# బారీ ఎన్‌కౌంటర్...

సంఘటనా స్థలంలో మావోయిస్టుల మృతదేహాలతో పాటు ఆయుధాలను, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. పర్వతాలు, గుట్టల సమూహంతో ఉన్న కర్రెగుట్ట ప్రాంతాన్ని ఇప్పటికే భద్రతా బలగాలు తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. సీఆర్పీఎఫ్, బస్తర్ ఫైటర్స్, ఎస్టీఎఫ్. డీఆర్జీ, ఐటీబీపీ, సీఏఎఫ్ బలగాలు గత పదిహేను రోజులుగా బేస్ క్యాంపులను ఏర్పాటు చేసుకుని ఈ ఆపరేషన్ చేస్తున్నాయి. హెలి కాప్టర్లు, డ్రోన్లు, డాగ్, బాంజ్స్క్వాడ్ తో కర్రెగుట్టల ప్రాంతాలను జల్లెడపడుతూ బీజాపూర్, సుక్మా, భద్రాద్రికొత్తగూడెం, ములుగు జిల్లాలతో పాటు మహారాష్ట్రలోని గడ్చిరోలీ వైపు నుంచి కర్రెగుట్టల ప్రాంతాలను చుట్టుముట్టినట్లు సమాచారం.
కర్రెగుట్ట ప్రాంతంలోని బంకర్‌లలో మావోయిస్టులు ఉంటే బయటకు వచ్చే అవకాశం లేకుండా అష్టదిగ్బంధనం చేసినట్లు ఓ అధికారి తెలిపారు. గత పదిహేను రోజులుగా ఆపరేషన్ కగార్ పేరుతో ఈ ఆపరేషన్‌లో ఇప్పటికే పలు ఎన్‌కౌంటర్‌లలో మావోయిస్టులు మృతితో బారీ మూల్యం చెల్లించుకుంది.

# ఆపరేషన్ సిందూర్‌తో ప్రభుత్వం అప్రమత్తం

మంత్రులు, అధికారులందరూ అందుబాటులో ఉండాలన్నారు. మంత్రులు, అధికారులు విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ఆదేశించారు. ఉద్యోగులు, మీడియా, సోషల్ మీడియాలో అనవసర ప్రకటనలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 24 గంటలూ ప్రజలకు అందుబాటులో ఉండేలా టోల్‌ఫ్రీ నంబర్ సిద్ధం చేయాలని రేవంత్‌రెడ్డి ఆదేశించారు. భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయం త్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించనున్నారు. నగరంలోని సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ఇది కొనసాగనుంది. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రు లు, ఇతర నేతలు పాల్గొననున్నారు. ఇండియన్ ఆర్మీ పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. ఈ నేపథ్యంలో కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, డీజీపీ జితేందర్,హోం సెక్రటరీ రవి గుప్తా, ఆర్మీ, పోలీస్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్, ఇతర సంబంధిత విభాగాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజల రక్షణకు సంబంధించి అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు.భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం సాయంత్రం 6 గంటలకు ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్ వరకు ర్యాలీ చేపట్టనున్నారు. ఈ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, ఇతర నేతలు పాల్గొననున్నారు. విదేశీ పర్యటనలు రద్దు చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్ వంటి దేశాల నుంచి అనధికారికంగా నివసిస్తున్న వారిని తక్షణమే అదుపులోకి తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపైన కఠినంగా వ్యవహరించాలని అన్నారు. బ్లడ్ బ్యాంకుల్లో రక్తనిల్వలు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. అత్యవసర మెడిసిన్ సిద్ధం చేసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ప్రైవేటు– ఆస్పత్రుల్లో బెడ్‌ల అందుబాటుపైన ఎప్పటికప్పుడు సమాచారం తీసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. రెడ్ క్రాస్ సమన్వయం చేసుకోవాలని అన్నారు. ఆహార నిల్వలు తగినంత ఉండేలా చూడాలని తెలిపారు. సైబర్ సెక్యూరిటీ మీద అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేసే వారిపైన ఉక్కు పాదం మోపాలని హెచ్చరించారు. ఫేక్ న్యూస్ వల్ల ప్రజల్లో మరింత ఆందోళన పెరిగే అవకాశం ఉందని అన్నారు. ఫేక్ న్యూస్‌ను అరికట్టడానికి ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. రాజధానిలోని మూడు కమిషనరేట్ల పరిధిలో సీసీ కెమెరాలను కమాండ్ కంట్రోల్ రూంకి అనుసంధానం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. అన్ని జిల్లా కేంద్రాలతో పాటు– సున్నిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండటంతో పాటు– భద్రతను పెంచాలని సూచించారు. హైదరాబాద్‌లోని అన్ని విదేశీ రాయబార కార్యాలయాల దగ్గర భద్రతను పెంచాలని ఆదేశించారు. ఐటీ– సంస్థల దగ్గర భద్రతను పెంచాలని అన్నారు. హైదరాబాద్ నగరంలో పోలీసులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అవసరమైతే పీస్ కమిటీలతో మాట్లాడాలని సూచించారు.

# వంశీ రిమాండ్ మరోమారు పొడగింపు

పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న వంశీ.. ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో ఉన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో వంశీ రిమాండ్ నేటితో ముగిసింది. దీంతో ఈరోజు ఆయనను పోలీసులు జిల్లా జైలు నుంచి తీసుకుని సీఐడీ కోర్టులో హాజరుపరిచారు. వంశీకి ఈనెల 21 వరకు రిమాండ్ పొడిగించింది కోర్టు. ఆ వెంటనే ఆయనను తిరిగి జిల్లా జైలుకు తరలించారు. మంగళవారం సత్యవర్ధన్ కిడ్నాప్ కేసులో వంశీకి ఎదురుదెబ్బే తగిలింది. ఈ కేసులో రిమాండ్ ముగియడంతో వంశీని విజయవాడ కోర్టులో హాజరుపర్చగా.. ఈనెల 13 వరకు రిమాండ్‌ను పొడిగించింది న్యాయస్థానం. ఈ కేసులో వంశీతో పాటు– వెలినేని శివరామకృష్ణ ప్రసాద్, గంటా వీర్రాజు, నిమ్మ చలపతి, వేల్పూరు వంశీబాబు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం తెలిసిందే. నిన్న వీరందరి రిమాండ్ ముగియడంతో కోర్టులో హాజరుపర్చగా.. రిమాండ్‌ను పొడిగిస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కేసులో పరారీలో ఉన్న పలువురిని పట్టు–కునేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. కాగా.. వంశీని కుటు–ంబసభ్యులతో గంట పాటు మాట్లాడేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది.

# పోలవరం బ్యాక్ వాటర్ ముప్పు తప్పించాలి



శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో కేంద్ర జల సంఘం ఛైర్మన్ అతుల్ జైతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మేడిగడ్డ, సమ్మక్క సారక్క, పాలమూరు–రంగారెడ్డి వంటి ప్రధాన ప్రాజెక్టులపై చర్చ జరిగింది. రాష్ట్ర నీటిపారుదల శాఖకు చెందిన ఉన్నతాధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇక మేడిగడ్డ డ్యామ్ కూలిపోవడంపై జాతీయ డ్యామ్ సంరక్షణ సంస్థ ఇప్పటికే నివేదికను సమర్పించింది. ఈ నివేదికలో మేడిగడ్డ డిజైన్, ఆపరేషన్‌లో లోపాలున్నాయని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్.. ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా, ప్రాజెక్ట్ పునరుద్ధరణకు సరైన మార్గాలను అన్వేషిస్తున్నాం అని పేర్కొన్నారు. డీపీఆర్‌లో చూపిన స్థలం ఒకటి కాగా, అసలు నిర్మాణం వేరే ప్రాంతంలో జరిగిందని ఆయన విమర్శించారు. మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీల విషయంలో కేంద్ర జల సంఘంతో సంప్రదింపులు కొనసాగించాల్సిన అవసరం ఉందని ఎన్డీఎస్ఏ సూచించిందని చెప్పారు.అలాగే నూతన నిర్మాణాలు, కేటాయింపులపై ఆయన చర్చించారు. ఇందులో భాగంగా మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజీలను పునరుద్ధరించాలా లేదా అనే అంశంపై తుది నిర్ణయం తీసుకోలేదని మంత్రి తెలిపారు. అలాగే తుమ్మిడి హట్టి వద్ద కొత్త ప్రాజెక్టును నిర్మించనున్నట్లు– వెల్లడిరచారు. ఇంకా సమ్మక్క సారక్క ప్రాజెక్టుకు 44 టీ–ఎంసిల నీటిని త్వరితగతిన కేటాయించాలని కోరారు. వీటితోపాటు– పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టుకు మొత్తం 90 టీ–ఎంసిలు అవసరమని, తక్షణమే 45 టీఎంసులను ముందుగా కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్-1 మెయిన్స్ కుంభకోణం ధాత్రి మధుకు 21వరకు కోర్టు రిమాండ్

విజయవాడ : వైకాపా ప్రభుత్వ హయాంలో జరిగిన ఏపీపీఎస్సీ గ్రూప్–1 మెయిన్స్ జవాబు పత్రాల మూల్యాంకనం కుంభకోణం కేసులో 'క్యామ్‌సైన్' డైరెక్టర్ పమిడికాల్వ మధుసూదన్ అలియాస్ ధాత్రి మధుకు విజయవాడ కోర్టు మే 21వరకు రిమాండ్ విధించింది. మంగళవారం ఆయన్ను హైదరాబాద్‌లో అరెస్టు చేసిన పోలీసులు.. విజయవాడకు తరలించారు. ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్య పరీక్షల అనంతరం నేడు కోర్టులో హాజరు పరిచారు. దీంతో మధుకు న్యాయస్థానం 14 రోజుల పాటు– రిమాండ్ విధించడంతో అతడిని పోలీసులు విజయవాడ జిల్లా జైలుకు తరలించారు. ఏపీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ సమాధాన పత్రాల మూల్యాంకనంలో కుంభకోణం కేసులో ఏ2గా ఉన్న క్యామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమి–టె–డ్‌కు మధుసూదన్ డైరెక్టర్‌గా ఉన్నారు. ఏపీపీఎస్సీ అప్పటి కార్యదర్శి, సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు ఆదేశాల మేరకు మూల్యాంకనంలో భారీ అక్రమాలకు క్యామ్‌సైన్ తెరలేపిందని, హాయ్‌ల్యాండ్ వేదికగా మాన్యువల్ మూల్యాంకనమే చేపట్టలేదని పోలీసుల దర్యాప్తులో తేలింది. కానీ మూల్యాంకనం చేసినట్లు–గా నమ్మించేందుకు అర్హత లేని వ్యక్తులు, అనామకులు, గృహిణులను తాత్కాలికంగా నియమించుకుని నాటకం నడిపించింది. వారిని పోలీసులు విచారించగా తాము జవాబు పత్రాలను కనీసం తెరిచి చూడలేదని, క్యామ్‌సైన్ యాజమాన్యం చెప్పిన మార్కులు మాత్రమే వాటిపై నమోదు చేశామని వెల్లడిరచారు. ఈ క్రమంలో హైదరాబాద్ బంజారాహిల్స్ రోడ్ నంబర్–10 పంచవటి కాలనీలోని క్యామ్‌సైన్ మీడియా కార్యాలయంలో సోదాలు నిర్వహించిన దర్యాప్తు అధికారులు.. మధుసూదన్‌ను సుదీర్ఘంగా విచారించారు. ఈ కుంభకోణంలో ఆయన ప్రమేయంపై కీలక సమాచారం రాబట్టారు. విచారణ ముగిసిన అనంతరం మంగళవారం రాత్రి అతడిని అరెస్టు చేశారు.

## కెనాల్‌లో మునిగి వృద్ధురాలితో సహా ఇద్దరు పిల్లల మృతి

అనంతపురం: కల్లూరు గ్రామం విషాదం చోటు– చేసుకుంది. కెనాలో ఈతకు దిగి ముగ్గురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు కాగా ఒకరు వృద్ధురాలు.. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కల్లూరు గ్రామానికి చెందిన శ్రీనివాసులు, ప్రశాంతి దంపతులకు లిడియా(12), జాషువా(9) ఇద్దరు పిల్లలు ఉన్నారు. వీరు తాడిపత్రిలో నివాసం ఉంటున్నారు. పాఠశాలకు సెలవులు రావడంతో కల్లూరులో నివాసం ఉంటున్న నాయనమ్మ నాగలక్ష్మమ్మ వద్దకు వచ్చారు. ఈ క్రమంలో నాగలక్ష్మమ్మతో కలిసి పిల్లలిద్దరు బుధవారం బట్టలు ఉతకడానికి కెనాల్ వద్దకు వెళ్లారు. అక్కడ పిల్లలు కెనాల్‌లో ఈతకు దిగారు. కెనాలో లోతు ఎక్కువగా ఉండటంతో పిల్లలు మునిగి పోతుండగా వారిని కాపాడటానికి నాగలక్ష్మమ్మ దిగింది. దీంతో ముగ్గురు మునిగి మృతి చెందారు. కెనాల్‌లో మతదేహాలను చూసిన స్థానికులు బయటకు తీసి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఎస్ఐ రామాంజనేయరెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించి పంచనామా నిమిత్తం మృత దేహాలను తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముగ్గురు మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.



# బలగాలకు పవన్ సెల్యూట్

మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ– సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిందని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కళ్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురు చూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది. మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.

# దేశంలో భయానక పరిస్థితులు లేవు

పాకిస్థాన్‌తో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో ఆపరేషన్ అభ్యాస్ పేరుతో హైదరాబాద్‌లో నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించారు. హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి ఈ మాక్‌డ్రిల్‌ను సీవీ ఆనంద్ పర్యవేక్షించారు. మాక్ డ్రిల్ అనంతరం సీపీ సీవీ ఆనంద్ మీడియాతో మాట్లాడారు. కేంద్రం ఆదేశాల మేరకు ఆపరేషన్ అభ్యాస్ పేరుతో మాక్‌డ్రిల్ నిర్వహించామని సీవీ ఆనంద్ తెలిపారు. రెండు నిమిషాల పాటు– సైరన్ మోగించి అప్రమత్తం చేశామని పేర్కొన్నారు. నాలుగు ప్రాంతాల్లో వైమానిక దాడులు జరిగినట్లుగా మాక్‌డ్రిల్ చేశామని చెప్పారు. దాడులు జరిగితే తీసుకునే చర్యలు చేసి చూపించామని అన్నారు. క్షతగ్రాతులను తరలించే విధానంపై మాక్‌డ్రిల్ నిర్వహించామని తెలిపారు. అగ్నిమాపక, వైద్య సిబ్బంది చేపట్టే చర్యలపై మాక్‌డ్రిల్ నిర్వహించామని అన్నారు. ప్రస్తుత పరిస్థితులపై ప్రజలు భయపడవద్దని సూచించారు.
అత్యవసర పరిస్థితులపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకే ఈ మాక్‌డ్రిల్ చేపట్టామని తెలిపారు. జరిగిన లోపాలను సమీక్షించుకుని మరింత మెరుగ్గా చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు ఫేక్ వార్తలను నమ్మి భయపడొద్దని సూచించారు.

## పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలి

ఈరోజు వైసీపీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో వైఎస్ జగన్ భేటీ– అయ్యారు. మీరంతా సమర్థులని భావించి మీకు ఈబాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ నిర్మాణంపై మీరు దృష్టిపెట్టాలి. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి. రీజినల్ కో–ఆర్డినేటర్లకు పార్లమెంటు– నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు. రీజినల్ కో–ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు– పరిశీలకులు పనిచేస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటు–లో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంత మందిని ఎమ్మెల్యేలుగా గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీమీ పనితీరు ఆధారంగా మీకు మంచి మంచి పదవులు వస్తాయి. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం, బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. బూత్ కమిటీ–లు పూర్తయ్యేసరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు' అని వైఎస్ జగన్ చెప్పారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, కనీస మద్దతు ధర అందడం లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేది. ప్రైవేటు– కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం.. రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం. ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ధాన్యానికి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్‌పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ ముగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమం తప్పకుండా ఐదేళ్ల పాటు మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.

# తీరప్రాంత రైతులకు ఆదాయ వనరు : సముద్ర నాచు పెంచేలా ప్రణాళికలు

అమలాపురం: తీర ప్రాంత రైతుల ఆదాయాన్ని పెంచేందుకు, పర్యావరణ అనుకూలమైన ఉపాధి అవకాశాలను కల్పించేందుకు జిల్లాలో సముద్రపు నాచు సాగును అంటే సి వీడ్ ఫామింగ్ పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టేందుకు కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. ఈ మేరకు నిపుణులతో సమావేశాలు నిర్వహించి ప్రభుత్వ విభాగాల సమన్వయంతో ప్రాజెక్టును అమలు చేయడానికి ముందడుగులు వేస్తున్నారు.సముద్రపు నాచు సాగు పైలెట్ ప్రాజెక్టుకు సంబంధించి బుధవారం అమలాపురం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తమిళనాడు మండపం లోని సిఎస్ఐఆర్, సిఎస్ఎం సిఆర్ఐలో శాస్త్రవేత్తగా పనిచేస్తున్న సముద్రపు నాచు జాతులలో అనుభవమున్న డాక్టర్ సతీష్, జిల్లా మత్స్యశాఖ, అటవీ శాఖ అధికారులు, రెవెన్యూ ఇతర నిపుణులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సముద్రపు నాచు పెంపకంతో రైతులకు సమాచాలకు పర్యావరణానికి ప్రయోజనం చేకూరుతుందని ఆ దిశగా జిల్లాలో సముద్రపు నాచు పెంపకానికి శ్రీకారం చుడుతూ సముద్ర తీరం వెంబడి అనువైన ప్రాంతాలను ఎంపిక చేయడానికి అధ్యయన పర్యటనలు నిర్వహిస్తున్నట్లు– కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడిరచారు.ఈ పైలట్ ప్రాజెక్టులో భాగంగా సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రాంతాలను గుర్తించడం ముఖ్యమైన అంశమన్నారు. సముద్రపు జలాలలో సంబంధిత సాగును చేపట్టాలా లేదా తీర ప్రాంతాలలో కత్రిమంగా ఉప్పునీటి చెరువులను ఏర్పాటు– చేసి సాగు చేసే అంశంపై నిపుణుల క్షేత్రస్థాయిలో పర్యటించి అనువైన ప్రదేశాలను గుర్తిస్తారని కలెక్టర్ తెలిపారు.సమావేశం అనంతరం కాట్రేనికోన మండలంలోని కొత్తపాలెం, పల్లం, నీళ్లరేవు, చిరయానం, గచ్చకాయలపొర, ఉప్పలగుప్తం మండలంలోని ఎస్ కొత్తపల్లి, ఎస్ యానాం, వాసాల తిప్ప, మామిడికుదురు మండలంలోని గోగన్నమఠం కరవాక గొల్లపాలెం తూర్పు పాలెం, సఖినేటిపల్లి మండలంలోని చింతల మోరి, కేశవదాసు పాలెం అంతర్వేది, గొంది ఎన్ రామేశ్వరం కొమరగిరిపట్నం ఓడరేవు రెబ్బనపల్లి తదితర గ్రామాలలో సముద్రపు నాచు సాగుకు అనువైన ప్రదేశాలను గుర్తించేందుకు డాక్టర్ సతీష్ నేతృత్వంలోని నిపుణులు, సంబంధిత శాఖల అధికారులు మే 7 నుంచి 8 వరకు స్థల పరిశీలన చేపట్టడానికి బయలుదేరారు . మే 8 గురువారం రోజున క్షేత్రస్థాయి పర్యటన పూర్తి చేసుకొని జిల్లా కలెక్టర్కు పూర్తి అధ్యయన నివేదికను సమర్పించనున్నారు. ప్రధానంగా సాగు చేయనున్న సముద్రపు నాచు జాతులు కప్ప ఫైకస్ అల్వారెజీ : దీనిద్వారా కేరాజినన్ అనే పదార్థాన్ని పొందుతారు. ఇది ఆహార పదార్థాలు, ఔషధాలు, సౌందర్య సాధనాలలో స్థిరపడచే పదార్థంగా ఉపయోగిస్తారు.గ్రాసిలేరియా ఎడ్యులిస్ : దీని ద్వారా ఆగర్ అనే పదార్థాన్ని తయారుచేస్తారు. ఇది మైక్రో బయాలజీ లాభాలు, ఆహార పరిశ్రమ, ఔషధాల తయారీలో విస్తతంగా ఉపయోగిస్తారు. అంతేకాకుండా రెండు జాతులు కూడా పంటల సాగులలో రసాయన ఎరువులకు ప్రత్యామ్నాయంగా పంటల వద్ధిని పెంచే సహజ ఉత్పత్తులైన జీవ వద్ధి ఉద్దీపకాలుగా కూడా ఉపయోగిస్తారు. ఆదాయం, పర్యావరణ ప్రయోజనాలుజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సముద్రపు నాచు సాగు తీర ప్రాంత ప్రజలకు స్థిరమైన ఆదాయం కల్పిస్తుందన్నారు. దీంతోపాటు– కార్బన్ శోషణ చేయడం ద్వారా సముద్ర జీవవైవిధ్యం పెంపు, పర్యావరణ పరిరక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది అన్నారు. లబ్ధిదారుల ఎంపిక, నిధుల సమకూర్పుఅనువైన ప్రదేశాలను ఎంపిక చేసిన తర్వాత డిఆర్‌డిఎ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సముద్ర తీర ప్రాంతాలలోని స్వయం సహాయక సంఘాల మహిళలు, సాంప్రదాయ మత్స్యకారులు, యువకులలో ఔత్సాహికులను పర్యావరణ అనుకూల గ్రామీణ జీవనోపాధి ప్రోత్సాహక కార్యక్రమాలకు మద్దతు ఇవ్వనున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రత్యేకతసమద్ధమైన సముద్ర జలాలు, అనుకూలమైన తరంగ ప్రవాహాలు, పుష్కలమైన పోషకాలు కలిగిన కోనసీమ తీర ప్రాంతం సముద్రపు నాచు సాగుకు అనుకూలమైనదని, పైలెట్ ప్రాజెక్టు విజయవంతం అయితే ఇతర మండలాల్లోకి విస్తరించి రాష్ట్రానికి ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.

# అర్హులకు అందని ఇందిరమ్మ ఇండ్లు

**- అంతా మా ఇష్టం అడిగేదెవరు... ఆపేదెవరు - కాంగ్రెస్ నాయకుల ఇష్టాను రాజ్యం - నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకు ఫిర్యాదు**

**డోర్నకల్/మరిపెడ మే 07(నినాదం న్యూస్)**
పేదలకు సొంతింటి కల కలగానే మిగిలిపోతుంది.. అర్హులకు కాకుండా అధికార పార్టీ వారికే ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు మరిపెడ మండలంలోని పలు గ్రామాల్లో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి..మహబూబాబాద్ జిల్లా, వెంకంపాహేడ్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పంపిణీ రచ్చకు దారితీసింది. కాంగ్రెస్ నాయకులు తమ పలుకుబడిని ఉపయోగించి ఇళ్లను తమకు అనుకూలమైన వారికి కేటాయిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.అధికారులు మేం చెప్పినట్టే చేయాలి.అంటూ కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ హుకుం జారీ చేయడం,మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తాం, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని ఎమ్మెల్యే పేరు చెప్పి బెదిరించడం గ్రామస్తుల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది.ఇందుకేనా మేము ఎమ్మెల్యేని గెలిపించుకున్నది అంటూ గ్రామస్తులు నిలదీస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్లు ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తుంటే,మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం వెంకంపాడ్ గ్రామంలో మాత్రం కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వ్యవసాయ భూమి ఉన్నవారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తూ, నిజమైన పేదలను విస్మరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎమ్మెల్యే నుండి ఇళ్లు తీసుకొచ్చుకున్నానని,మా ఇష్టం వచ్చిన వాళ్లకు ఇల్లు ఇస్తాం మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అని కాంగ్రెస్ నాయకుడు గోగుల మల్లేష్ బెదిరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై అధికారులు స్పందించి,విచారణ జరిపి నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చూడాలని గ్రామస్తులు ఎంపీడీవోకి ఫిర్యాదు చేశారు.ఎంపీడీవో సానుకూలంగా స్పందించి, విచారణ జరిపి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తప్పెట్ల వెంకన్న,తప్పెట్ల విజయ్, తప్పెట్ల అర్జున్,తప్పెట్ల ఎల్లయ్య, తప్పెట్ల గాంధీ,తప్పెట్ల మల్లయ్య పాల్గొన్నారు...

**నిజమైన అర్హులకు అందని ఇందిరమ్మ ఇల్లు**
ప్రభుత్వాలు మారిన పేదోళ్ల బతుకు మారదు అనేదానికి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం డిఎస్ఆర్ జండాల తండాలో చోటు చేసుకుంది. నిజమైన ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు అందియ్యాలనే కాంగ్రెస్ ప్రభుత్వ ఆశలను కొందరు కాంగ్రెస్ నాయకులు కావాలనే అడియాశలు చేస్తూ ప్రభుత్వాన్ని బద్నాం ఇస్తున్నారు.. ఇల్లు,ట్రాక్టర్,ఎక్కువ మొత్తంలో వ్యవసాయ భూమి



ఉన్నవారికే ఇందిరమ్మ ఇళ్ళను కేటాయించారని అక్కడి ప్రజలు చర్చించుకుంటున్నారు..తమ బాధను ఎవరికీ చెప్పుకోలో తెలియక అయోమయం పరిస్థితిలో ఉన్నారు.. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్హులైన వారికే ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేయాలని ప్రజలు కోరుతున్నారు.డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఇందిరమ్మ ఇండ్లను నిజమైన పేదలకు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.. మరిపెడ మండల కేంద్రంలో కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఇష్టాను రీతిగా వ్యవహరిస్తున్నారన్నారు..


UNITY Small Finance Bank

**Unity Small Finance Bank Limited**
కార్పొరేట్ కార్యాలయము : సెంట్రమ్ హౌస్, విద్యానగరి మార్గ్, కలీనా, శాంతక్రజ్ (ఈ), ముంబయి - 400 098

**స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తుల కొరకు) రూల్ 8(1) చూడుము**
ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు దిగువ తెలిపిన తేదీన జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం క్రింద తెలిపిన రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/హామీదార్లను నోటీసులో తెలిపిన బకాయి మొత్తము నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.
కానీ దిగువ తెలిపిన రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/హామీదారులు సదరు మొత్తమును చెల్లించుటలో విఫలమైనందున, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు క్రింద తెలిపిన ఆస్తిని స్వాధీనము చేసుకోవడమైనదని. రుణగ్రహీత/ సహ-రుణగ్రహీతలు/ హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒకవేళ జరిపినట్లయితే **యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం మరియు దానిపై తదుపరి వడ్డీ క్రింద వర్తించును.
సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ (8)లోని నిబంధనల క్రింద మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరని రుణగ్రహీతలను/సహ-రుణగ్రహీతలను మరియు హామీదారులను కోరడమైనది.

| రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలు/ హామీదారుల పేరు & రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేది మరియు రావాల్సిన బకాయి మొత్తం |
|---|---|
| 1. ఎలిమెంట్ ఇ7 రెస్టారెంట్ & బార్, 2. ఎస్.కె. జిఎం షరీఫ్, 3. అతియా ఉజ్మా<br>రుణఖాతా నెం.: USFBVJWLOAN000005014100<br>స్వాధీనతా రకం : లాంఛనప్రాయ స్వాధీనతా తేది: 05.05.2025 | డిమాండ్ నోటీసు తేది.10.02.2025, తేది.03.02.2025 నాటికి రూ.3,58,58,229.66/- (రూపాయలు మూడు కోట్ల యాభై ఎనిమిది లక్షల యాభై ఎనిమిది వేల రెండు వందల ఇరవై తొమ్మిది మరియు పైసలు అరవై ఆరు మాత్రమే) + వర్తించు వడ్డీ ఇతర చార్జీలు. |
| **తనఖాపెట్టిన ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తుల వివరణ :** తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, కాప్రా మున్సిపాలిటీ ఉప్పల్ మండలం, మల్లాపూర్ గ్రామం, నర్సింహానగర్ లో గల కూలగొట్టిన డోర్ నెం.3-4-931/1, బ్లాక్ నెం.4, సర్వే నెం.లు 177/1, 179 మరియు 180 లలో 460 చ.గ.ల విస్తీర్ణం ఖాళీ ప్లాట్ నెం.71 గల స్థిరాస్తి యావత్తు. 460 చ.గ.ల విస్తీర్ణం గల ఆస్తి సరిహద్దులు (తనఖాపెట్టిన ప్రకారం) **ఉత్తరం:** 25' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** 30' వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం.75/ఏ మరియు 71/ఏ, **పడమర:** పొరుగువారి ప్లాట్. | |
| 1. సిరి లేడిస్ టైలర్స్, 2. చుక్క పెదయాదయ్య, 3. చుక్క పెద్ద అండాలు<br>రుణఖాతా నెం.: USFBHYDLOAN000005008412<br>స్వాధీనతా రకం : భౌతిక స్వాధీనతా తేది: 02.05.2025 | డిమాండ్ నోటీసు తేది.18.07.2024, తేది.16.07.2024 నాటికి రూ.12,49,229/- (రూపాయలు పన్నెండు లక్షల నలభై తొమ్మిది వేల రెండు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) + వర్తించు వడ్డీ ఇతర చార్జీలు. |
| **తనఖాపెట్టిన ఆస్తులు/ సెక్యూర్డు ఆస్తుల వివరణ :** రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చౌటుప్పల్, జడ్పీ యాదాద్రి భువనగిరి, ఎంపి చౌటుప్పల్, చౌటుప్పల్ మున్సిపాలిటీ క్రింద యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, లక్కారం గ్రామంలో గల గ్రామకంఠం ఏరియా 207.00 చ.గ.లు లేదా 173.06 చ.మీ.లకు సమానమైన 36 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ మొత్తం ఏరియా (బిల్టప్ మరియు ఖాళీ స్థలంతో సహా) మరియు 684 చ.అ.ల ఎసిసి రూఫ్ బిల్టప్ ఏరియాతో ఇటుక గోడలతో నిర్మించిన ఇం.నెం.1-126 అసెస్‌మెంట్ నెం.1256200130 గల స్థిరాస్తి యావదాస్తి. **సరిహద్దులు (తనఖా డాక్యుమెంట్ ప్రకారం) : ఉత్తరం:** అగ్ర భుజంగం ఇంటి తర్వాత 3' లేన్, **దక్షిణం:** గైరా మారయ్య ఇంటి తర్వాత 3' లేన్, **తూర్పు:** 30' వెడల్పు రోడ్డు, పడమర: 12' వెడల్పు రోడ్డు. | |

**తేది: 08.05.2025, ప్రదేశం: తెలంగాణ.** సం/- అధీకృత అధికారి, యూనిటీ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్


# ఆదర్శవంతంగా రఘునాథపాలెం మండలం తీర్చిదిద్దుతాం

## రఘునాథపాలెం మండలంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

**ఖమ్మం, మే07( నినాదం న్యూస్):**
ఆదర్శవంతంగా రఘునాథ పాలెం మండలం తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రఘునాథపాలెం మండల కేంద్రంలో పర్యటించి 30 లక్షలతో చేపట్టిన ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భవనం మౌళిక సదుపాయ, కాంపౌండ్గో డనిర్మాణ పనులకు, ఎం.జి.ఎన్.ఆర్.ఈ.జి. ఎస్. నిధులు రెండు కోట్ల 33 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో రఘునాథపాలెం రైస్ మిల్ నుండి ఖమ్మం ఇల్లందు రోడ్డు వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, సి.ఆర్.ఆర్. (ఎస్.సి.పి.) నిధులు ఒక కోటి 10 లక్షలతో ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్లు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, రోడ్లపై నీరు రాకుండా చూసుకోవడం, రోడ్లపై ఆక్రమణలు జరగకుండా చూడాలని అన్నారు. ప్రజలు ఒప్పుకుంటే మెయిన్ రోడ్ విస్తరణకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మంచి రోడ్లు ఉన్నప్పుడే అభివృద్ధి సాధ్యమవుతుందని, నాగపూర్ నుంచి అమరావతికు జాతీయ రహదారి వస్తుందని, భూములు కోల్పోయే రైతులకు ముందు 15 లక్షలు ఎకరానికి ఇస్తామని చెబితే, తాను కొట్లాడి 35 లక్షలు ఇప్పించానని మంత్రి అన్నారు. ఖమ్మం నగరానికి చుట్టు రింగ్ రోడ్డు వస్తుందని అన్నారు. భూములు కోల్పోయిన రైతులకు దేశంలో ఎక్కడా ఎకరానికి 35 లక్షలు ఇచ్చిన



దాఖలాలు లేవని, కేంద్ర ప్రభుత్వంతో తాను కొట్లాడి ఇప్పించానని, ఇదే జాతీయ రహదారికి ఆంధ్రప్రదేశ్ లో భూసేకరణ పరిహారం క్రింద 13 లక్షలు మాత్రమే వచ్చాయని తెలిపారు. రఘునాథపాలెం లోనే 200 కోట్లతో యంగ్ ఇండియా సమీకృత గురుకులం, వైద్య కళాశాల నిర్మిస్తున్నామని అన్నారు.విద్యతోపాటు క్రీడలను కూడా ప్రోత్సహిస్తూ యంగ్ ఇండియా విద్యా సంస్థలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.రఘునాథ పాలెంలో స్టేడియం, ప్రపంచంలో 130 దేశాలలో విద్యాసంస్థలు నడిపే స్వామి నారాయణ సంస్థను ఇక్కడ ఏర్పాటు చేస్తున్నామని, దీని ద్వారా గిరిజనులకు ఉచితంగా విద్య అందుతుందని అన్నారు.కుటుంబంలో ఒకరు బాగా చదువుకుంటే పేదరికం దూరం అవుతుందని అన్నారు. మండలంలోని 36 చెరువులకు సమృద్ధిగా జూలై వరకు నీరు విడుదల అవుతుందని, అవసరమైన పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని అన్నారు.నీటి సమస్య ఇకపై ఉండదని రైతులు లాభసాటి పంటల ఆయిల్ పామ్ సాగు చేయాలని, అంతర్ పంటలు సాగు ద్వారా ఆదాయం లభిస్తుందని, ప్రతి ఎకరానికి 51 వేల రూపాయల వరకు సబ్సిడీ కల్పించి డ్రిప్ సౌకర్యం మొక్కలు అందిస్తామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, పేదలకు సన్న బియ్యం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను ఆర్థిక కష్టాలు ఉన్నప్పటికీ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. బుగ్గ వాగు దగ్గర కాలువ పనులు ఆలస్యం అవుతున్నాయని లిఫ్ట్ పనులు చేపట్టామని, త్వరలో కాలువ పనులు కూడా పూర్తి చేస్తామని అన్నారు. వర్షాలు ఉన్నప్పుడు గ్రావిటీ ద్వారా, లేని పక్షంలో లిఫ్ట్ ద్వారా ప్రజలకు తప్పనిసరిగా నీరు అందిస్తామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలను వినియోగించుకుంటూ సమాజంలో మనం నిలబడాలని, ప్రతిదానికి ప్రభుత్వం సహాయం చేయాలంటే కుదరదని, మనం కట్టే పన్నులు మాత్రమే మనకు వస్తున్నాయని మంత్రి తెలిపారు.అనంతరం మత్స్యకార మహిళా సహకార సంఘం సభ్యులకు గుర్తింపు కార్డులను పంపిణీ చేసారు.అంతకుముందు మంత్రి, వైద్య కళాశాల నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించి శంకుస్థాపన పనుల ఏర్పాట్లపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. బాలాపేట-బల్లేపల్లి వద్ద జరుగుతున్న కాల్వ పనులను పరిశీలించి, అధికారులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పథకాలను పేదలకు
# పారదర్శకంగా అందిస్తాం
## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ....

**దమ్మపేట, మే 7 (నినాదం న్యూస్):**
చంద్రుగొండ మండలం మంగయ్య బంజర గ్రామంలో పేద ప్రజలకు ఆవాసం కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు మంజూరైనా ఇళ్లకు



అశ్వారావుపేట శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఇందిర మ్మ ఇళ్లతో పాటు ప్రభుత్వ పథకాల అమలులో ఎటువంటి అవకతవకలకు తావు ఇవ్వకుండా పారదర్శకత పాటిస్తూ అన్ని వర్గాల అభివృద్ధికి పెద్ద పీట వేస్తామన్నారు. పార్టీ సిద్ధాంతాలను పాటిస్తూ ప్రజల హక్కుల కోసం తమ పోరాటం కొనసాగుతుందని ప్రతి లబ్ధిదారునికి న్యాయం జరిగేలా చూడటం తన ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ కుమార్, హౌసింగ్ జేఈ జి రాము, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE HONBLE V JUNIOR CIVIJUDGE, C.C.C AT: HYDERABAD**

O.S.NO. 1908 OF 2025
**Between:**
Sri. Venna Sai Teja S/o.Late. V.Ajay Kumar Aged about 28 years, Occ: PVT Employee R/o. 8-3-966/22/1, Nagarjuna Nagar Colony, Po: Srinagar Colony, Hyderabad, Telangana -500073
**Plaintiffs**
And
All Concerned and another
**Defendants**
To,
All Concerned
Sir,
This is to inform you that my clients Sri. Venna Sai Teja S/o.Late. V.Ajay Kumar filed the above O.S. No.1908 of 2025 on the file of Hon'ble V th Junior Civil Judge City Civil Court at Hyderabad against you for Declaration. The said case is posted on 23-06-2025, therefore if any one is claiming to be the legal hair of Late. V.Ajay Kumar and of Late Venna Sangeetha may appear before the said Court on 23-06-2025 either in person or through an Advocate opposing the same.

**BY ORDER OF THE COURT**
**P.RAMACHANDRAN**
**ADVOCATE**
Address: Flat No.5, IInd Floor, Dharam Apartments, Opp: Begumpet, HYDERABAD-500038
Mobile: 9848257678


# అరుణోదయ 50 వసంతాల పరిపూర్తి స్ఫూర్తి సభ కరపత్రం ఆవిష్కరణ

**హైదరాబాద్, (నినాదం):** మే 12, 2025న అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య 50 వసంతాల పరిపూర్తి స్ఫూర్తి సభలు: హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రోజంతా జరుపుకుంటామని అరుణోదయ సంస్కృతిక సమాఖ్య రెండు రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలు విమలక్క అన్నారు.1974 మే 12న ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని ఇంజనీరింగ్ కళాశాలలో అమరులు కామ్రేడ్ జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ చొరవతో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏర్పడిందని. 2024 డిసెంబర్ 14, 15 తేదీల్లో హైదరాబాద్ లోనే తన 50 వసంతాల సభలను ఇప్పటికే విజయవంతంగా పూర్తి చేసుకుంది. అయితే తన 50 ఏళ్ళ చరిత్రను, కృషిని, పరిస్థితిని సృజించుకునే పనితో పాటు 'అరుణోదయం' అనే సావనీర్ను ఆవిష్కరించుకోవడం. అలాగే అరుణోదయ డాక్యుమెంటరీని, విప్లవ ప్రజా సంస్థల 50 ఏళ్ల ప్రస్థానపు పాటను ప్రదర్శించుకుంటూమనీ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విమలక్క తెలిపారు. 50 ఏళ్లుగా ఒక విప్లవ సాంస్కృతిక సంఘంగా ఉన్నా అరునోదయ ఎన్నో నిర్బంధాలు ఎదుర్కొంటూ



పనిచేస్తుంది అని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్సూర్ అన్నారు ఆపరేషన్ కగార్ పేరుతోటి ఆదివాసుల పైన జరుగుతున్న విధ్వంసాన్ని ఆపాలని అలాగే ప్రభుత్వం నక్సలైట్లతో శాంతి చర్చలకు ముందుకు రావాలని తెలిపారు. అరుణోదయ 50 ఏళ్ళ పరిపూర్తి స్ఫూర్తి ముగింపు సభలకు ముఖ్య అతిథులుగా సినీ దర్శకనిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ, చెన్నై రైటర్ మీనా కందస్వామి సహా పలువురు ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో రైతు కూలి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నాగిరెడ్డి, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమేష్ పోతుల, ఉపాధ్యక్షులు అనిత, రాష్ట్ర కమిటీ సభ్యులు లింగన్న, రాకేష్, చిన్నన్న, గంగా,నూతన్, తదితరులు పాల్గొన్నారు.

# కూలీలు పెరిగారు... పనులేమో తగ్గించారు...

**పనులు లేవంటున్న ఉపాధి హామీ సిబ్బంది - గ్రామాలలో వ్యవసాయ పనులు నిల్ - పనుల కోసం సిబ్బంది చుట్టూ తిరుగుతున్న కూలీలు**

**కోదాడ (నినాదం):**
పెరుగుతున్న ఉపాధి హామీ కూలీలు. పాలకులు పనులు కుదించడంతో కూలీలు అవస్థలు పడుతున్నారు. ఒకవైపు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ పనులు పూర్తిగా బంద్ అయ్యాయి. మరోవైపు ఉపాధి హామీ పనుల కోసం వెళితే పనులు లేవంటూ ఉపాధిహామీ సిబ్బంది చెబుతున్నారని కూలీలు అవస్థలు పడుతున్నారు. ఇది సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పరిస్థితి. ఈ ఏడాది ఫిబ్రవరిలోనే దాదాపు వ్యవసాయ పనులన్నీ పూర్తయ్యాయి. దీంతో గ్రామీణ ప్రాంతాలలో అనేక గ్రామాల నుంచి ఖమ్మం జిల్లాకు, ఆంధ్ర ప్రాంతంలోని వివిధ గ్రామాలకు మిర్చి పనులకు పెద్ద ఎత్తున కూలీలు వెళ్లారు. అక్కడ కూడా ఈ నెలతో పనులు పూర్తయ్యాయి. దీంతో గ్రామాలలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులకు వెళ్లేందుకు కూలీలు క్యూ కడుతున్నారు. అయితే గత సంవత్సరం లాగా ఉపాధి హామీ పనులు కల్పించే పరిస్థితి ప్రస్తుత ఏడాది నుంచి లేవని, అనేక పనులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి హామీ పథకం నుంచి తొలగించారని ఉపాధి హామీ సిబ్బంది చెబుతున్నారని కూలీలు చెబుతున్నారు. గత ఏడాది వరకు వ్యవసాయ సంబంధ మరమ్మత్తు పనులు చేపట్టేవారు. ఈ ఏడాది ఆ పనులన్నింటినీ నిలిపివేశారు. కేవలం కొత్త పనులు మాత్రమే చేయాలనే నిబంధన విధించారు. దీంతో అనేక గ్రామాలలో కొత్తగా పనులు కల్పించే పరిస్థితి కనిపించడం లేదని ఉపాధి హామీ సిబ్బంది అంటున్నారు. గత 10 రోజుల నుంచి ఉపాధి హామీ కూలీల సంఖ్య రోజు రోజుకి గణనీయంగా పెరుగుతుంది. ప్రతిరోజు మండలాలలో 1000 నుంచి 1200 వరకు కూలీలు ఉపాధి పనులు చేస్తున్నారు. వ్యవసాయ పనులు పూర్తిగా లేకపోవడంతో కూలీల సంఖ్య రోజుకి పెరుగుతూనే ఉంది.

**జిల్లాలో 2,61,106 జాబ్ కార్డులు...**
సూర్యాపేట జిల్లాలో 23 మండలాలలో 475 గ్రామపంచాయ



తీలో ఉన్నాయి జిల్లా వ్యాప్తంగా 2 లక్షల 63 వేల జాబ్ కార్డులు ఉండగా వీటిలో 5,70,275 మంది కూలీలు ఉన్నారు.3, 34,539 మంది కూలీలు ఉపాధి హామీ పనిచేస్తున్నారు.. గ్రామాలలో ప్రతిరోజు 200 వరకు కూలీలు ఉపాధి పనుల కోసం వెళ్తున్నారు. గ్రామాలలో ఉపాధి హామీ పనులకు వస్తామని కూలీలు ఉపాధి హామీ సిబ్బంది వద్దకు క్యూ కడుతున్నారు. దీంతో ఉపాధి హామీ సిబ్బంది కూలీలకు పని కల్పించలేక తల పట్టుకుంటున్నారు. కేవలం కొత్త పనులు మాత్రమే చేయాలని నిబంధన విధించడంతో గ్రామంలో కొత్త పనులు చేసే పరిస్థితి కనిపించడం లేదని, ఉపాధి హామీ సిబ్బంది అంటు న్నారు. కేవలం కొత్త పనులు మాత్రమే చేయాలనే నిబంధన విధించడం వల్లనే ఈ ఏడాది ఈ పరిస్థితి ఏర్పడిందని ఉపాధి హామీ సిబ్బంది అంటున్నారు. ఒకవైపు కూలీలకు ఉపాధి హామీ పనులు కల్పించలేక మరోకవైపు ప్రభుత్వం పెడుతున్న షరతులను అమలు చేయలేక తాము నలిగిపోతున్నామని ఉపాధి హామీ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధిహామీ పథకంలో కుదించిన పనులన్నింటినీ తిరిగి యథావిధిగా కొనసాగించాలని, అప్పుడే అడిగిన వారందరికీ ఉపాధి హామీ పథకం ద్వారా పనులు కల్పించగలగే అవకాశం ఉంటుందని ఉపాధి హామీ సిబ్బంది అంటున్నారు. ఇది ఇలా ఉండగా సుమారు 9 వారాల నుంచి ఉపాధి హామీ పనులు చేస్తున్నామని, కానీ కేవలం రెండు రోజుల క్రితమే రెండు వారాలకు సంబంధించిన వేతనాలు మాత్రమే తమ ఖాతాలలో వేశారని ఉపాధి హామీ కూలీలు తెలిపారు. మండుటెండలో ఉదయం ఏడు గంటలకు వెళ్లి 11 గంటలవరకు పనులు చేస్తున్నామని కూలీలు తెలిపారు. గతంలో ప్రభుత్వమే తమకు పనిముట్లు ఇచ్చేదని, ఈ ఏడాది ఆ పనిముట్లు కూడా ఇవ్వటం లేదని, తమ సొంతంగానే ఆ పనిముట్లు తెచ్చుకుంటున్నామని కూలీలు తెలిపారు. గతంలో ప్రతి ముగ్గురికి తట్ట, పారా, గడ్డపార, నీటి కోసం 15 రూపాయలు ప్రభుత్వం చెల్లించేదని ప్రస్తుతం దానిని ప్రభుత్వం తొలగించిందన్నారు. మండుటెండలో పనిచేస్తున్న కూలీలకు గతంలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇచ్చేవారని, ప్రస్తుతం ఒక ప్యాకెట్ కూడా ఇవ్వటం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### పథకాన్ని నిర్వీర్యం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కుట్ర..
**సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి..**

కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం రైతాంగ, వ్యవసాయ కూలీల జీవితాలను ధ్వంసం చేసేందుకు కంకణం కట్టుకుంది .వ్యవసాయానికి వ్యతిరేకంగా మూడు నల్ల చట్టాలు తెచ్చిందని, పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ చట్టాన్ని ఎత్తివేసేందుకు ప్రతి బడ్జెట్‌లోనూ నిధుల కోత విధించి మెల్లిమెల్లిగా ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు.



# సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలి


- ఊహించినంతగా పనులు జరగలేదు - 24 గంటలు మూడు షిఫ్టుల్లో పనులు నిర్వహించండి
- సకాలంలో పనులు పూర్తి చేయకపోతే కఠిన చర్యలు - దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావు

**భూపాలపల్లి బ్యూరో / మహాదేవపూర్ మే 7, ( నినాదం న్యూస్):**
ఈనెల 15 నుండి కాలేశ్వరం క్షేత్రంలో జరిగే సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి చేయాలని దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్ రావుఅధికారులకు ఆదేశించారు. కాలేశ్వరం వద్ద జరుగుతున్న సరస్వతీ పుష్కరాల అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, దేవా దాయ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఊహించింది ఒకలా ఉంటే చూసింది ఒకలా ఉందని 24 గంటలు మూడు షిఫ్టులలో నిర్వహించాలని సకాలంలో పనులు పూర్తి కాకపోతే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పనులలో రేపు అన్న పదం వాడొద్దని ప్రతిరోజు చాలా ముఖ్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా సరస్వతి పుష్కరాలు నిర్వహిస్తున్నదని ప్రాధాన్యతకు తగ్గట్టు పనులు పూర్తి చేయాలని ఆదేశిం చారు. ముఖ్యమంత్రి పుష్కరాల ఏర్పాటు పనులను అడిగి తెలుసుకున్నారు అని బాధ్యత తీసుకోవాలని సూచించారని తెలిపారు. పనుల్లో జాప్యం జరిగితే చర్యలు తప్పవని, గతంలో జరిగిన గోదావరి కృష్ణ పుష్కరాలను దృష్టిలో పెట్టు కొని భక్తులకు ఎలాంటి సమస్యలు రాకుండా భక్తులు సంతో షంగా పుష్కర స్నానాలు ఆచరించేలా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించి వారికి విధులు కేటాయించి పర్యవేక్షణ చేయాలని అదనపు సిబ్బందిని నియమించాలని సూచించారు. మరుగుదొడ్లు చాలా బాడ్ కండిషన్లో ఉన్నా యని వేగం పెంచాలని తెలిపారు పుష్కరాలను మోడల్గా చేయా లని ఇతర రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకునేలా పనులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఇతర రాష్ట్రాలు జిల్లాల నుండి ప్రజాప్రతినిధులు న్యాయవాదులు భక్తులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని ఫుడ్ కోర్టు స్టాళ్లు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయా లని తెలిపారు. 12 రోజుల పాటు సందడిగా పండుగ వాతావరణం పుష్కరాలు నిర్వహించాలని సూచించారు. విఐపి ఘాట్ రోడ్డు బార్కేటింగ్ చేయాలని సూచించారు ఎన్ డి ఆర్ ఎఫ్ ఎస్ టి ఆర్ ఎఫ్ టీమ్లను ఏర్పాటు చేయాలని అన్ని రోడ్లు మరమ్మత్తులు చేసి గుంతలు లేకుండా పూర్చాలని సూచించారు. దేవాదాయ ఇంజనీరింగ్ శాఖల అధికారుల విధులు చాలా ముఖ్యమైనదని పుష్కరాలు పూర్తి అయ్యేవరకు అధికారులు సిబ్బందికి ఎలాంటి సెలవులు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ అనుమతి కార్య స్థానం విడిచి వెళ్లొద్దని అంకిత భావంతో పనిచేయాలని. ప్రతిరోజు 5000 మందికి ఉచిత అన్నదానం చేయాలని దేవస్థానం అధికారులను ఆదేశించారు.



**గోదావరిలో వ్యర్థాలను తొలగించండి : కలెక్టర్ రాహుల్ శర్మ**
ఈనెల 15న రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని సరస్వతి మాత విగ్రహం ప్రారంభోత్సవం,పుష్కర స్నానం, దర్శనం, హారతి కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. గోదావరిలోని వ్యర్థాలను వెంటనే తొలగించాలనిఅధికారులకు ఆదేశించారు. పారిశుద్ధ్యం మంచినీరు మరుగుదొడ్లు రహదారుల మరమ్మత్తులు విఐపి ఘాట్ నుండి గోదావరి ఘాట్ వరకు రహదారి గ్రావెల్ చేయాలని తెలిపారు.

**పుష్కరాలు మన రాష్ట్ర పండగ: ఎస్పీ కిరణ్ ఖరే**
సరస్వతి పుష్కరాలు మన రాష్ట్ర పండుగగా నిర్వహించాలని జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. మంగళవారం సచివాలయంలో సమావేశం నిర్వహించి మంత్రులు దేశానిర్దేశం చేశారని క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని ఆదేశించారని ఆయన తెలిపారు. పనుల్లో నాణ్యత పాటించాలని వాళ్లు వీళ్లు చేయలేదని చెప్పకుండా రేయింబవళ్లు అన్ని శాఖల సమన్వయంతో పనిచేసి పుష్కరాలనువిజయవంతం చేయాలని సూచించారు.





# ఈ కార్యాలయానికి సహ చట్టం వర్తించదా..?

**కార్యాలయం ఒకటి.. సహ చట్టం బోర్డు మరొకటి - అధికారుల నిర్లక్ష్యంతో దరఖాస్తుదారులు అయోమయం**

**వనపర్తి ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్)**
కార్యాలయం ఒకటైతే.. సహచట్టం బోర్డు మరొక కార్యాలయానిది.. ప్రతిరోజు అధికారులు కార్యాలయానికి వస్తున్న కనీసం సహచట్టం బోర్డు లేదని, మరొక కార్యాలయం బోర్డు ఉందని గమనించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ సబ్ డివిజన్ కార్యాలయాల వెనక ఈడబ్ల్యుఐడీసీ (తెలంగాణ రాష్ట్ర విద్యా, మరియు సంక్షేమ, మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) సబ్ డివిజన్ కార్యాలయం ఉంది. ఈ కార్యాలయంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ తో పాటు కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్ ఉంటారు. గతంలో ఇక్కడ పంచాయతీరాజ్ సబ్ డివిజన్ కార్యాలయం ఉండేది. ఈ కార్యాలయం ఇక్కడి నుండి మార్చడంతో ఇందులో టీఎస్ ఈడబ్ల్యుఐడీసీ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేశారు. అప్పట్లో ఈ కార్యాలయానికి సమాచార హక్కు చట్టం బోర్డును పంచాయతీరాజ్ సబ్ డివిజన్ అధికారులు ఏర్పాటు చేశారు. కార్యాలయం మార్చి ఈడబ్ల్యుఐడీసీ సబ్ డివిజన్ కార్యాలయం ఏర్పాటు చేసిన సహచట్టం బోర్డును మాత్రం ఏర్పాటు చేయలేదు. పంచాయతీరాజ్ అధికారులు ఏర్పాటు చేసిన బోర్డే వచ్చి పోయే వారికి దర్శనమిస్తున్నది. ఈ డబ్ల్యూ ఐ డి సి అధికారులు సమాచార హక్కు చట్టం బోర్డును ఏర్పాటు చేయాల్సి ఉంది. ఈ డబ్ల్యూ ఐ డి సి పరిధిలో జరిగే పనుల్లో నిధుల వివరాలు, ఖర్చు చేసిన నిధులు, పనుల్లో నాణ్యత, పారదర్శకత తదితర వివరాలు తెలుసుకునేందుకు సహ చట్టం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. కానీ ఈ కార్యాలయ అధికారులు సమాచార హక్కు చట్టం అధికారులు ఎవరో తెలవకూడదనా.. లేక నిర్లక్ష్యమా.. తెలియదు




కానీ బోర్డును మాత్రం ఏర్పాటు చేయకుండా సమాచార హక్కు చట్టాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమాచార హక్కు చట్టం బోర్డును ప్రజలకు కనిపించే విధంగా ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు

# భారత్ గర్జన ... సింధూరం మెరిసింది....

సంపాదకీయం

సగం ప్రపంచమంతా నిద్రపోతున్నది. మిగా సగం ప్రపంచం తమ పనులలో నిమగ్నమయ్యింది. నిదుర పోయిన వారికి ఏం జరిగిందో తెలియలేదు. పట్టపగలు అయినా మిగతా సగం ప్రపంచం గుర్తించలేదు. సరిగ్గా పహల్గామ్ దాడి జరిగిన పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ – భారత ప్రతీకారాగ్నితో ప్రత్యర్థి పాక్ గగన తలం సింధూర కాంతులతో ఎరుపెక్కింది. పాక్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో తిష్టవేసిన ఉగ్రమూకల స్థావరాలు తొమ్మిది కేంద్రాలుగా నేలమట్టం చేశాయి. వాటిల్లో దాక్కున్న ఉగ్రవాదుల్లో ఎంతమంది చచ్చారో లెక్క తేలాల్సివుంది. అంచనాకైతే వందమందికి పైనే ఉంటారని తెలుస్తోంది. అర్ధరాత్రి చిమ్మచీకట్లో ఫైటర్ జెట్లతో శతఘ్ని మిలో నిప్పులు కురిపిస్తూ భారత్ జరిపిన ఈ దాడి తెల్లారేసరికల్లా తెలిసి యావత్తు ప్రపంచం ఉలిక్కి పడింది. పాకిస్తాన్ వెన్నులో అయితే వణుకే పుట్టింది. ఉన్మాదం కాల్పుల్లో తమ భర్తల్ని కోల్పోయిన భారత స్త్రీల– ముష్కర స్థావరాల్ని పేల్చేసిన భారతీయ అస్త్రాలు రగిల్చిన సింధూర కాంతుల్ని చూసి గర్వంతో ఉప్పొంగే వుంటారు. చరిత్రలో నిలిచిపోయే ఈ భారతీయ ప్రతీకార దాడికి ప్రపంచదేశాలన్నీ దిగ్భ్రాంతి నిలిచాయి. భారత్ ను దోషిగా నిలబెట్టాలని చివరి క్షణంలో పాకిస్తాన్ భద్రతాసమితిలో చేసిన దింపుడు కళ్లెం ప్రయత్నం బెడిసికొట్టింది. ఒక్కదేశం కూడా పాక్ తో కలిసి రాలేదు. రెండువారాల పాటు పకడ్బందీగా తెరవెనక యుద్ధ వ్యూహాలు పన్ని, అందరి మద్దతు కూడగట్టి, పటిష్టమైన నిఘా వ్యూహం పన్ని నిర్వహించిన ఈ ఆపరేషన్ కు ఆపరేషన్ సింధూర్ అని నామకరణం చేశారు. కాగల కార్యం మన సేన అత్యంత పకడ్బందీ వ్యూహంతో నిర్వహించిన తీరు అభినందనీయం. మతం పేరిట జరిపిన మారణహోమంలో నిష్కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమాయక హిందూ పర్యాటకుల ఆత్మలు శాంతించాయని భావిద్దాం.

ఇంతటితో ఊరుకో... దుస్సాహసానికి దిగితే సర్వనాశనం తప్పదు అని అమెరికా పాకిస్తాన్ కి చేసిన హెచ్చరికతో కూడిన హితవుకి తల ఒగ్గిందా సరే... లేకుంటే మళ్లీ కల్లో కూడా ఊహించలేనంత భయంతో చచ్చేలా గుణపాఠం చెప్పడానికి భారతీయ సేనలు సరిహద్దుల్లో మోహరించాయి. తమ భర్తలను చంపిన మతోన్మాదుల రక్తంతో మన సోదరీమణుల ఎడతల దిద్దిన సైన్యం సాహసానికి వందనం. మొత్తంగా కొందరు అనుకున్నట్లుగా కాకుండా ..ఆలస్యం లేదంటూనే.. భారత్ గర్జించింది. తన సత్తా ఏమిటో చాటింది. మనమేంటో మరోమారు పాక్ కు రుచి చూపింది. పాముకు పాలుపోసి పెంచుతున్న ఉగ్రమూకల పుట్టలను పగులగొట్టింది. పహల్గామ్ ఊచకోత జరిగిన సరిగ్గా పక్షం రోజులకు అర్ధరాత్రి వేళ పాక్ పై భారత్ యుద్ధవిమానాలు దాడికి దిగాయి. లక్ష్యాన్ని ఛేదించాయి. ఉగ్రస్థావరాలు లక్ష్యంగా చేసిన మెరుపుదాడితో పాక్ ఉక్కిరిబిక్కిరి అయ్యింది. ఉగ్రవాదులను మట్టుబెట్టే క్రమంలో కేవలం వారి స్థావరాలనే ఎంచుకుని లక్ష్యిత దాడులకు దిగింది. 9చోట్ల దాడులతో వందకు పైగానే ఉగ్రవాదులు మృతి చెందినట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. గత పాలకులు నెహ్రూ, ఇందిరాగాంధీల దూరదృష్టి లోపం వల్ల పాక్ తో నిరంతరంగా ఉగ్రదాడులను ఎదిరిస్తోంది. నాటో తెలియదని నంగనాచి కబుర్లు చెబుతోంది. అప్పట్లో జరిగిన యుద్ధాల్లో పాక్ జట్టు మనచేతికి వచ్చినా పాక్ ను దయతలచి వదిలి పెట్టడం జరిగింది. ఏకుమేకు అయిన చందంగా పాక్ పక్కలో బల్లెంగా మారింది. అందుకుభారీ మూల్యం చెల్లించుకుంటూనే ఉన్నాం. ఆనాడే 90వేల మది సైన్యం భారత్ చేతికి చిక్కినా.. పాక్ ఆక్రమిత కాశ్మీర్ గురించి పట్టుబట్టలేదు. అనేక విషయాలను అలాగే వదిలేశాం. ఇలా చేయడంతో ఇంతకాలం మనం ఎన్నో ఉగ్రదాడులను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఎంతగా అంటే మొన్నటికి మొన్న పాక్ ఉగ్రమూకలు పహల్గామ్‌లో అమాయకులైన హిందువులు 27మందిని అమానుషంగా కాల్చి పారేశారు. హిందువా కాదా అని తేల్చుకుని మరీ కాల్చారు. ఇంతకన్నా దారుణం మరోటి లేదు. భారత్‌ను చీల్చుకుని పుట్టుకొచ్చిన పాక్, బంగ్లాలు తల్లిపాలు తాగి రొమ్ముగుద్దిన చందాన వ్యవహరిస్తున్నాయి. వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన సమయంలో ఇప్పుడు భారత ప్రభుత్వం కఠిన నిర్ణయం తీసుకుని ఆపరేషన్ సింధూర్‌ను అమలు చేసింది. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌తో పాటు, పాక్ భూభాగంలోని మొత్తం 9 ఉగ్రస్థావరాల పై అర్థ రాత్రి దాటిన తరవాత విరుచుకుపడి దాడులు చేసింది. అరగంటలోపే లక్ష్యాన్ని పూర్తి చేసింది. ఉగ్రస్థావరాలను ధ్వంసం చేసింది. అందరూ నిద్రపోతున్న వేళ..ఎలాంటి అలజడి లేకుండా భారత సైన్యం లక్ష్యం పూర్తి చేసింది. మూడో కంటికి తెలియకుండా...ఇంతకాలం భారత్ ఏంచేస్తుందో కూడా ఊహకందని విధంగా దాడులతో సమాధానం ఇచ్చింది. ఇది ఇంతటితోనే ఆగుతుందని అనడానికి లేదు. పాక్ నుంచి వచ్చే ప్రతిస్పందన ఆధారంగా మన దాడులు మరింతగా ఉండే అవకాశం లేకపోలేదు. దేశానికి గుదిబండగా ఉన్న కాశ్మీర్ 370 ఆర్టికల్ రద్దు అయ్యాక అక్కడ ప్రశాంత వాతావణం ఏర్పడి, పర్యాటకం మళ్లీ పురివిప్పింది. దీనిని చెడగొట్టే లక్ష్యంతో పాక్ కుట్రలు పన్నుతోంది. అవకాశం దొరికినప్పుడల్లా కాశ్మీర్ అంశాన్ని అంతర్జాతీయ వేదికలపై లేవనెత్తుతోంది. దరిమిలా ఉగగ్రవాద గ్రూపులు పెట్రేగుతున్నాయి. బిజెపి అధికరాంలోకి వచ్చాక జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన బిల్లును రద్దు చేయడంతో ఉగ్రవాదులకు పాలుపోవడం లేదు. కాశ్మీర్‌లో ఉగ్రవాదు ఏరివేతతో పాటు దేశానికి రావణకాష్టంలా రగులుతున్న కాశ్మీర్‌కు చికిత్స చేయడం ద్వారా బిజెపి సాహసోపేత చర్యలకు పూనుకుంది. అక్కడ మళ్లీ పచ్చదనం వెల్లివిరిసింది. స్వేచ్ఛగా పౌరులు అక్కడకు వెళ్లడం అలవాటు చేసుకున్నారు. అయితే వక్రబుద్ధితో ఉన్న పాక్ ఉగ్రవాదులకు శిక్షణ ఇచ్చి ఉసిగొల్పింది. ఈ క్రమంలో జరిగిన దాడే పహల్గామ్ ఊచకోతగా చూడాలి. ఇక ఎంతమాత్రం ఉపేక్షించమని భారత్చేసిన హెచ్చరికతో పాక్ దారికి రావాలి. లేకుంటే ప్రపంచ పటంలో పాక్ ఆనవాళ్లు కూడా ఉండవని గుర్తించాలి.

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో మోడీ భేటీ

- ఆపరేషన్ సింధూర్‌పై వివరించిన ప్రధాని
- నేడు అఖిలపక్ష సమావేశానికి ప్రభుత్వం పిలుపు

**న్యూఢిల్లీ, (నినాదం):** పహల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకార చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్ ఉగ్రస్థావరాలపై విరుచుకుపడిరది. ఈ నేపథ్యంలో రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని నరేంద్ర మోదీ భేటీ అయ్యారు. పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రస్థావరాలపై భారత సైన్యం చేపట్టిన దాడుల గురించి రాష్ట్రపతికి ప్రధాని వివరించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష సమావేశానికి పిలుపు నిచ్చింది. గురువారం ఉదయం 11 గంటలకు జరగబోయే ఈ భేటీలో.. 'ఆపరేషన్ సిందూర్' తదనంతర పరిణామాలను ఆయా పార్టీల నేతలకు ప్రభుత్వం వివరించనుంది. జాతీయ భద్రత విషయంలో భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నట్లు– సమాచారం. కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్, హోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరెన్ రిజిజు తదితరులు ఈ భేటీకి హాజరుకానున్నారు. మరోవైపు భారత మెరుపుదాడులను విపక్ష నేతలు స్వాగతించారు. పాకిస్థాన్ ఉగ్ర చర్యలకు వ్యతిరేకంగా భారత్ తీసుకునే ఎలాంటి నిర్ణయాల–కై–నా తమ మద్దతు ఉంటు–ందని ప్రకటించారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో సీడబ్ల్యూసీ సమావేశాన్ని ఈ మధ్యాహ్నం 3 గంటలకు కాంగ్రెస్ నిర్వహించనుంది. ప్రస్తుత పరిణామాలపై కాంగ్రెస్ నేతలు ఈ భేటీ–లో చర్చించనున్నారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సరిహద్దు రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు, డీజీపీలు, ఉన్నతాధికారులతో అత్యున్నత స్థాయి సమీక్ష చేపట్టనున్నారు. ఈ భేటీ–కి జమ్మూకశ్మీర్, పంజాబ్, రాజస్థాన్, గుజరాత్, ఉత్తరాఖండ్, ఉత్తరప్రదేశ్, బిహార్, సిక్కిం, పశ్చిమబెంగాల్ సీఎంలు, గవర్నర్లు, అధికారులు హాజరుకానున్నారు. ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత సైన్యం విరుచుకుపడిరది. పాక్‌లోని 4, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 5 స్థావరాలపై దాడులు చేసింది. ఇప్పటివరకు అక్కడ 80 మంది వరకు ఉగ్రవాదులు మృతి చెందినట్లు– వార్తలొస్తున్నాయి. బవహల్పూర్(జైషే మహమ్మద్), మురిద్కే (లష్కరే తొయిబా) క్యాంపుల్లోనే అత్యధిక మంది ఉగ్రవాదులు చనిపోయినట్లు– తెలుస్తోంది.

## పాక్‌తో యుద్ధ పరిస్థితులు

ప్రధాని మోడీ విదేశీ పర్యటనలురద్దు

**న్యూఢిల్లీ, (నినాదం):** పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో భారత ప్రధాని మోడీ చేపట్టాల్సిన పలు విదేశీ పర్యటనలు రద్దయ్యాయి. రద్దుకు గల కారణాలను కేంద్రం వెల్లడిరచినప్పటికీ దేశీయ అంశాలకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా విదేశీ పర్యటనలు రద్దైనట్టు– తెలుస్తోంది. ఈ నెలలో క్రోయేషియా, నార్వే, నెదర్‌ల్యాండ్స్ పర్యటించాల్సి ఉండగా ఇదీ రద్దైంది. మరో రెండు రోజుల్లో చేపట్టాల్సిన రష్యా పర్యటనను కూడా ప్రధాని మోదీ రద్దు చేసుకున్నారు. నాజీలపై సోవియట్ యూనియన్ విజయాన్ని పుస్కరించుకుని మే 9 విక్టరీ డే వేడుకలు నిర్వహించనున్నారు. ఈ వేడుకల్లో ప్రధాని మోదీ పాల్గొనాల్సి ఉండగా పర్యటన చివరి నిమిషంలో రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఈ విషయాన్ని రష్యా ప్రతినిధి కూడా ధ్రువీకరించారు. భారత్ తరపున మరో అధికారి హాజరు కావొచ్చని అన్నారు. పహల్గాం దాడికి కారణమైన పాక్ ఉగ్రమూకలను అంతమొందించేందుకు భారత్ దయాది దేశంలోని ఉగ్రస్థావరాలపై సైనిక దాడులు బుధవారం అర్ధరాత్రి 1.44 గంటలకు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం తొమ్మిది స్థావరాలపై బాంబుల వర్షం కురిపించింది. ఈ దాడిలో 70కి పైగా ఉగ్రవాదులు అంతమయ్యారు. జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజర్ కుటు–ంబసభ్యులు 10 మంది కూడా అంతమయ్యారు. ఇదిలా ఉంటే, ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో భారత ప్రధాని మోదీ రాష్ట్రపతి ముర్ముతో సమావేశమయ్యారు. ఇందుకు సంబంధించిన వివరాలను వెల్లడిరచారు. అంతకుమునుపు, కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ప్రధాని పరిస్థితిని సమీక్షించారు. ఇక పహాల్గాం బాధితుల తరుపున ప్రతీకారం తీర్చుకున్న త్రివిధ దళాలను దేశప్రజలు ప్రశంసల్లో ముంచెత్తుతున్నారు. ప్రముఖులు మొదలు సామాన్యులకు సోషల్ మీడియావేదికగా సెల్యూట్ చేస్తున్నారు.

# భారత్ ఓపికను పరీక్షించిన పాక్

**ఉగ్రదాడులతో ఉపేక్షించరాదని నిర్ణయం - ఉగ్రమూకల శిక్షణ స్థావరాల సమచారాం సేకరణ - లక్షిత దాడులను సురక్షితంగా పూర్తి చేసేలా వ్యూహం**

**న్యూ ఢిల్లీ, (నినాదం):** హల్గాం ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సింధూరంతో దాడులు చేసి వందమంది ఉగ్రమూకలను మట్టుబెట్టింది. ఇంత కాలం ఎంతో ఓపికగా ఉంటున్న క్రమంలో పాక్ తీరుతో భారత్‌కు సహనం నశించింది. ఆ ఉగ్రమూక అమాయకుల ప్రాణాలు తీయడమే కాక.. మీ ప్రధానికి వెళ్లి చెప్పండనడంతో ఇక వారిని ఏమాత్రం ఉపేక్షించకూడదని నిర్ణయించుకొంది. పఠాన్ కోట్ నుంచి రియాసీ దాడి వంటి పెద్ద కుట్రలకు కేంద్రాలుగా నిలిచిన శిక్షణ శిబిరాలను మొత్తంగా నేలమట్టం చేసింది. ఇక్కడి స్థావరాల గుట్టును భారత్ నిఘా వర్గాలు ఎప్పటినుంచో సేకరించి పెట్టాయి. మొత్తం స్థావరాల గుట్టును పసిగట్టారు. అందుకే లక్ష్యిత దాడులు చురుకుగా చేయగలిగారు. బహవల్‌పూర్‌లోని మర్కజ్ సుబాన్. ఇది సరిహద్దుకు 100 కిలో మీటర్ల దూరంలో ఉంది. జైషే మహ్మద్‌కు దీనిని ఆపరేషనల్ హెడ్‌క్వార్టర్‌గా అభివర్ణిస్తారు. పుల్వామా దాడి సహా భారత్‌పై చాలా కుట్రలు ఇక్కడే పురుడు పోసుకున్నాయి. మసూద్ అజార్ సన్నిహితులు ఈ కేంద్రం నుంచి ఆత్మాహుతి దాడులకు శిక్షణ ఇవ్వడం, వ్యూహాలు పన్నడం వంటివి చేశారు. దీనిని జైషే చీఫ్ మసూద్ ఇంటిగా కూడా వినియోగిస్తాడు. ప్రస్తుతం జైషే నెంబర్–2గా ఉన్న ముఫ్తీ అబ్దుల్ రవూఫ్ అస్గర్, మౌలానా అమర్ ఇతరుల కుటుంబ సభ్యులు కూడా దీనిలో ఉంటున్నారు. 600 మంది ఉగ్రవాదుల ఇళ్లు కూడా ఈ క్యాంపస్‌లోనే ఉన్నట్లు తెలుస్తోంది. పెద్దఎత్తున లష్కరే క్యాడర్ ఇక్కడ నివాసం ఉంటోంది. వీరిలో కమాండర్లు, శిక్షకులు ఉన్నారు. లష్కరేలో చేరిన వారిని ఇక్కడ తరచూ హాఫీజ్ సయీద్ వచ్చి ఆహ్వానం పలుకుతాడు. ఇక్కడ అత్యధికంగా 250 మందికి ట్రైనింగ్ ఇచ్చేలా ఏర్పాట్లు ఉన్నాయి. ఎప్పుడూ 50–100 మంది ఉంటారు. ఫిజికల్ శిక్షణతోపాటు–.. జీపీఎస్ వాడటం, మ్యాప్ రీడిరగ్, ఆయుధ వినియోగం, ప్రత్యేకమైన ఆయుధాల వాడకంపై శిక్షణ ఇస్తారు. పాక్ నిఘా సంస్థ ఐఎస్ఐ కార్యకలాపాలు కూడా ఇక్కడ చురుగ్గానే ఉంటాయి. వీరికి అవసరమైన ఆయుధాలను పాక్ సైన్యం సమకూరుస్తుంది. ముజఫరాబాద్‌లోని సైద్నా బిలాల్ ఉగ్ర స్థావరం. పీఓకేలోని జైషే ప్రధాన కేంద్రాల్లో ఇది ఒకటి. ముఫ్తీ అస్గర్ ఖాన్ కశ్మీరీ దీనికి అధిపతి. భారత్ నుంచి పారిపోయిన.. ఆసిక్ నెంగ్రూ, జైషే కమాండర్ అబ్దుల్ జిహాదీలు కూడా ఈ క్యాంప్‌ను వాడుకొన్నారు. ముజఫరాబాద్ రెడ్‌ఫోర్ట్‌కు ఎదురుగా ఉంటుంది. ఇక్కడికి వచ్చేవారికి పాక్ ఎస్ఎస్‌జీ కమాండోలు శిక్షణ ఇస్తారు. జమ్మూ కశ్మీర్‌లోకి ఉగ్రవాదులను తరలించేందుకు వీలుగా దీన్ని రవాణా క్యాంప్‌గా నిర్వహిస్తున్నారు. ఇక్కడ ఎప్పుడూ 50–100 మంది ఉగ్రవాదులు ఉంటారని సమాచారం. మురిద్కేలోని మర్కాజ్ తోయిబా. సరిహద్దుకు 30 కిలోమీటర్ల దూరంలోని లష్కరే క్యాంపు కార్యాలయం ఇది. దాదాపు 82 ఎకరాల్లో ఏర్పాటు– చేసిన ఉగ్ర క్యాంపస్ ఇది. ఇందులో మదర్సా, మార్కెట్ వంటివి కూడా ఉన్నాయి. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేయడంలో ఈ క్యాంపస్‌దే కీలక పాత్ర. ఇది లష్కరే హెడ్‌క్వార్టర్‌గా పనిచేస్తోంది. దాదాపు 1000 మంది వరకు ముష్కరులు ఇక్కడ ఉగ్ర శిక్షణ పొందుతున్నారు. దీని నిర్మాణానికి 2000 సంవత్సరంలో అల్‌ఖైదా అధినేత ఒసామా బిన్ లాడెన్ 10 మిలియన్ డాలర్లు డొనేషన్‌గా ఇచ్చాడు. 26/11 ఉగ్రదాడికి పాల్పడిన దుర్మార్గుల్లో ఒకడైన అజ్మల్ కసబ్‌కు ఇక్కడే శిక్షణ ఇచ్చారు. ఈ దాడి కుట్రదారులు డేవిడ్ కోల్‌మన్ హెడ్లీ, తహవ్వూర్ రాణా ఈ కేంద్రాన్ని సందర్శించారు. లష్కరే సిద్ధాంతకర్తలు అమిర్ హమ్జా, అబ్దుల్ రెహ్మన్ అబ్బి, జాఫర్ ఇక్బాల్ ఈ ప్రాంగణంలోనే నివాసం ఉంటున్నారు. లష్కరే చీఫ్ హాఫీజ్ సయీద్, జకీర్ రహ్మన్ లఖ్వీలకు ఇక్కడ ఇళ్లు ఉన్నాయి. తెహ్రా కలాన్‌లోని సర్జల్ క్యాంప్. జైషే మహ్మద్ ఉగ్ర స్థావరం ఇది. దీన్ని కూడా జమ్మూకశ్మీర్ లోకి ఉగ్రవాదులను పంపించేందుకు ఉపయోగిస్తున్నారు. భారత్‌లోని సాంబా సెక్టర్‌కు కేవలం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉంది. భారత్‌లోకి రహస్య సొరంగాలు తవ్వేందుకు ఇది కేంద్రంగా ఉంది. షకర్‌గర్ ప్రాంతాన్ని లష్కరే, జైషేలు సొరంగాల నెట్‌వర్క్‌గా మార్చేశాయి. భారత్‌లోకి ఆయుధాలు, మత్తు పదార్థాలు రవాణా చేసేందుకు ఇది ప్రధాన లాంచ్‌ప్యాడ్. ఇక్కడ కంట్రోల్ రూమ్ కూడా ఉంది. వీటిల్లో హిజ్బుల్ ముజాహిద్దీన్ రేడియో రిసీవర్లు, కమ్యూనికేషన్ సెంటర్లు ఉన్నాయి. జైషే కమాండర్లు ఇక్కడికి వచ్చి వెళుతుంటారు. ఖలిస్థాన్ –టైగర్ ఫోర్స్‌కు ఇక్కడ పారాగైడిరగ్‌లో శిక్షణ కూడా ఇచ్చారు. పఠాన్ కోట్ ఎయిర్ బేస్‌పై దాడి చేసిన ఉగ్రవాదులకు జైషే కమాండర్ షాహిద్ లతీఫ్ ఇక్కడే బ్రెయిన్ వాష్ చేశాడు. సియల్‌కోట్‌లోని మెహ్‌మూనా జోయా క్యాంప్. అంతర్జాతీయ సరిహద్దుకు 15 కి.మీ. దూరంలో ఉన్న హిజ్బుల్ ముజాహిద్దీన్ శిబిరం ఇది. దీనికి చుట్టూ నివాస భవనాలు ఉన్నాయి. దీనికి మోహద్ ఇర్ఫాన్ ఖాన్ కమాండర్‌గా వ్యవహరిస్తున్నాడు. ఇతడు 1995లో జమ్మూలోని మౌలానా ఆజాద్ స్టేడియంలో వరుస పేలుళ్లకు పాల్పడ్డాడు. నాడు గవర్నర్ కేవీ కృష్ణారావు త్రుటిలో ఈ దాడుల నుంచి బయటపడ్డారు. ఈ ఉగ్ర స్థావరంలో దాదాపు 50 మంది ఉండేందుకు వీలుగా ఏర్పాట్లు– ఉన్నాయి. ఎల్లప్పుడూ ఇక్కడ దాదాపు 20–25 మంది ఉంటారు. బర్నాలలోని మర్కాజ్ అహ్లే హదిత్ ఉగ్ర స్థావరం. ఇది లష్కరే తోయిబా ఉగ్ర క్యాంప్. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని భింబెర్ జిల్లాలో ఉంది. ఇక్కడ 150 మందికి శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు– ఉన్నాయి. ఎప్పుడూ కనీసం 40 మంది ఉంటారు. ఈ కేంద్రాన్ని లష్కరే కమాండర్ ఖాసీం గుజ్జర్, అనాస్‌జరార్ నిర్వహిస్తున్నారు. పూంఛ్–రాజౌరి–రియాసీ సెక్టార్‌లోకి లష్కరే ఉగ్రవాదులు, ఆయుధాలను పంపించేందుకు దీన్ని వినియోగిస్తున్నట్లు సమాచారం. కోట్లిలోని మర్కాజ్ అబ్బాస్ ఉగ్ర స్థావరం. నియంత్రణ రేఖకు 35 కి.మీ. దూరంలో ఈ క్యాంప్ ఉంది. కోట్లీ–మిలిటరీ క్యాంప్‌నకు కేవలం రెండు కిలోమీటర్ల దూరంలో దీనిని నిర్వహించడం గమ నార్హం. ఇక్కడ 125 మంది శిక్షణ ఇచ్చేలా ఏర్పాట్లు– ఉన్నాయి. ఏ సమయంలోనైనా కనీసం 50 మంది ఉంటారు. హాఫీజ్ అబ్దుల్ షకూర్ అలియాస్ ఖారీజరార్ ఈ



కేంద్రానికి హెడ్. జైషే వ్యవస్థాపక సభ్యుల్లో ఒకడు. గతంలో హర్కత్ ఉల్ ముజాహిద్దీన్‌లో పనిచేశాడు. 2016 నగ్రోటాలోని బాలెనీ ఆర్మీ క్యాంప్‌పై దాడిలో ఇతడి హస్తం ఉన్నట్లు– ఎన్ఐఏ వెల్లడిరచింది. పఠాన్‌కోట్ ఉగ్రదాడి తర్వాత జైషే తన ఆయుధాలు, మందుగుండును దశాకా మర్కజ్ నుంచి తరలించి ఇక్కడ నిల్వ చేయడం మొదలు పెట్టింది. అవసరమైనప్పుడు షకూర్ స్వయంగా ఆయుధాలను తన వాహనంలో సియాల్‌కోట్‌కు తరలిస్తాడు. 2023 ఏప్రిల్ 20న పూంఛ్‌లో జరిగిన దాడులకు, జూన్ 24న బస్సులో ప్రయాణిస్తున్న అమాయక యాత్రికులపై దాడికి ఇక్కడి ఉగ్రవాదులే కారణం అని సమాచారం. కోట్లిలోని మస్కర్ రహీల్ షహీద్. పీఓకేలో హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన స్థావరం ఇది. దాదాపు 200 మందికి ఉగ్ర శిక్షణ ఇచ్చేలా దీనిని నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 30 మంది వరకు ఉండొచ్చని అంచనా. తుపాకీల వినియోగం, శారీరక దృఢత్వంపై శిక్షణ ఇస్తారు. దీంతోపాటు– బోర్డర్ యాక్షన్ టీ–మ్, స్నైపింగ్ –టె–క్నిక్‌లు కూడా నేర్పిస్తారు. ఉగ్ర విద్యార్థులను కొండల్లోకి తీసుకెళ్లి.. పర్వత యుద్ధ తంత్రాల్లో శిక్షణ ఇస్తారు. హిజ్బుల్ చీఫ్ సయ్యద్ సలాహుద్దీన్ దీనికి అధిపతి. అతడే కొత్త ఉగ్రవాదులకు ఇక్కడ స్వాగతం పలుకుతాడని పేరుంది. అంతేకాదు శిక్షణను కూడా అతడే పర్యవేక్షిస్తాడు. కొండల ప్రాంతంలో ఉండే ఈ క్యాంప్‌లో నాలుగు గదులు, బ్యారక్‌లు ఉన్నాయి. వీటిలో పెద్దఎత్తున ఆయుధాలు, మందుగుండు సామగ్రి ఉన్నట్లు– సమా చారం. వీటితోపాటు– ఉగ్రవాదులకు బ్రెయిన్ వాష్ చేసేందుకు అవసరమైన ప్రచార సామగ్రి పెద్దఎత్తున ఇక్కడ నిల్వ చేస్తారు. ముజఫరాబాద్ లోని షవాయ్ నాలా క్యాంప్. ఇది 2000 సంవత్సరం నుంచి పనిచేస్తోంది. దీనికి హుజైఫా బిన్ యెమెన్, బైత్ ఉల్ ముజాహిద్దీన్ అనే పేర్లు కూడా ఉన్నాయి. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తంగ్ధర్ సెక్టార్‌లో సరిహద్దుకు 30 కిలోమీటర్ల పరిధిలో షవాయ్ లష్కరే క్యాంప్ ఉంది. ఈ ముఠాకు కీలకమైన క్యాంప్ ఇది. లష్కరే కమాండర్ అబు దుజానా దీనికి ఇన్‌ఛార్జి.

# ఆపన్నులకు అండగా...రెడ్ క్రాస్ సంస్థ




రెడ్ క్రాస్ సంస్థ ఏర్పాటు వెనక ఒక మానవతా మూర్తి స్ఫూర్తి ఉంది. స్విస్ పౌరుడు జీన్ హెన్రీ డునాంట్ 1859 లో ఒక వ్యాపార పర్యటనలో, ఆధునిక ఇటలీలో సోల్ఫెరినో యుద్ధం పరిస్థితులకు డునాంట్ సాక్షిగా నిలిచాడు. ఆ యుద్ధంలో 40వేల మంది మరణించారు, అధిక సంఖ్యాకులు గాయపడ్డారు. గాయపడిన వారికి సాయం అందకుండా, రక్షణ లేకుండా పోయిన హృదయ విదారక దృశ్యాలు కళ్ళారా చూశాడు. తన జ్ఞాపకాలు, అనుభవాలను ఎ మెమరీ ఆఫ్ సోల్ఫెరినో పుస్తకంలో రికార్డ్ చేశాడు. ఆ సంఘటన 1863 లో ఇంటర్నేషనల్ రెడ్ క్రాస్ కమిటీ (ఐసిఆర్సి) ఏర్పాటుకు ప్రేరణనిచ్చింది. యుద్ధా లు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే "రెడ్‌క్రాస్ సొసైటీ". ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సేవా సంస్థలన్నింటిలో అతి పెద్దది. అది మానవతా ఉద్యమంగా రూపు దిద్దుకుంది. అలా ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల సమస్యలతో బాధ పడుతున్న, పేదలను ఆదుకోవాలనే ఉద్దేశం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవానికి ప్రేరణగా నిలుస్తున్నది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ వ్యవస్థాపకుడు హెన్రీ డునాంట్ మే 08, 1863లో జన్మించారు. ఆయన గౌరవార్థం ఆయన జయంతి రోజున ఈ ప్రపంచ రెడ్‌క్రాస్ దినోత్సవాన్ని జరుపు కుంటున్నారు. హెన్రీ డునాంట్ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కూడా. హెన్రీ డునాంట్,1859 జూన్ 24న వ్యాపారం పని మీద లావర్ది నగరానికి వెళ్ళాడు. ఆ సమయంలో ఫ్రాన్స్ ఆస్ట్రియాల మధ్యన జరుగుతున్న యుద్ధం వల్ల గాయపడిన వేలాది స్త్రీ పురుషులు ప్రథమ చికిత్స లేక మరణించడం చూశాక, హృదయ విదారకమైన దృశ్యం అయన మనస్సులో చెరగని ముద్ర వేసింది. తన స్వంత పని మరచిపోయి ఆపదలోనున్న వారందరికీ సహాయం చేశాడు. యుద్ధం ముగిసాక ఆయన ప్రజలందరికీ ... "యుద్ధాలలో గాయపడిన వారందరికి, తక్కిన వారందరూ సహాయం చేయాలి. ఇది మానవ ధర్మం." అని విజ్ఞప్తి చేశాడు. ఆయన విజ్ఞప్తి ప్రజలందరినీ ఆకట్టుకుంది. 1864లో జెనీవాలో అంతర్జాతీయ సమావేశం జరిగింది. రెడ్ క్రాస్ సంస్థాపనకు 14 దేశాలు తమ అంగీకారాన్ని తెలిపాయి. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత 14 వ అంతర్జాతీయ సదస్సులో అంతర్జాతీయ కమిషన్ శాంతికి ప్రధాన సహకారిగా రెడ్‌క్రాస్‌ను ప్రవేశ పెట్టింది. టోక్యోలో 1934లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో ట్రూస్ సూత్రాలను ఆమోదించారు. అనంతరం రెడ్ క్రాస్ ను వివిధ ప్రాంతాలలో కూడా వర్తింప జేశారు. యుద్ధాలు లేదా ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తీవ్రంగా నష్టపోయిన వారిని ఆదుకుని వారికి ఆసరాగా నిలవడం కోసం ప్రత్యేకంగా ఏర్పాటైన సంస్థే రెడ్‌క్రాస్ సొసైటీ. తొలి రోజుల్లో యుద్ధాల్లో గాయపడిన సైనికులకు సేవ చేయడానికి మాత్రమే ఇది పరిమితమై ఉండేది. ఇంచుమించు ప్రపంచంలోని అన్ని దేశాలలోను రెడ్ క్రాస్ శాఖలు, యుద్ధ సమయాలలో, శాంతి కాలం లోను నిర్విరామంగా పనిచేస్తునే ఉంటాయి. జాతి, కుల, మత విచక్షణా భేదం లేకుండా నిస్సహాయులకు ఇది సేవ చేస్తుంది.

శాంతి కాలంలో రెడ్ క్రాస్ కార్య కలాపాలు...ప్రథమ చికిత్స, ప్రమాదాలు జరగకుండా చూడడం, త్రాగే నీటిని పరిశుభ్రంగా ఉంచటం, నర్సులకు శిక్షణ నివ్వడం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను నడపటానికి మంత్రసానులకు శిక్షణ, వైద్య శాలలను స్థాపించడం, రక్త నిధులు సేకరించడం, మొదలైన పనులు చేస్తుంటుంది. 1965 వియన్నాలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో, మానవత, నిష్పాక్షికత, సమ తౌల్యత, స్వతంత్రం, వాలంటరీ సేవ, ఐక్యత, విశ్వజనీ యత...ఏడు ప్రాథమిక సూత్రాలు ఆమోదింపబడినవి. ఈ సూత్రాలను ఉద్యమం మొత్తంలో అమలు పరచాలని తీర్మానించ బడింది.1986 లో జరిగిన సదస్సులోనూ మార్పులు చేర్పులు జరిగాయి. 1876 నుండి 1878 వరకూ జరిగిన రష్యా – టర్కీ యుద్ధ సమయంలో ఉస్మానియా సామ్రాజ్యం రెడ్ క్రాస్ కు బదు లుగా రెడ్ క్రెసెంట్ ఉపయోగించింది. క్రాస్ గుర్తు క్రైస్తవ మతానికి చెందినదని, దీని ఉపయోగం వలన తమ సైనికుల నైతిక బలం దెబ్బతింటుందని టర్కీ ప్రతిపాదించింది. రష్యా ఈ విషయంలో సంపూర్ణ అంగీకారాన్ని ప్రకటించింది. 1929 జెనీవాలో జరిగిన సదస్సులో 19వ అధికరణ ప్రకారం ఆమోదం పొంది, స్విడ్జర్లాండ్ దేశపు జాతీయ జెండాలోని ఎర్రని బ్యాక్‌గ్రౌండ్‌లో తెల్లని క్రాస్ ను తారుమారు చేసి తెల్లని బ్యాగ్‌డ్రాప్‌లో ఎర్రని క్రాస్‌ను లోగోగా ఏర్పరిచారు. అనేక దేశాలలో రానురాను దీని ఉపయోగం సాధారణ మయినది. రెడ్ క్రాస్ ప్రైవేట్ సంస్థ కింద 1863 లో స్థాపించిన, అలాగే 1919 లో స్థాపింపబడిన, అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీ (ICRC), అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్ సంఘాల సమాఖ్య (IFRC), స్విట్జర్లాండ్ లోని జెనీవా నగరంలో ప్రధాన కేంద్రంగా అనుబంధ సంస్థలు పనిచేస్తున్నాయి. హెన్రీ డ్యూనాండ్‌కు 1901లో తొలి నోబెల్ శాంతి బహుమతి లభించింది. రెడ్‌క్రాస్ సంస్థ 1917, 44, 63 సంవత్సరాలలో మూడు సార్లు నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకుంది. అంతర్జాతీయ రెడ్‌క్రాస్, రెడ్‌క్రెసెంట్ ఉద్యమం ఒక అంతర్జాతీయ మానవతావాద ఉద్యమం. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సేవాసంస్థ లన్నింటిలో రెడ్ క్రాస్ సొసైటీ అతి పెద్దది. ఈ సంస్థలో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 9.7 కోట్ల మంది సభ్యులు (కార్యకర్తలు) ఉన్నారు. మానవతా వాదాన్ని, మానవుల జీవితాలను, ఆరోగ్యాన్ని కాపాడడానికి అనునిత్యం శ్రమిస్తూ వుంటారు. జాతి, మత, కుల, వర్గ, వర్ణ, వయో భేదాలు లేకుండా సత్సంకల్పంతో పనిచేస్తూ వుంటారు. అత్యవసర పరిస్థితుల నుండి వారి ప్రాణాలను రక్షించడానికి రెడ్ క్రాస్ సంస్థలు ఎంతో కృషి చేస్తాయి. మానవతా దృష్టితో ప్రారంభమైన ఈ రెడ్‌క్రాస్ ఉద్యమంలో నేడు ప్రభుత్వ సంస్థలు, పాఠశాలలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొంటున్నాయి. భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ 1920లో స్థాపించబడి, ఢిల్లీ ప్రధానకేంద్రంగా విశేష సేవలు అందిస్తూ, ప్రజాదరణ పొందుతున్నది. ఇండియన్ రెడ్‌క్రాస్ దేశ వ్యాప్తంగా 700కి పైగా శాఖల నెట్‌వర్క్‌ను కలిగి ఉన్న స్వచ్ఛంద మానవతా సంస్థ.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# మోహినీ ఏకాదశి

విష్ణువు, తన స్త్రీ అవతారమైన మోహినీ రూపాన్ని ధరించిన రోజును మోహినీ ఏకాదశిని హిందువులు జరుపు కుంటారు. ప్రతి సంవత్సరం వైశాఖ మాసం శుక్ల పక్షాన, పదకొండవ రోజున జరుప బడుతుంది. దేవ దానవుల క్షీర సాగర మథనంలో , అమరత్వాన్ని ఇవ్వగలిగిన అమృత భాండం ఉద్భవించింది. కానీ ఈ అమృత భాండం తమకే సొంతం కావాలని భావించిన దేవ దానవుల మధ్య జరిగిన పోరులో, దానవుల చేతికి అమృత భాండం చిక్కితే వారు అమరులవడం వలన, వారి చేష్టల వల్ల లోకాలు అల్లకల్లోల మవుతాయని భావించిన దేవతలు, మహా విష్ణువే సమస్యకు పరిష్కారాన్ని చూపాలని వైకుంఠ నాథుని ఆశ్రయించారు. దానవులతో భౌతికంగా యుద్ధానికి దిగడం కన్నా, తెలివితో జయించవచ్చని భావించిన విష్ణువు, అప్సరస వంటి మోహినీ రూపాన్ని ధరించాడు. మోహినీ అనగా ఆకర్షణ అని అర్థం కూడా. అప్సరసను తలపించే అందంతో దానవుల దృష్టిని తనవైపు తిప్పుకోగలిగిన మోహిని , దానవులకు అనుమానం రాకుండా దేవతలకు అమృతాన్ని అందివ్వడంలో సఫలీకృతమైంది. ఆ కారణం చేతనే దేవతలు అమరులయినట్లు పురాణ కథనం. మోహిని ఏకాదశి గొప్పతనాన్ని మొదట రాముడికి వసిస్టుడు; అలాగే యుధిష్ఠిరుని శ్రీ కృష్ణుడు వివరించారు. మోహిని ఏకాదశి వ్రతాన్ని ఆచరిస్తే...తీర్థయాత్రలను సందర్శించడం, దాతృత్వం ఇవ్వడం లేదా యజ్ఞాలు చేయడం ద్వారా సాధించిన వాటి కంటే చాలా ఎక్కువ అని నమ్ముతారు. ఉపవాసం ద్వారా వెయ్యి ఆవులను దానం చేయడం ద్వారా సాధించినంత కీర్తిని పొందుతారని చెపుతారు. రోజంతా నిష్ఠతో దేవుని భక్తి శ్రద్దలతో పూజించి ఉపవాసం ఉండడం ద్వారా ఆర్థిక నష్టాలకు స్వస్తి పలికి ఆరోగ్యకర, లాభదాయక జీవనానికి మార్గం సుగమం అవుతుందని భక్తుల నమ్మకం. వ్రతాన్ని ఆచరించే వారు జనన మరణ చక్రం నుండి విముక్తి తద్వారా మోక్షాన్ని పొందుతారని విశ్వాసం. దశమి సాయంత్రం నుండి ద్వాదశి సూర్యోదయం వరకు ఉపవాస దీక్షను చేయవలసి ఉంటుంది. ఏకాదశి మరియు ద్వాదశి మధ్య రాత్రి సమయంలో జాగరణ సూచించ బడినది. విష్ణువును పూలతో పూజించుట, విష్ణు సహస్ర నామం పఠించడం, భజనల్లో పాల్గొనడం, దేవాలయాలకు వెళ్ళడం, మరియు హారతిని సమర్పించి భక్తులకు ప్రసాదాన్ని పెట్టడం ఆచరణీయం. దాన ధర్మాలు చేయకుండా ఏకాదశి వ్రతం పూర్తి కాదు. అర్హులైన... పేదలకు లేదా అవసరమైన వారికి దాన ధర్మాలు చేయడం విధిగా సూచించ బడినది. తద్వారా అన్నదానాలు, గోవుల పంపిణీ, నిత్యావసర వస్తువుల పంపిణీ వంటివి చేయడం ద్వారా ఉపవాస దీక్షను విరమించవచ్చు. ఎక్కువ సేపు ఉపవాస దీక్ష చేయలేని వారు, ఆరోగ్యం సరిగ్గా లేని వారు, వయసు పైబడిన వారు ఉపవాస దీక్షలలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం లేదా విరమించు కోవడమే అన్ని విధాలా శ్రేయస్కరం. మధుమేహ, ఇతర దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులు, జీర్ణ సంబంధ సమస్యలు మొదలైనవి ఉన్నవారు ఉపవాసాల విషయంలో జాగరూకతతో ఉండాలి.

**రామ కిష్టయ్య సంగన భట్ల.... 9440595494**

# సామాజిక సేవలకు ప్రతిరూపం దుర్గాబాయ్ దేశ్‌ముఖ్

ఆమె ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి. దేశభక్తు రాలిగా, సామాజిక సేవా తత్పరు రాలుగా ... మరెవరూ చూపని ధైర్య సాహసాలను, ప్రజ్ఞను చూపి చరిత్రలో నిలిచి పోయారు. తెలుగు ప్రజలు గర్వించ దగిన ఉన్నత భావాలు కలిగిన మహోన్నత వ్యక్తి. వ్యక్తి మాత్రమే కాదు, ఒక వ్యవస్థ. మేధావిగా, న్యాయ కోవిదు రాలుగా, మానవతా వాదిగా, ఆంధ్ర మహిళాసభ వ్యవస్థాపకురాలిగా.. బహుముఖ ప్రజ్ఞను కనబరిచి చరిత్రపుటల్లో మహామనిషిగా నిలిచిన ఆ ఉక్కు మహిళ దుర్గాబాయ్ దేశ్ ముఖ్. ఒక బాలికగా జాతీయోద్యమానికి ప్రేరేపితురాలై, జాతిపిత, చాచా నెహ్రూ లాంటి జాతీయోద్యమ నేతల మన్ననలను అందు కున్నారు. గాంధీజీ ఆంధ్ర రాష్ట్ర పర్యటనకు విరాళాల సేకరణ కోసం కాకినాడ వచ్చినపుడు ఆయన ప్రసంగాన్ని తెలుగులో చేసిన అనువాదానికి గాంధీజీ అభినందనలకు పాత్రు లైనారు. ఆ సందర్భంలో విరాళాలు సేకరించడమే కాక, మహాత్ముడు అడిగితే తన చేతి బంగారు గాజులు కూడా సమర్పించిన త్యాగమయి. కాకినాడలో 1923లో జరిగిన కాంగ్రెసు మహాసభలకు టికెట్టు లేకుండా వచ్చిన జవాహర్లాల్ నెహ్రూను అనుమతి లేదని వెనక్కి పంపిన ధీశాలి. దుర్గాబాయ్ చిన్ననాటి నుండే స్వాతంత్ర్య పోరాటంలో పాలుపంచు కున్నారు. తన 12 యేండ్ల వయసులో ఆంగ్ల విద్యపై పోరాటం చేశారు. ఆమె రాజమండ్రిలో బాలికలకు హిందీలో విద్యను అందించడానికి బాలికా హిందీ పాఠశాలను ప్రారంభించారు. దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మద్రాసు ప్రెసిడెన్సి (ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్) లోని రాజమండ్రిలో, 1909 జూలై 15 న సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన రామారావు, కృష్ణవేణమ్మ దంపతులకు జన్మించారు. పది సంవత్సరాల వయస్సులోనే హిందీలో పాండిత్యాన్ని సంపాదించి, హిందీ పాఠశాలను నెలకొల్పి అన్ని వయసుల వారికీ విద్యాబోధన అందించారు. బెనారస్ విశ్వ విద్యాలయం నుండి మెట్రి క్యులేషన్, ఆంధ్ర విశ్వ విద్యాలయం నుండి ఎం.ఏ (పొలిటికల్ సైన్స్), 1942లో ఎల్. ఎల్.బి పూర్తిచేసింది. న్యాయశాస్త్ర చదువు పూర్తయ్యాక మద్రాసులో హైకోర్టులో సాధన ప్రారంభించారు. న్యాయ కోవిదురాలిగా, ప్రఖ్యాత క్రిమినల్ లాయర్‌గా పేరు గాంచారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొన్నందుకు జైలు శిక్ష కూడా అనుభవించారు. భారతదేశ రాజ్యాంగ సభ, ప్రణాళికా సంఘ సభ్యురాలు. ఆమె నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఉమెన్ ఎడ్యుకేషన్ కు మొదటి ఛైర్ పర్సన్ గా వ్యవహరించారు.1953 ఆగస్టులో భారత ప్రభుత్వంచే నెలకొల్పబడిన కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు వ్యవస్థాపక అధ్యక్షురాలిగా, ఢిల్లీలో బ్లైండ్ రిలీఫ్ అసోసియేషన్‌కు అధ్యక్షురాలిగా పని చేశారు.

# ఆపరేషన్ సిందూర్.. బలగాలకు పవన్ సెల్యూట్

- మోడీ నాయకత్వంలో ఉగ్రవాదం అంతానికి బాసట
- సైనిక చర్యలపై ఎవ్వరూ అతిక్రమించి పోస్టులు పెట్టరాదు
- పెడితే ఖబర్దార్ అని హెచ్చరించిన పవన్ కళ్యాణ్




**హైదరాబాద్, మే7(నినాదం న్యూస్):** పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలపై ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ విజయవంతమైందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. ఈ సందర్భంగా భారత బలగాలకు పవన్ కల్యాణ్ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీసుకున్న చర్యలను పవన్ కల్యాణ్ ప్రశంసించారు. పాకిస్తాన్‌పై ప్రధాని మోదీ చర్యలు అభినందనీయమని పవన్ కల్యాణ్ సెల్యూట్ చేశారు. మరోసారి భారతదేశాన్ని తల ఎత్తుకునేలా ప్రధాని మోదీ చేశారని పవన్ కల్యాణ్ కొనియాడారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పవన్ మాట్లాడారు. మోదీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామన్నారు. 'ఆపరేషన్ సిందూర్' పేరుతో పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలే లక్ష్యంగా భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ఘటనపై ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్ స్పందిస్తూ.. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదం, ఉగ్రవాద చర్యలపై కఠిన చర్యలు తీసుకుంటుందని ఈ సమయంలో మౌనంగా ఉండడం మంచిదని తెలిపాడు. అలాగే సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో పాటు తప్పుడు పోస్టులు పెట్టే ఆకతాయిలకు వార్నింగ్ ఇచ్చాడు. సైన్యం యుద్ధం చేస్తున్న సమయంలో పౌరులుగా దేశ ప్రజలందరూ తమ వంతు పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక వ్యాఖ్యలు చేసేవారిని ఎదుర్కోవాలని, వారిని న్యాయస్థానం ముందు నిలబెట్టాలని, సైబర్ క్రైమ్ విభాగాలకు సమాచారం అందించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆయన కోరారు. ఆంధ్రప్రదేశ్ నుండి ఎవరైనా దేశ వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోస్టులు పెడితే వారిపై కఠినమైన కేసులు నమోదు చేస్తామని, దేశంపై బయటి నుండి లేదా లోపలి నుండి ఎలాంటి దాడి జరిగినా తీవ్రంగా పరిగణిస్తామని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు దేశ భద్రత గురించి అవగాహన లేకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన సూచించారు. దేశ సరిహద్దులను ఎలా కాపాడాలో వారికి తెలియదని, కాబట్టి జాతీయ భద్రత గురించి తెలియకుండా సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేయవద్దని ఆయన అన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేకుంటే కఠిన చర్యలు తప్పవని పవన్ కళ్యాణ్ హెచ్చరించారు. పాకిస్థాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ చేసిన దాడులు గర్వించదగ్గ విషయమని పవన్ కల్యాణ్ అన్నారు. పహల్గాం ఘటనకు ప్రతీకారం తీర్చుకోవాలని యావత్ దేశం ఎదురుచూసిందని చెప్పారు. ప్రధాని మోదీ నాయకత్వంలో రక్షణ దళాలు దీటుగా పాక్‌లోని ఉగ్ర స్థావరాలపై దాడి చేసి బుద్ధి చెప్పాయన్నారు. పహల్గాంలో హిందువులా?కాదా? అని అడిగి మరీ ఉగ్రవాదులు చంపారు. దేశం మొత్తం పుట్టెడు దుఃఖంలో ఉంది.

మోదీ నాయకత్వంలో ఉగ్రవాదంపై యుద్ధం జరుగుతోంది. ఈ సమయంలో ఆయన తీసుకున్న నిర్ణయం పట్ల అందరం గర్వించాలి.. అండగా నిలవాలి. చివరి ఉగ్రవాదిని అంతం చేసేవరకు ఆయన పోరాటం ఆగదు. పాకిస్థాన్‌కు మద్దతుగా ఆలోచించే నాయకులు తమ వైఖరి మార్చుకోవాలి. భారత సైన్యాన్ని కించపరిచేలా సోషల్ మీడియాలో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని పవన్ అన్నారు.

## పాకిస్తాన్ నుంచి తిరుపతి వాసికి బెదిరింపు కాల్..

- అప్రమత్తమైన తిరుపతి పోలీసులు



**తిరుపతి, మే7(నినాదం న్యూస్):** ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్థాన్ నుంచి భారతీయులకు బెదిరింపు కాల్స్ వస్తున్నాయి. నిమిషాల్లోనే మీ కుటుంబాలను అంతం చేస్తామంటూ ఫోన్ చేసి బెదిరింపులకు గురి చేస్తున్నారు. పాకిస్థాన్ నుంచి ఇలాంటి బెదిరింపు కాల్ తిరుపతి వాసికి వచ్చింది. ప్రతి రోజు కోట్లాది మంది భక్తులు తరలివచ్చే తిరుపతికి ఇలాంటి ఫోన్ కాల్ రావడంతో తిరుపతి పోలీసులు అప్రమత్తమయ్యారు. దీనిపై ఫోన్ కాల్ మాట్లాడిన వ్యక్తి స్పందిస్తూ.. బుధవారం ఉదయం తనకు ఓ ఫోన్ కాల్ వచ్చిందని, కాల్ లో ఉన్న వ్యక్తి పాకిస్థాన్ నుంచి మాట్లాడుతున్నానని చెబుతూ.. తన కుటుంబసభ్యుల పేర్లను ప్రస్తావించాడని చెప్పారు. ఫోన్ కాల్ వినగానే సైబర్ నేరగాళ్లు కావచ్చని భ్రమ పడ్డానని చెప్పారు. తర్వాత పాకిస్థాన్ నుండి అని గ్రహించి ఏం కావాలి అని ప్రశ్నించానని అన్నారు. కాల్ లో ఉన్న వ్యక్తి మరో ఐదు నిమిషాల్లో మీ ఇంటిపై బాంబులు వేస్తామని, మీ కుటుంబసభ్యులందరినీ చంపేస్తామని బెదిరించినట్లు తెలిపారు. దీనికి నిన్న రాత్రి జరిగింది సరిపోలేదా అంటూ.. పరుష పదజాలంతో ఘాటుగా స్పందించినట్లు చెప్పారు. అనంతరం ఈ విషయంపై పోలీసులకు సమాచారం అందించానని, వెంటనే అలిపిరి పోలీసులు స్పందించి తన నుంచి వివరాలు సేకరించినట్లు తెలిపారు. దీనిని ఆకతాయి చర్యగా చూడకుండా ప్రసిద్ధ పుణ్య క్షేత్రం తిరుపతిలో ఉంటున్న తనకు ఫోన్ రావడంతో భక్తుల మేలు కోరి పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు త్రిలోక్ కుమార్ వెల్లడించారు. దీంతో తిరుపతి పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ వ్యక్తికి కాల్ చేసింది సైబర్ నేరగాళ్లా..? లేక ఉగ్రవాదులా అని తెలుసుకునేందుకు దర్యాప్తు చేపట్టారు. అంతేగాక తిరుపతి పరిధిలోని అన్నీ పోలీస్ స్టేషన్లు అలర్ట్ గా ఉండాలని సూచించారు.

## ఆపరేషన్ సింధూర్‌పై లోకేశ్ హర్షం

- ఎక్స్‌లో వీడియో షేర్ చేసిన మంత్రి



**అమరావతి, మే7(నినాదం న్యూస్):** పాక్‌లో ఉగ్రవాదుల భరతం పట్టేలా భారత సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పహల్గాం దాడికి ప్రతీకారంగా ఉగ్రవాదుల స్థావరాలను నేలమట్టం చేయడంపై ఆయన హర్షం వ్యక్తంచేశారు. మన నేలపై మొలిచిన మొక్క కూడా పీకలేరు! వంద పాకిస్థాన్‌లకు సమాధానం చెప్పే మిసైల్ పేరు మోదీ అని పేర్కొంటూ ఓ ప్రత్యేక వీడియోను 'ఎక్స్'లో షేర్ చేశారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పునఃప్రారంభోత్సవ వేడుకలకు విచ్చేసిన సందర్భంలో తాను చేసిన ప్రసంగంలోని కొన్ని పాయింట్లు-, పాక్ ఉగ్రవాద స్థావరాలపై సైన్యం జరిపిన దాడుల దృశ్యాలు, ప్రధాని మోదీ ప్రసంగంలోని కొన్ని మాటలతో కలిపి 54 సెకన్ల నిడివి కలిగిన వీడియోను ఆయన పంచుకున్నారు. అంతకుముందు ఈ అంశంపై ట్వీట్ చేసిన లోకేశ్ 'భారతదేశ సార్వభౌమత్వాన్ని పరీక్షించేందుకు ధైర్యం చేసేవారికి ఇదో గట్టి సందేశం. ప్రధాని నరేంద్ర మోదీ దృఢమైన నాయకత్వంలో భారత్ అచంచలమైన దృఢ సంకల్పంతో కచ్చితంగా ప్రతిదాడి చేస్తుంది. ప్రధాని మోదీకి హృదయపూర్వక అభినందనలు. ఆయన ధైర్యం, దేశ భద్రత పట్ల అంకితభావం.. పాక్‌ను భయభ్రాంతులకు గురిచేశాయి. భారతీయులందరూ గర్వపడేలా చేశాయి. భారత్ ఐక్యంగా ఉంది. ఈ భూమిపై ఏ శక్తీ మన స్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు.

## ఉగ్రదాడులకు బదులు ఇవ్వడం సరైనదే

- ఆపరేషన్ సింధూర్‌ను స్వాగతించిన జగన్

**అమరావతి, మే7(నినాదం న్యూస్):** పాకిస్తాన్‌పై భారత్ 'ఆపరేషన్ సిందూర్' పేరుతో దాడులు నిర్వహించడాన్ని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ స్వాగతించారు. పహల్గాం ఉగ్ర దాడి ఘటనకు భారత సైన్యం సరైన నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. భారత్‌లో రక్తపాతం సృష్టిస్తున్న ఉగ్రవాదుల, వారి శిబిరాలు, స్థావరాలపై చర్యలు అనివార్యం అని పేర్కొన్నారు. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం అని ట్వీట్ చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. 'ఉగ్రవాద స్థావరాలు, శిబిరాలపై దాడి అనివార్య చర్య. భారత్‌లో రక్తపాతం సృష్టిస్తున్న ఉగ్రవాదుల, వారి శిబిరాలు, స్థావరాలపై చర్యలు అనివార్యం. దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడం, ఉగ్రవాదుల దాడుల నుంచి తన పౌరులను రక్షించుకోడం అన్నది దేశానికి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం. కశ్మీర్‌లోని పహల్గావ్‌లో ఉన్న బైసరన్ వ్యాలీకి పర్యాటకులుగా వెళ్లిన అమాయక పౌరులపై ఉగ్రవాదుల దాడి మానవత్వంపై జరిగిన దాడి. అలాంటి ఉగ్ర చర్యలపై భారత రక్షణ దళాలు గట్టిగా స్పందించాయి. ఆపరేషన్ సిందూర్ అనివార్యమైన చర్య. భారత రక్షణ బలగాలకు యావత్ దేశం అండగా నిలుస్తుంది. దేశ పౌరుల భద్రత ధ్యేయంగా రక్షణ బలగాలు తీసుకుంటున్న చర్యలకు దేశమంతా మద్దతుగా నిలుస్తోందని పేర్కొన్నారు.

## పాకిస్థాన్‌పై యుద్ధానికి మేం వ్యతిరేకం

- సీపీఐ నారాయణ షాకింగ్ కామెంట్స్




**అమరావతి, మే7(నినాదం న్యూస్):** "ఆపరేషన్ సింధూర్" తో పహల్గాం ఉగ్రదాడికి భారత్ ధీటైన బదులిచ్చింది. ఈ ఆపరేషన్‌లో మొత్తం 9 ఉగ్ర స్థావరాలపై లక్ష్యంగా దాడులు జరపగా.. భారత ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ బలగాలు సంయుక్తంగా ఈ దాడిని నిర్వహించాయి. భారత సైన్యం పాకిస్తాన్‌లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై చేసిన దాడి దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంటోంది. ప్రజలు "జయహో భారత్" అంటూ నినాదాలు చేస్తూ, సోషల్ మీడియాలో దేశ భక్తి సందేశాలతో పోస్టులు పెడుతున్నారు. ఈ దాడి యుద్ధానికి శ్రీకారం చుట్టినట్లే అయినా, ప్రజల ఆశయమైతే పాక్‌పై తగిన ప్రతీకారం తీసుకోవాలని భావిస్తున్నారు. అయితే ఉగ్రవాదులపై భారత ఆర్మీ చేపట్టిన చర్యల పట్ల సర్వత్రా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. సోషల్ మీడియాలో ఇండియాన్ ఆర్మీకి అభినందలు తెలుపుతూ పోస్ట్ లు చేస్తున్నారు నెటిజన్స్. అలాగే పలువురు సినీ తారలు సైతం భారత ఆర్మీకి సెల్యూట్ అంటూ పోస్ట్ లు చేస్తున్నారు. కానీ కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సీపీఐ) నేత నారాయణ పాక్ పై యుద్ధానికి వ్యతిరేకంగా ఓ వీడియో విడుదల చేశారు. ప్రస్తుతం ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఉగ్రవాదులపై దాడిని తాము సమర్థిస్తున్నామని .. కానీ పాకిస్తాన్‌తో యుద్ధాన్ని మాత్రం సమర్థించలేమంటూ నారాయణ వ్యాఖ్యానించారు. భారత ఆర్మీ ఉగ్రవాదులను ఎదుర్కొనేలా శిక్షణ పొందిందని, పాక్‌పై యుద్ధానికి కాదని అన్నారు. ఉగ్రవాదుల నిర్మూలనే లక్ష్యంగా ముందడుగు వేయాలి కానీ దేశాల మధ్య యుద్ధం అంతిమ పరిష్కారం కాదని తెలిపారు. అంతే కాకుండా పాకిస్తాన్ కూడా ఉగ్రవాద నిర్మూలనలో భారత్‌కు సహకరించాలని కోరారు. ఒకవేళ యుద్ధమే జరిగితే అది ఉగ్రవాదానికి ఊతమిచ్చినట్టవుతుందని హిత బోధ చేశారు. నారాయణ చేసిన వ్యాఖ్యలను కొందరు సమర్థిస్తుంటే.. మరికొందరు మాత్రం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. మరోవైపు ఇండియన్ ఆర్మీ దాడులు జరిపిన 9 ప్రధాన ఉగ్ర స్థావరాల్లో 4 పాకిస్తాన్‌లో, 5 పీఓకేలో ఉన్నాయి. ఇందులో ముంబై దాడుల సూత్రదారి లష్కరే తోయిబా వ్యవస్థాపకుడు హఫీజ్ సయాద్ కంచుకోట మురీడ్కే కూడా ఉంది. ముజఫరాబాద్‌లో 2 శిబిరాలు, కోట్‌లి, గుల్పూర్, భీమ్బర్, సియాల్‌కోట్, చకంబ్రూ, మురీడ్కే, బహావల్పూర్ వంటి ప్రదేశాలు ఇందులో ఉన్నాయి. జైషే మహమ్మద్, లష్కరే తోయిబా శిక్షణా శిబిరాలు, కమ్యూనికేషన్ హబ్‌లు, ఆయుధ నిల్వలు తుడిచి పెట్టివేసినట్టు తెలుస్తోంది.

# పార్టీ నిర్మాణంపై దృష్టిపెట్టాలి

- గ్రామ స్థాయిలో బూత్ కమిటీల వరకూ ప్రత్యేకదృష్టి
- పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు జగన్ ఆదేశం



**అమరావతి, మే7(నినాదం న్యూస్):** మీరంతా సమర్థులని భావించి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందని, పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టాలని వైసీపీ పార్లమెంట్ నియోజకవర్గాల పరిశీలకులకు పార్టీ అధినేత వైఎస్ జగన్ సూచించారు. జిల్లాస్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీజినల్ కో-ఆర్డినేటర్లకు పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారని.. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు పరిశీలకులు పనిచేస్తారన్నారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా చూసుకోవాలని వైఎస్ జగన్ ఆదేశించారు. ఈరోజు వైసీపీ పార్లమెంటు నియోజకవర్గాల పరిశీలకులతో వైఎస్ జగన్ భేటీ- అయ్యారు. మీరంతా సమర్థులని భావించి మీకు ఈబాధ్యతలు అప్పగించడం జరిగింది. పార్టీ నిర్మాణంపై మీరు దృష్టిపెట్టాలి. జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయిలో ఉన్న బూత్ కమిటీల వరకూ ప్రత్యేక దృష్టిపెట్టాలి. రీజినల్ కోఆర్డినేటర్లకు పార్లమెంటు-నియోజకవర్గాల పరిశీలకులు సహాయకారులుగా ఉంటారు. రీజినల్ కో-ఆర్డినేటర్లతో అనుసంధానమై వారికి కాళ్లు, చేతులుగా పార్లమెంటు- పరిశీలకులు పనిచేస్తారు. నియోజకవర్గాల్లో పార్టీ ఇన్‌ఛార్జిలు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండేలా చూడగలగాలి. మీరు పరిశీలకుడిగా ఉన్న ఏడు నియోజకవర్గాల్లో ఎంత మందిని ఎమ్మెల్యేలుగా గెలిపిస్తారనేది మీకు పరీక్ష. మీమీ పనితీరు ఆధారంగా మీకు మంచి మంచి పదవులు వస్తాయి. వచ్చే ఏడాది ప్లీనరీని నిర్వహిద్దాం, బ్రహ్మాండంగా ప్లీనరీని నిర్వహిద్దాం. బూత్ కమిటీలు పూర్తయ్యేసరికి పార్టీ నిర్మాణంలో దాదాపుగా 18 లక్షలమంది ఉంటారు' అని వైఎస్ జగన్ చెప్పారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లేదు, కనీస మద్దతు ధర అందడం లేదు. వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో ప్రతి గ్రామ సచివాలయంలో కనీస మద్దతు ధరలతో జాబితాను పెట్టేవాళ్లం. ఎంఎస్‌పీ కన్నా తక్కువ ధర వస్తే అప్పుడు ప్రభుత్వం జోక్యం చేసుకునేది. పొగాకు విషయంలో కూడా వైసీపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేది. ప్రైవేటు కంపెనీలతో పోటీపడి వేలంలో పాల్గొన్నాం.. రైతులను ఆదుకున్నాం. తెలంగాణతో సమాన స్థాయిలో ధర వచ్చేలా చూశాం.

ఎలాంటి విపత్తులు వచ్చినా రైతులను ముందుగా ఆదుకునే వాళ్లం. ధాన్యానానికి ఎంఎస్‌పీ ఇవ్వడమే కాదు, ఎంఎస్‌పీకి అదనంగా జీఎల్టీ కూడా ఇచ్చాం. వ్యవసాయరంగంపై ఇంత ఫోకస్ పెట్టిన ప్రభుత్వం మనదైతే, ఏ ఫోకస్ పెట్టని ప్రభుత్వం కూటమి ప్రభుత్వం. పంటలకు నష్టం వస్తే సీజన్ మగిసేలోగా వారికి ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చేవాళ్లం. మళ్లీ సీజన్‌లోగా పరిహారం ఇచ్చేవాళ్లం. క్రమం తప్పకుండా ఐదేళ్ల పాటు- మనం రైతులకు పెట్టుబడి సహాయం అందించేవాళ్లమని వైఎస్ జగన్ చెప్పుకొచ్చారు.


## టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయం



**తిరుపతి, మే7(నినాదం న్యూస్):** తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ఎక్స్‌లో తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన తిరుమల పవిత్రతను కాపాడేందుకు ఏడుకొండలకు ఆనుకొని ఉన్న భూములను ప్రైవేట్ వ్యక్తులకు కేటాయించరాదని నిర్ణయం తీసుకున్నారు. ఇది వరకే తిరుపతి రూరల్ మండలం పేరూరు గ్రామంలోని సర్వే నెం.604లో ఆంధ్ర ప్రదేశ్ టూరిజం అథారిటీ (ఏపీటీఏ) కు చెందిన 24.68 ఎకరాల భూమిని టీటీడీకి బదలాయించాలని గతంలో టీటీడీ బోర్డు నిర్ణయం తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఆ స్థలానికి బదులుగా తిరుపతి అర్బన్ సర్వే నెం.588-ఏలో ఉన్న టీటీడీకి చెందిన 24.68 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏకు బదలాయింపునకు టిటిడి బోర్డు ఆమోదం తెలిపిందని అన్నారు. అదేవిధంగా తిరుపతి రూరల్‌లోని సర్వే నెం.604 లోని ఏపీటీఏకు చెందిన మరో 10.32 ఎకరాల స్థలాన్ని టీటీడీకి బదలాయించడం, దానికి బదులుగా తిరుపతి అర్బన్ లోని సర్వే నెంబర్ 588-ఏ లోని టీటీడీకి చెందిన 10.32 ఎకరాల స్థలాన్ని ఏపీటీఏకు కేటాయించే ప్రక్రియను వేగవంతం చేయాలని టీటీడీ బోర్డు (టీటీడీ బోర్డు) రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు టిటిడి ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు.

# కమ్ముకుంటున్న యుద్ధ మేఘాలు..

- యుద్ధం వస్తే కేటగిరీ-2 హిట్‌లిస్ట్‌లో హైదరాబాద్, వైజాగ్



**అమరావతి, మే7(నినాదం న్యూస్):** భారత్- పాక్ వార్ ప్రకంపనల నేపథ్యంలో ఢిల్లీ వేదికగా కేంద్ర హోంశాఖ హైలెవల్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా.. దాడులు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను 3 కేటగిరీలుగా విభజించారు. మెట్రో, డిఫెన్స్, పోర్ట్స్, ఎనర్జీ హబ్స్ వారీగా డివిజన్ చేశారు. ఈ లెక్కన.. కేటగిరి-1లో దేశ రాజధాని ఢిల్లీ, మహారాష్ట్రలోని తారాపూర్ న్యూక్లియర్ ప్లాంట్‌ను చేర్చారు. ఢిల్లీలో దాదాపు అన్ని విభాగాల ప్రధాన కార్యాలయాలు ఉండడంతో అదే పాకిస్తాన్‌కు మెయిన్ టార్గెట్‌గా భావించే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఢిల్లీ, ముంబై, చెన్నై, సూరత్, వడోదరతో పాటు.. అణు విద్యుత్ కేంద్రాలు ఉన్న పలు నగరాలు కేటగిరి-1లో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన హైదరాబాద్, వైజాగ్‌లు కేటగిరి-2లో ఉండడం ఆందోళన కలిగిస్తోంది. ఒకవేళ యుద్ధమే ప్రారంభమైతే.. పాకిస్తాన్ ప్రధానంగా టార్గెట్ చేసే ప్రాంతాల్లో హైదరాబాద్, విశాఖ ఉండడంతో ఆయా ప్రాంతాల్లో అధికార యంత్రాంగం అలెర్ట్ అవుతోంది. హైదరాబాద్‌లో రక్షణ పరిశోధన రంగాలకు చెందిన DRDO, హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్, డిఫెన్స్ మెటలర్జికల్ రీసెర్చ్ లాబొరేటరీ, అడ్వాన్స్‌డ్ హైపర్‌సోనిక్ విండ్ టన్నెల్, ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, ఎయిర్ ఫోర్స్ అకాడమీ.. లాంటి అనేక రక్షణ రంగానికి చెందిన సంస్థలు ఉన్నాయి. ఇవి అగ్ని, పృథ్వీ, ఆకాశ్, బ్రహ్మోస్ వంటి క్షిపణుల అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఈ క్రమంలోనే.. కేటగిరీ-2 హిట్‌లిస్ట్‌లో హైదరాబాద్ ఒకటిగా చేరింది. మరోవైపు.. యుద్ధం వస్తే కేటగిరీ-2 హిట్‌లిస్టులో విశాఖపట్నం కూడా ఉండడం హాట్‌టాపిక్‌గా మారుతోంది. విశాఖలోనూ భారత రక్షణ రంగానికి చెందిన సంస్థలు ఉండడంతో కీలకంగా స్థానాన్ని సంపాదించింది. ప్రధానంగా.. విశాఖ తూర్పు నౌకా కమాండ్‌కు ప్రధాన కేంద్రంగా ఉంది. ఇది ఇండియన్ నేవీలో అతి ముఖ్యమైన కమాండ్‌లలో ఒకటిగా ఉంది. దీని ద్వారా తూర్పు తీరం, బంగాళాఖాతంలో సముద్ర రక్షణ కార్యకలాపాలు నిర్వహించబడతాయి. హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, నావల్ సైన్స్ అండ్ టెక్నాలజీ లాబొరేటరీ, నావల్ డాక్‌యార్డ్, మేనేజ్‌మెంట్ అండ్ ఆర్మమెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ లాంటి కీలక సంస్థలు ఉన్నాయి. వీటితోపాటు విశాఖలో DRDO యుద్ధ విమానాలు, నౌకలు, హెలికాప్టర్ల కోసం పరికరాల తయారీ పరిశ్రమను స్థాపించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనిలోనే.. సైబర్ టెక్నాలజీ అభివృద్ధి చేసేందుకు కసరత్తు చేస్తోంది.

# కృష్ణా జిల్లా సముద్ర తీరంలో హై అలర్ట్

- 110 కిలోమీటర్ల మేర గ్రామాల్లో హెచ్చరికలు..



**కృష్ణా, మే7(నినాదం న్యూస్):** పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఇవాళ జరిగిన ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో పాకిస్తాన్ నుంచి ప్రతీకార దాడులు, చొరబాట్లు జరగవచ్చన్న నిఘా వర్గాల హెచ్చరికలతో ఆంధ్రప్రదేశ్ లోని కోస్తా తీరాన్ని అప్రమత్తం చేస్తున్నారు. తీర ప్రాంతాల నుంచి తీవ్రవాదులు చొరబడే అవకాశం ఉండటంతో నేవీ మెరైన్ పోలీసు స్టేషన్లను హైఅలర్ట్ చేస్తోంది. దీంతో పాటు తీర గ్రామాల్లోనూ హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఆపరేషన్ సింధూర్ తర్వాత కృష్ణా జిల్లాలోని సముద్ర తీరంలో హైఅలర్ట్ కొనసాగుతోంది. భారత్-పాకిస్తాన్ దేశాల మధ్య ఉద్రిక్తల నేపథ్యంలో కేంద్రం తీర ప్రాంతాల్లో హైఅలర్ట్ ప్రకటించింది. సముద్ర మార్గంలో ఉగ్రవాదులు జిల్లాలోకి రాకుండా బందోబస్తు చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా కృష్ణా జిల్లాలో 110 కిమీ సముద్రతీరం ఉంది. దీని గుండా ఉగ్రవాదులు దేశంలోకి ప్రవేశించకుండా గస్తీ పెంచారు. మరోవైపు కృష్ణాజిల్లా పరిధిలో 3 మెరైన్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటిలో పాలకాయతిప్ప (కోడూరు మండలం), గిలకలదిండి (మచిలీపట్నం), ఒర్లగొందితిప్ప (కృత్తివెన్ను మండలం) మెరైన్ పోలీస్ స్టేషన్లు ఉన్నాయి. వీటి పరిధిలో 150 మంది సిబ్బంది ఉన్నారు. ప్రతి సముద్ర తీర గ్రామంలో మెరైన్ పోలీసులతో పాటు రెండు డ్రోన్ కెమెరాలతో పహారా కాస్తున్నాయి. అదే సమయంలో తీర గ్రామాల ప్రజలను మెరైన్ పోలీసులు అప్రమత్తం చేస్తున్నారు. మచిలీపట్నం మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రస్తుతం మెరైన్ బోట్లు వినియోగంలో లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి కొత్త బోట్లను రప్పిస్తున్నారు.

# ఆపరేషన్ సిందూర్ వార్త సంతోషాన్నిచ్చింది

- మధుసూదన్ భార్య

**అమరావతి, మే7(నినాదం న్యూస్):** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్-పాక్ మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకున్న సంగతి తెలిసిందే. అనేక పరిణామాల అనంతరం భారత ఆర్మీ మంగళవారం అర్ధరాత్రి "ఆపరేషన్ సిందూర్" పేరిట పాక్ ఆక్రమిత కాశ్మీం లోని ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి.. 80 మంది ముష్కరులను అంతమొందించింది. అయితే పహల్గాం ఉగ్రదాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులు ఈ వార్త విని ఆనందిస్తున్నారు. భారత ఆర్మీ మంచి పని చేసినందని వారు కొనియాడుతున్నారు. ఈ నేపథ్యంలో ఏపీలోని నెల్లూరు జిల్లా కావలికి చెందిన మధుసూదన్ కుటుంబం స్పందించింది. పహల్గాం ఉగ్రదాడిలో తన భర్తను కోల్పోయానని.. ఆపరేషన్ సిందూర్ జరిగిందనే వార్త విని సంతోషం వేసిందని ఆయన భార్య కామాక్షి తెలిపారు. ఈ క్రమంలో ప్రధాని మోడీకి, ఇండియన్ ఆర్మీకి ధన్యవాదాలు తెలుపుతూ ఆమె కన్నీళ్ళు పెట్టుకున్నారు. మరోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని.. తనలాగా ఎవరూ తండ్రిని కోల్పోకూడదని మధుసూదన్ కుమారుడు ముకుంద్ రోధించాడు.

## అల్లూరి జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్..

- నలుగురు మావోయిస్టులు మృతి



**అల్లూరి, మే7(నినాదం న్యూస్):** ఆంధ్ర, ఒడిశా సరిహద్దుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. ఇందులో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. మృతి చెందిన వారిలో మావోయిస్టు కీలక నేత ఉన్నట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దు ప్రాంతమైన అల్లూరి జిల్లా వై రామవరం, జీకేవీధి మండలాల్లో భద్రతా బలగాల ఆధ్వర్యంలో కూంబింగ్ కొనసాగుతోంది. ఈ కూంబింగ్ లో మావోయిస్టులు ఎదురుపడటంతో పోలీసులు.. మావోయిస్టుల మధ్య భీకర ఎదురు కాల్పులు చోటు చేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం అందింది. ఈ కాల్పుల్లో మావోయిస్టు కీలక నేత జగన్ అలియాస్ పండన్న మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇప్పటికే మావోయిస్టు నేత జగన్‌పై రూ.20 లక్షల రివార్డ్ ప్రకటించి ఉన్నారు. మరో ఇద్దరు మావోయిస్టులు సంకు నాచికా, రమేష్ మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. వీరి నుంచి మొత్తం రెండు ఏకే-47లు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఎన్‌కౌంటర్ పై మరిన్ని విషయాలు తెలియాల్సి ఉంది. కాగా నక్సలైట్ల ఏరివేత కోసం కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ కొనసాగుతోంది. ఇందులో భాగంగా భద్రతా బలగాలు రాష్ట్రాల సరిహద్దుల్లోని ఏజెన్సీ ప్రాంతాల్లో కూంబింగ్ కొనసాగిస్తూ.. మావోయిస్టులను మట్టుబెడుతున్నారు.

## ఈదురుగాలులతో వర్షాలు



**అమరావతి, మే7(నినాదం న్యూస్):** **బుధవారం, గురువారం :** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది . ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**శుక్రవారం :** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్ :**

**బుధవారం, గురువారం :** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది . ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**శుక్రవారం :** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**రాయలసీమ :**

**బుధవారం :** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది . ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 40 -50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

**గురువారం, శుక్రవారం :** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు మరియు బలమైన ఈదురు గాలులు గంటకు 40-50 కి.మీ. వేగం తో వీచే అవకాశం ఉంది.

# నిరుపేదల కలలను నిజం చేస్తాం

- పేదల కోసం 25 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తాం
- గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి





**మణుగూరు,మే 7 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో రాబోవు నాలుగేళ్లలో ఇందిరమ్మ కలను నిజం చేస్తూ, నిరుపేదల కోసం 25 లక్షల ఇందిరమ్మఇల్లు నిర్మించి తీరుతామని గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పినపాక మండలంలో పర్యటిస్తూ గొట్టెల గ్రామంలో నిరుపేద గిరిజనుల కోసం నిర్మించే ఇందిరమ్మ ఇంటికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలను ఆదుకునే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృత నిశ్చయంతో ఉన్నట్లు పొంగులేటి పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలో భాగంగా నిరుపేదలకు మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేసే దిశగా వ్యూహరచన చేసినట్లు ఆయన పేర్కొన్నారు. నిరుపేదలను గుర్తించి వారికి కావలసిన ఇల్లు తెల్ల రేషన్ కార్డులు పెన్షన్లు అందించే విధంగా ప్రభుత్వం ఇప్పటికే క్రింది స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేసిన తప్పులను ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేయదని గతంలో వాళ్ళు చేసిన పొరపాట్లని సరిదిద్దే క్రమంలో అధికారులు తల మొలకలై ఉన్నారని ఆయన అన్నారు. అర్హత లేని వాళ్ళకి ఇష్టానుసారంగా రేషన్ కార్డులు పెన్షన్లు సంక్షేమ పథకాలు అమలుచేసి ప్రభుత్వంపై మోయలేని భారం మోపడం జరిగిందని ఆయన అన్నారు. రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చేఆదాయం గత ప్రభుత్వం చేసిన పాపాలకి వడ్డీలు కట్టడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఆ విధంగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వము కేవలం పేదలను గుర్తించి రాబోవు నాలుగేళ్లలో 25 లక్షలు ఇందిరమ్మ ఇల్లునిర్మించి తీరుతామని ఆయన స్పష్టం చేశారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు తగ్గకుండా పేదలకు నిర్మించి ఇస్తామని ఆయన పేర్కొన్నారు. మొదటి విడతగా నాలుగు లక్షల 50 వేల ఇళ్లను విడుదల చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు న్యాయం జరుగుతుందని అది తూచా తప్పకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసి తీరుతుందని ఆయన అన్నారు. రాష్ట్రంలో అప్పులు కుప్పలుగా నింపేసి గత ప్రభుత్వ పెద్దలు ఫామ్ హౌస్ లో విశ్రాంతి తీసుకుంటూ మా ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయినా రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్న మెల్లమెల్లగా ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుపరచుకుంటూ వస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఇచ్చిన 6 గ్యారంటీలను తప్పనిసరిగా అమలు చేసి తీరుతామని ఇందులో ఎవరికీ ఎటువంటి సందేహాలు ఉండనక్కర్లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రతిపక్ష పార్టీలన్నీ బురదజల్లే ప్రయత్నం చేస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. ఏది నిజం ఏది అబద్ధం అనే విషయంలో ప్రజలే తుది తీర్పుఇస్తారని కాంగ్రెస్ ప్రభుత్వ నీకిప్రజలే బాసులని మరెవ్వరూ ఉండరని ఆయన అన్నారు. గత ప్రభుత్వం చేసే తప్పిదాల వలన సాగునీటి ప్రాజెక్టులు కాళేశ్వరం లాంటి ఇరిగేషన్ ప్రాజెక్టులన్ని నిర్వేదముగాపడి ఉన్నాయని రైతులకు ఎంత మాత్రం ఉపయోగపడటం లేదనే విషయము ప్రతిపక్ష పార్టీలకు తెలియని విషయం కాదని ఆయన ప్రశ్నించారు. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఒక మాదిరిగా ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మరో మాదిరిగా ప్రజల ముందు మొసలి కన్నీరు కార్చటం విడ్డూరంగా ఉందని ఆయన ఆరోపించారు. ఎందరో మేధావులు విద్యార్థులు సామాజికవేత్తలు ప్రాణాలు బలిగొని తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులు కుప్పలుగా మార్చేసి చేతులు దులుపుకొని అధికార కాంగ్రెస్ పార్టీపై ఎదురు దాడి చేస్తున్నారని అని ఆరోపించారు. గత ప్రభుత్వంలో ఏం జరిగింది ఇప్పుడు ప్రభుత్వంలో ఏం జరుగుతుందనే విషయం ప్రజలకు క్షుణ్ణంగా తెలుసని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు డిసిసి బ్యాంక్ చైర్మన్ తుళ్లూరు బ్రహ్మయ్య, బాలసాని లక్ష్మీనారాయణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు అధికారులు పెద్ద ఎత్తులో పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అమ్మవారి జయంతి ఉత్సవాలు



**నిజామాబాద్ ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్):** శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా కిసాన్ గంజ్ ఆర్యవైశ్య పట్టణ సంఘంలో నిర్వహించిన వేడుకలకు ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, అమ్మవారికి నామకరణ,డోలారోహణం,అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆర్యవైశ్య కుల దైవం అయినా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు ప్రపంచ వ్యాప్తంగా ఇతరదేశాల్లో ఉన్న ఆర్యవైశ్య సోదర,సోదరీమణులు జరుపుకోవడం హైందవ జాతి జీవన విధానం,సనాతన హిందూ ధర్మాన్ని రక్షించడమే అవుతుందన్నారు. వాసవి మాత ఆశీర్వాదంతో భారత్ - పాకిస్తాన్ యుద్ధంలో భారత్ ఘన విజయం సాధించాలని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో దేశం సుభిక్షంగా ఉండాలని,సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక పంటలు పండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో ,సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘ పెద్దలు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**నిజామాబాద్ ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్):** నిజామాబాద్ నగరంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి 15 చెక్కులను దాదాపు 12 లక్షల రూపాయలు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నిజామాబాద్ అర్బన్ నియోజక వర్గంలోని పలు కాలనీల లోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. అనారోగ్యంతో ఆస్పత్రి పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయన్నారు. పేదలకు సహాయంగా అండగా ఉంటామని, పేదల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు అర్హులకు అందిస్తామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీల ఎప్పటికప్పుడు అమలు చేస్తున్నామని, రుణమాఫీ చేసి చూపించామని, రైతు భరోసా అందిస్తున్నామన్నారు.మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. రాజీవ్ యువ వికాసం పథకముద్వారా నిరుద్యోగ యువకులు స్వయం ఉపాధి దక్కుతుందన్నారు.

## శేఖర్ కుటుంబానికి ఆర్థికసాయం



**ఆళ్లపల్లి,మే 7 నినాదం న్యూస్ :** మల్లుపురి శేఖర్ కు మిత్రబృందం ద్వారా దహన సంస్కారాలకు, దశదినకర్మలకు 50,000/-అక్షరాల యాభై వేల రూపాయలు. 1క్వింటా బియ్యం అందచేసిన ఆళ్లపల్లి మండల మిత్రులు, యువత, శ్రేయోభిలాషులు. వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య, నవీన్,విక్రం, పయామ్, సోషల్ మీడియా ద్వారా తెలపడంతో మిత్రులందరు సకాలంలో స్పందించి వెంటనే తోచినంత ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ.. మిత్రులారా ఆళ్లపల్లి కే గర్వకారణం వీరు చేసిన ఆర్థిక సహాయం మీరు చూపిన దాతృత్వం జిల్లాలోనే ప్రజలను ఆలోచింప చేసింది. ఇలా కూడా మిత్రులు సహాయ పడతారా అని వారి బంధువులు సంతోషంతో ఉప్పొంగి కన్నీరు పెడుతున్నారు.ఒక పేదవాడు మల్లుపురి దహన సంస్కారాలు దశదినకర్మలు ఎలా చేస్తారో అనుకున్నారు. కానీ మిత్రులు సోషల్ మీడియా ద్వారా ఆర్థిక సహాయం కావాలని కోరినప్పుడు మిత్రులు మండల వ్యాప్తంగా స్పందించి ఫోన్ పే ద్వారా 50,000/-రూపాయలు, క్వింటా బియ్యంచ్చారు.ఇది నిజమైన మిత్ర ధర్మం. ఇది దాతృత్వం అంటే ఎవరైనా ఒకనాడు చనిపోయే వారమే కానీ ఇలా ఉన్నంతలో సాయం చేయడం అనేది అందరి వల్ల కాదు. ఆకొందరిలో మనం వున్నాం మిత్రులారా హృదయ పూర్వక ధన్యవాదములు సహాయం చేసిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలియజేశారు.

## ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన



**నిజామాబాద్ ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్):** నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఎన్టీఆర్ చౌరస్తా వద్ద ఐక్యవేదిక ఆధ్వర్యంలో అందాల పోటీలకు వ్యతిరేకంగా కండ్లకు గంతలు కట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. 72 మిస్ వరల్డ్ అందాల పోటీలను రద్దు చేయాలని ఐక్యవేదిక ఆధ్వర్యంలో మహిళా సంఘాలు ఆందోళనకు ఉద్యతం చేస్తున్నాయి. ఈ సందర్భంగా నాయకులు ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సంధ్య,ఐద్వా మహిళా సంఘం జిల్లా కార్యదర్శి సుజాత,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు అరుణ,స్త్రీ ముక్తి మహిళా సంఘం జిల్లా కార్యదర్శి పోసాని,పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు రాజేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలపై పెరుగుతున్నహత్యలు, అత్యాచారాలు, దాడులు, విద్య,వైద్యం, ఉద్యోగం,ఉపాధి, అవుట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు,ఇండ్ల నిర్మాణం,పింఛను వీటి మీద దృష్టి పెట్టకుండా మిస్ వరల్డ్ అందాల పోటీల మీద ప్రత్యేక దృష్టి పెట్టి రాష్ట్రంలో ఉన్న పెట్టుబడిదారులకు, ఆదాయం పెంచే పోటీలపై ప్రత్యేక దృష్టి పెట్టడం సీఎం మానుకోవాలని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకన్న ముందు ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చిన తరువాత అమలు పరుస్తారేమో అని ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న వారందరికీ నిరుత్సాహపరిచే విధంగా ఈ పోటీలను పెట్టడం కరెక్ట్ కాదని మహిళా సంఘాలు, సీఎంకి లేఖలు పంపినా కూడా ఆలోచన విధానంలో ఎలాంటి మార్పు లేకపోవడం బాధాకరం అన్నారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు గోదావరి,నాయకులు అమూల్య,మంజుల,గీత, పిఓడబ్ల్యు కార్యదర్శి భారతి, నాయకులు సంజన,లక్ష్మి, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు రాజు, పిడిఎస్యు జిల్లా నాయకులు సంతోష్, మహిపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీటీయూ ఆధ్వర్యంలో డీఈవోకు సన్మానం



**నిజామాబాద్ ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్):** రాష్ట్ర విద్యాశాఖ ఇటీవల ఎంసీహెచ్ ఆర్డీలో మూడు రోజులపాటు నిర్వహించిన ట్రైనింగ్ ఉత్తమ ప్రతిభ కనబర్చి పురస్కారం అందుకున్న జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ కుమార్ ను బీసీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. డీఈవోను సంఘం నాయకులు ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కార్యక్రమంలో బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ,అసోసియేట్ అధ్యక్షుడు ఎ.మోహన్,గౌరవ అధ్యక్షులు కైరంకొండ బాబు,కోశాధికారి రాజు,గౌరవ సలహాదారులు రమణ స్వామి,మాక్లూర్ మండల బీసీటీయూ అధ్యక్షుడు గంగోనె సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం జోలికొస్తే సహించేది లేదు





- బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి
- ఆపరేషన్ సిందూర్ విజయం పట్ల హర్షం

**వైరా, మే 7 (నినాదం న్యూస్):** వైరా నియోజకవర్గ కేంద్రంలోని కామిశెట్టి ఫంక్షన్‌హాల్‌లో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటు చేసిన కుల గణన, జనగణన అవగాహన సదస్సుకు పొంగులేటి సుధాకర్‌రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. తొలుత వైరా పట్టణంలో నూతనంగా నిర్మించిన సాయిబాబా ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా దేశ సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నరేంద్ర మోడీతో పాటు, దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం త్యాగం చేస్తూ ఆపరేషన్ సిందూర్ లాంటి కార్యక్రమాలను విజయవంతం చేస్తున్న సైనికులకు మనోధ్కెర్యంతో పాటు, ఆశీస్సులు అందించాలని ప్రత్యేకంగా యాగం చేసి పూజలు నిర్వహించారు. అనంతరం వైరా అయ్యప్ప ఆలయంలో దేశ రక్షణ కోసం దీవెనలు అందించాలని కోరుతూ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం కామిశెట్టి ఫంక్షన్‌హాల్‌లో పార్టీ నూతన మండల అధ్యక్షుడు మనుబోలు వెంకట క్రిష్ణ అధ్యక్షతన జరిగిన జనగణన, కుల గణన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. దేశ పౌరుల జోలికొస్తే ఎంతటి పోరాటానికైనా సిద్ధం అనేలా ప్రధాని నరేంద్ర మోడీ చర్యలు ఉన్నాయని ఆయన అన్నారు, ముఖ్యంగా పహల్గాం దాడి జరిగిన వారంలోనే ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం నిర్వహించి, 9 ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసి దేశ సత్తా చాటారని మోడీ ప్రభుత్వంతో పాటు, భారత సైనికులను అభినందించారు. ముఖ్యంగా పహల్గాం దాడిలో హిందువులా ముస్లింలా అని గుర్తించి మరీ హత్యాకాండను కొనసాగించిన ఉగ్రవాదులకు ఆపరేషన్ సిందూర్ చెంపపెట్టులాంటిదని, అవసరమైతే ఈ విషయంలో యుద్ధానికి కూడా వెనకాడే ప్రసక్తే లేదనేది మోడీ సంకల్పంగా అభివర్ణించారు. పాకిస్తాన్‌తో పాటు ఆదేశానికి సహకరిస్తున్న చైనా, శ్రీలంక దేశాలు కూడా బుద్ధిగా ఉండాలని, లేనిపక్షంలో తీవ్ర మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ జనగణన, కులగణనలాంటి సంక్షేమ కార్యక్రమాలతో పాటు, ఆపరేషన్ సిందూర్‌లాంటి ప్రతీకార కార్యక్రమాలకు కూడా భారత్ వెనుకాడబోదనే సంకేతాలు ప్రపంచ వ్యాప్తంగా చాటిచెప్పిన ప్రధాని నరేంద్ర మోడీతో పాటు, భారత సైన్యానికి కృతజ్ఞతలు ఆయన తెలిపారు. దేశ పౌరుల సంరక్షణ కోసం భారత రక్షణశాఖ చేస్తున్న కృషిని కొనియాడారు. మోడీని స్ఫూర్తిగా తీసుకొని బిజెపి శ్రేణులు ప్రణాళికాబద్ధంగా పార్టీ అభివృద్ధికి, దేశ సంరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. తొలుత కామిశెట్టి కళ్యాణ మండపం వద్ద నరేంద్రమోడీ, భారత సైనికుల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం దేశ రక్షణ కోసం. సైనికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని పార్టీ శ్రేణులతో పొంగులేటి సుధాకర్‌రెడ్డి ప్రమాణం చేయించారు. జిల్లా నుండి నూతనంగా నియమితుల్కెన 10 మండలాల అధ్యక్షులను ఈ సందర్భంగా బిజెపి జాతీయ నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావులు శాలువాలతో సత్కరించి, ఘనంగా సన్మాంచారు.

ఈ సందర్భంగా పార్టీ సంస్థాగత అభివృద్ధికి, కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడానికి సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు సన్నె ఉదయ్ ప్రతాప్, నున్నా రవి కుమార్, మందడపు సుబ్బారావు, అల్లిక అంజయ్య, దొడ్డా అరుణ, మణి, పమ్మి అనిత, వీరవెల్లి రాజేష్, నల్లగట్టు ప్రవీణ్, రవి రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ.డి.సి. సెంటర్‌లో ఉద్యోగానికి దరఖాస్తు చేసుకోవాలి



**ఖమ్మం, మే 07( నినాదం న్యూస్):** మే 10 లోపు ఈ.డి.సి. సెంటర్ నందు పని చేసేందుకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ప్రపంచ బ్యాంకు మద్దతుతో తెలంగాణ ప్రభుత్వం ఎం.ఎస్.ఎం.ఈ. పనితీరును పెంచడం, వేగవంతం చేయడం కోసం (ఆర్.ఏ.ఎం.పి ) ర్యాంప్ కార్యక్రమం క్రింద జిల్లా ఇండస్ట్రీస్ సెంటర్ వద్ద ఎంటర్ ప్రైజ్ డెవలప్మెంట్ సెంటర్ (ఈ.డీ.సి) లను ఏర్పాటు చేస్తుందని, ఈ.డి.సి. సెంటర్లు చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల మార్కెట్ పెంపు, రుణాల సమీకరణ, అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాయని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లాలలో ఏర్పాటు చేసే ఈ.డి.సి. కేంద్రాల వద్ద ఒక మేనేజర్, ఒక అసిస్టెంట్ మేనేజర్ లను నియమించేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుని దరఖాస్తులను ఆహ్వానిస్తుందని కలెక్టర్ తెలిపారు. మేనేజర్ కు వయో పరిమితి 32 ఏళ్ళ వయస్సు, 5 నుంచి 10 సంవత్సరాల అనుభవం, అసిస్టెంట్ మేనేజర్ కు 27 ఏళ్ళ వయస్సు, 3 నుంచి 5 ఏళ్ళ అనుభవం ఉండాలని అన్నారు. గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్, కామర్స్ లేదా ఇంజనీరింగ్ బ్యాక్ గ్రౌండ్ తో పూర్తి చేసుకున్న అభ్యర్థులు మే 10 లోగా తమ దరఖాస్తులను సమర్పించాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు ఇతర వివరాల కోసం %ష్ష్ష.అఱఎంఎవ.స్త్రశీజ.ఱఅ% అనే వెబ్ సైట్ లేదా సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జనరల్ మేనేజర్, పరిశ్రమల శాఖ కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## త్రిశక్తి రూపిణీ "వాసవి కన్యకా పరమేశ్వరి" అమ్మవారు





- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మే 7 (నినాదం న్యూస్):** వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలను పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్రిశక్తి స్వరూపిణీ అయిన శ్రీ వాసవీ కన్యాకా పరమేశ్వరీ జననం ధర్మం, అహింస, సత్యం, స్త్రీ గౌరవానికి ప్రతీక, అమ్మవారి కృపా కటాక్షలతో ప్రజలంతా సంతోషంగా, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నారు. గోదావరి హెూమ్స్ నందు 132 - జీడిమెట్ల డివిజన్ గోదావరి హెూమ్స్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో నిర్వహించిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. ఆలయ కమిటీ కార్యవర్గ సభ్యులు మాధవ రెడ్డి, రమాచార్యులు, నిర్వాహకులు బిక్షపతి గుప్తా, యోగేష్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, వెంకటేశం గుప్తా తదితరులు ఈ వేడుకలను నిర్వహించారు.

**సుభాష్ నగర్‌లో..**

130 - సుభాష్ నగర్ డివిజన్ సుభాష్ నగర్ లో నిర్వహించిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకల్లో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు పాల్గొని అమ్మవారి ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ ప్రెసిడెంట్ జయ ప్రకాశ్ గుప్తా, వైస్ ప్రెసిడెంట్ శంకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి ఆర్.సంతోష్ కుమార్ గుప్తా, జాయింట్ సెక్రటరీ వి.శ్రీనివాస్ రావు గుప్తా, ట్రెజరర్ అశోక్ కుమార్ గుప్తా తదితరులు ఈ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, సీనియర్ నాయకులు బల్ రామ్ రెడ్డి, గుబ్బాల లక్ష్మీనారాయణ, దుర్గ రావు, శ్రీనివాస్ రాజు, దుబాయ్ శ్రీను, శేషు, శేషాచారి, వెంకటాద్రి నగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షురాలు లక్ష్మీ, బిఆర్ఎస్ జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్టలో చండీ హెూమం వాసవి మాత జయంతోత్సవం



**అల్వాల్, మే 7 (నినాదం న్యూస్):** అల్వాల్ పట్టణ పరిధి సాయిసూర్య ఎంక్లేవ్, ఫేజ్ - 2, మురళీ కృష్ణ కాలని, వాసవి టెంపుల్ రోడ్డు, ( ఐస్ ఫ్యాక్టరీ రోడ్డు)లో ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ సమేత నగరేశ్వర స్వామి దేవస్థాన, విగ్రహ ప్రతిష్టా మహెూత్సవాలు వైభవోపేతంగా జరుగుతున్నాయి. అందులో భాగంగా నాల్గవ రోజు బుధవారము అధివాస ఉత్థాపన, ప్రాతఃకాల పూజ, నిత్య బలిప్రదానం, విగ్రహములకు అభిషేకములు, అధివాసాంగ హెూమములు, చండీ హెూమం, వాసవిమాత జయంతోత్సవం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ చేసారు. సాయంత్రం శయ్యాధివాసము ప్రదోషపూజ, వేద స్వస్తి, పూర్ణాహుతి, సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా తపస్య డాన్స్ అకాడమీ వారిచే భరతనాట్య నృత్య ప్రదర్శన, తీర్థ ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవా లయ కమిటీసభ్యులు, ఆర్యవైశ్య సంఘం అల్వాల్‌సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా షిరిడి సాయి 16వ వార్షికోత్సవం



**వైరా, మే 7 (నినాదం న్యూస్):** వైరా శాస్త్రా నగర్‌లోని శ్రీ హరిహర సుత అయ్యప్ప క్షేత్రం షిరిడి సాయి మందిరం 16వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవ కార్యక్రమానికి సాయిబాబా దేవాలయం నిర్మాణ దాత బిజెపి జాతీయ నాయకుల పొంగులేటి సుధాకర్ రెడ్డి, పొంగులేటి మహేందర్ రెడ్డి,ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు హెూమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పొంగులేటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.హరిహర సుత అయ్యప్ప క్షేత్రంలోని సాయిబాబా దేవాలయం నిర్మించి వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని అన్నారు. భారతదేశ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రధాని మోడీ సారథ్యంలో దేశం ఎంతో అభివృద్ధి చెందాలని కోరారు. పాకిస్తాన్ ఉగ్రవాదులపై భారత దేశ సైనికులు చేస్తున్న యుద్ధం విజయవంతం కావాలని వారికి మనోధైర్యం కల్పించాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరిహర సుత అయ్యప్ప క్షేత్రం చైర్మన్ కొప్పురావురి వెంకటేశ్వరరావు, నిర్వాహకులు పెనుగొండ రామారావు, రంగా జనార్థన్,పొంగులేటి మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించి వేయాలి

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 7 (నినాదం న్యూస్):** పహల్గం ఉగ్రదాడికి ప్రతీకారంగా మంగళవారం అర్ధరాత్రి పాకిస్థాన్ లోని ఉగ్రవాద శిక్షణా శిబిరాలపై భారత సైన్యం జరిపిన ఆపరేషన్ సింధూర్ దాడులపై బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే స్పందిస్తూ మానవాళికి నష్టం కలిగించే ఉగ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించి వేయాలని పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.మానవాళికి నష్టం కలిగించే ఏ ఉన్మాదం, ఉగ్రవాదం లాంటి సంస్థలు భారత గడ్డపై, భారతీయులపై చర్యలకు ఉపక్రమించాలంటేనే వెన్నులో వణుకు పుట్టేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉగ్రవాదాన్ని సమూలంగా నాశనం చేసేందుకు తమ ప్రాణాలను పనంగా పెట్టి వీరోచితంగా పోరాడిన భారత సైన్యానికి అండగా ఉందామని, భారతీయుడైనందుకు గర్విస్తున్నానని ఎమ్మెల్యే కేపీ వివేకానందు వివరించారు.

## ఘనంగా అల్లూరి వర్ధంతి వేడుకలు

- ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 7 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 - సుభాష్ నగర్ డివిజన్ అపురూప కాలనీ చౌరస్తాలో నిర్వహించిన మన్యం దొర అల్లూరి వర్ధంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ధైర్యం, త్యాగం, దేశభక్తి, స్వాతంత్ర పోరాటంలో చిరస్మరణీయంగా నిలిచిన మహెూన్నత వ్యక్తి అల్లూరి సీతారామరాజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, డివిజన్ అధ్యక్షులు పోలే శ్రీకాంత్, రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు పందిరి యాదగిరి, గుబ్బల లక్ష్మీనారాయణ, పిఎస్ఎన్ రాజు, రామకృష్ణ, వల్లభనేని రమణ, శేషాచారి, దుర్గా రావు, టెంపుల్ కమిటీ ప్రెసిడెంట్ తిప్పా రెడ్డి, సెక్రటరీ కంచ కృష్ణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజబాబు, కోశాధికారి మస్తాన్ బాబు, కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పీసీసీ సభ్యులు రామానంద్



**నర్సంపేట, మే 7 (నినాదం న్యూస్):** నర్సంపేట పట్టణానికి చెందిన 2వ వార్డు కమలాపురంలో శ్రీ వెంకటేశ్వర రైతు సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ ముత్తినేని వెంకన్న, మాజీ వైస్ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పంబి వంశీకృష్ణ, జిల్లా కాంగ్రెస్ సహాయ కార్యదర్శి కాంపెల్లి విజేందర్ రెడ్డి, ఐఎన్టీయు సి నర్సంపేట పట్టణ అధ్యక్షులు కంచు రవి, 9వ వార్డు అధ్యక్షులు పిన్నింటి కిరణ్ కుమార్ రెడ్డి, పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మేడబోయిన కుమార్, పూజారి సారంగం, పాతరాజు బాలరాజు, లోడే చిన్నరాజు, వింతల రాంరెడ్డి, గాదెగోని వీర సోమన్న, గాదెగోని అశోక్, షేక్ బాబా, హంసం ప్రశాంత్, పూజారి రాజేష్, శ్రీ వెంకటేశ్వర రైతు సంఘం సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి



**మహాదేవపూర్ మే 7, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆర్యవైశ్యుల ఆరాధ్య దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఆర్యవైశ్య యువజన సంఘం లో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత చిత్రపటానికి అలంకరణ చేసి పురోహితుడు శ్రీరాం మూర్తి శర్మ వేద మంత్రోచ్ఛరణల మధ్య ఆర్యవైశ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. లలిత సహస్ర పారాయణం మంగళహారతులతో అత్యంత భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు చిటికేసి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఘ ప్రధాన కార్యదర్శి ముక్తి మనోజ్, ఆకుల రాందాస్, కలికోట మహేష్, మాజీ జెడ్పిటిసి గుడాల అరుణ తో పాటు పలువురు ఆర్యవైశ్య మహిళలు పురుషులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల పనులపై దిశా నిర్దేశం

**- ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్‌కుమార్**



**మహాదేవపూర్ మే 7, (నినాదం న్యూస్):** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ఈనెల 15 నుండి జరిగే సరస్వతి పుష్కరాల అభివృద్ధి పనులలోపంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ, మిషన్ భగీరథ శాఖల అధికారులతో పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి రూరల్ వాటర్ సప్లై ప్రిన్సిపల్ సెక్రటరీ లోకేష్ కుమార్ బుధవారం కాళేశ్వరంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇరు శాఖల అధికారులతో మాట్లాడుతూ ఇంజనీరింగ్ మిషన్ భగీరథ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పనులపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పుష్కరాల సమయం ఎక్కువగా లేదని వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా పనులను పూర్తి చేసి సౌకర్యాలు కల్పించాలని ఆయన వివరించారు. ఇరు శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని పనుల్లో వేగం పెంచాలని సూచించారు. ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఈఎన్సి కనక రత్నం, మిషన్ భగీరథ ఈఎన్సీ కృపాకర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, డి ఆర్ డి ఓ నరేష్, డిపిఓ వీరభద్రయ్య, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీఓ ప్రసాద్ పలువురు అధికారులు పాల్గొన్నారు.

## అటవీ భూముల్లో ఆక్రమణలు



**మహాదేవపూర్ మే 7, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలం అన్నారంలో అటవీ శాఖ భూముల్లో ఆక్రమణలు వెలుస్తున్నాయి. అన్నారం బ్యారేజ్ గ్రావిటీ కెనాల్ పక్కన అటవీశాఖ భూముల్లో అక్రమంగా గుడిసెలు వేసిన ఆ శాఖ అధికారులు స్పందించకపోవడం గమనార్హం. చిన్న చిన్న విషయాలకే నానా హంగామా చేసే అటవీశాఖ అధికారులు ఆ శాఖ భూముల్లో ఆక్రమణలు జరుగుతున్న చూసి చూడనట్లు వ్యవహరించడం పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. వంట చెరుకు కోసం అడవికి వెళ్ళిన ఎండిన కట్టెపుల్లలకు కేసులు రాసే అటవీ శాఖ అధికా రులు ఆ శాఖ భూముల్లో ఆక్రమణలపై స్పందించకపోవడం ఎంతవరకు సమంజసం అని పలువురు చర్చించుకుంటున్నారు.

## హనుమాన్ మహాయాగానికి ఎమ్మెల్యే మాదవరెడ్డికి ఆహ్వానం



**నర్సంపేట, (నినాదం న్యూస్):** నర్సంపేట పట్టణానికి చెందిన సర్వాపురంలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో ఈనెల 12వ 13వ 14వ తారీకులలో చేపట్టబోయే శ్రీ హనుమాన్ మహా యాగం అనే కార్యక్రమానికి నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డికి నిర్వాహకులు బుధవారం ఆహ్వాన పత్రికను అందచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామం లోని వివిధ కులాలకుచెందిన ప్రముఖులు ధోనిచేరాలు, పుట్టపాక రవి, నరేందర్ వెళ్లడం జరిగింది.

## జిల్లా ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షునిగా కటకంఅశోక్



**మహాదేవపూర్ మే 7, ( నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా కటకం అశోక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఫర్టిలైజర్ పెస్టిసైడ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహించగా మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఫర్టిలైజర్ యజమాని కటకం అశోక్ పేరును కదార్ల శంకర్, కవ్వాల శేఖర్ లు ప్రతిపాదించగా సభ్యులు కటకం అశోక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ఎల్లారెడ్డి, సాగర్ రావు లు తెలిపారు. కాగా నూతన అధ్యక్ష కమిటీ కార్యదర్శులను అసోసియేషన్ పెద్దల సమక్షంలో వ్యవస్థాపక అధ్యక్షుడి గా యాంసాని వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షులు తొగరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా నలిగేటి సతీష్, ప్రధాన కార్యదర్శి మామిడి తిరుపతి, కోశాధికారి కందునూరు శ్రీనివాస్, కార్యనిర్వాహణ కార్యదర్శి వల్లాల రాజబాబు గౌడ్, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వివరించారు. అనంతరం కొత్తగా ఎన్నికైన బాడీని అసోసియేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. తమ ఎన్నికకు సహకరించిన అసోసియేషన్ సభ్యులందరికీ కొత్త కమిటీ కృతజ్ఞతలు తెలిపారు.

# భూ సమస్యలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ఇల్లందలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన





**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** భూ భారతి చట్టం ద్వారా భూసమస్యలను పరిష్కరించుకుని గ్రామాలను భూ సమస్యలు లేని పల్లెలుగా తీర్చిదిద్దు కోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భూ భారతి అమలులో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను వినియోగించుకోవాలన్నారు. భూ భారతి పైలట్ ప్రాజెక్ట్ అమలవుతున్న వర్ధన్నపేట మండలం కట్రియాల, ఇల్లంద గ్రామాల్లో నిర్వహించిన భూభారతి సదస్సుల్లో పాల్గొని రైతులకు చట్టంపై అవగాహన కల్పించి, వారి సందేహాలను నివృత్తి చేసి, భూ సమస్యలపై రైతులు చేసుకొన్న దరఖాస్తులను పరిశీలించి పరిష్కారానికి అధికారులకు పలు సూచనలు చేశారు. ఆయా గ్రామాల రైతులతో మాట్లాడి వార ఎదుర్కొంటున్న భూ సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రైతులకు భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు వర్ధన్నపేటను పైలట్ మండలంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డుల తప్పులు, విస్తీర్ణంలో హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, సర్వే నంబర్ల మిస్సింగ్, పట్టా పాస్ పుస్తకాలు లేక పోవడం, ప్రభుత్వ భూములను నవీకరించడం, సాదాబైనామా కేసు లు, హద్దుల నిర్ధారణ, పార్ట్ –బీ కింద చేర్చిన భూ ముల తదితర దరఖాస్తులను స్వీకరిస్తారని తెలిపా రు. దరఖాస్తులను వెంటవెంటనే పరిశీలించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ ప్రక్రియ, హెల్ప్ డెస్క్, జనరల్ డెస్కను పనితీరును కలెక్టర్ పరిశీలించారు. అనంతరం మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్లో గల ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల దృష్ట్యా టార్పాలిన్ అందుబాటులో ఉంచుకొని ధాన్యం తడవకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసిందిగా సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రావాణా జరిగేలా చూడాలని మిల్లర్లకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో డిఆర్ఓ విజయలక్ష్మి, డిఎం సివిల్ సప్లై సంధ్యారాణి, జిల్లా మార్కెటింగ్ అధికారి సురేఖ, తహసీల్దార్ విజయసాగర్, ఆర్డీఓ కార్యాలయ ఏవో రమేష్ సంబంధిత అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు కల్పించాలి



**నర్సంపేట, మే 7(నినాదం న్యూస్):** కొనుగోలు కేంద్రాల్లో కనీస వసతులు ఏర్పాటు చేయాలని కుంటి సాకులతో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా తాత్సారం చేయవద్దని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన నేతృత్వంలోని ఎంసిపిఐ యు ప్రతినిధి బృందం నర్సంపేట మండలంలోని ఇటుకల పెల్లి రెండు కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల ఇబ్బందులను ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం కట్టించి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలు పేరు గొప్ప ఊరు దిబ్బ లాగా ఉన్నాయన్నారు. కనీస వసతులు లేక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సరైన విధంగా పంటలను ఆరబెట్టుకోవడానికి, తూర్పార పట్టడానికి స్థలం లేక రోడ్డుపైనే వరిధాన్యాన్ని ఆరబోసుకొని గాలి దుమారం అకాల వర్షాలతో రైతులు పండించిన పంటను కాపాడుకోవడానికి అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తక్షణమే రైతులు పండించిన వరి ధాన్యాన్ని కుంటి సాకులు చెప్పకుండా రైతులకు సరిపడా గన్ని సంచులను ఇచ్చి కొనుగోలు చేసి రైస్ మిల్లర్ల వద్ద ఎలాంటి దోపిడి జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సరిపడా గన్ని సంచులను పరదాలను తూర్పారబట్టే యంత్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. కొనుగోలు కేంద్రాలలో, రైసు మిల్లుల వద్ద రైతులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వ యంత్రాంగం తగిన విధంగా స్పందించకపోతే తగిన విధమైన పోరాట కార్యాచరణ తప్పదని హెచ్చరించారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రచార ఆర్భాటాలు మాని క్షేత్రస్థాయిలో రైతులకు మేలు జరిగే విధంగా కార్యక్రమాలు చేపట్టాలనిరమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంభ బాబురావు, డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ లతోపాటు రైతులు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## భారత ఆర్మీకి మద్దతుగా ర్యాలీ



**మహాదేవపూర్ మే 7, ( నినాదం న్యూస్):** భారత దేశ ఆర్మీకి మద్దతుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలో ఆల్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. దేశ భద్రత కోసం జవాన్లు పోరాట స్ఫూర్తి కి మద్దతుగా జైహింద్ జై భారత్ అంటూ జాతీయ జెండాలను చేత భూని పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు గుడాల శ్రీనివాస్, బిజెపి నాయకుడు కన్నెబోయిన ఐలయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్, పలు పార్టీల, సంఘాల నాయకులు సాంబయ్య, నేన్నెల గట్టయ్య, మేసినేని రవి చందర్, పసుల శంకర్, వెంకటేష్,గడ్డం స్వామి, సాగర్ల రాజు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాస పథకానికి బ్యాంకు లింకేజీ తీసివేయాలి

**-ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు**



**ఎల్కతుర్తి, మే7(నినాదం న్యూస్):** ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువత కోసం స్వయం ఉపాధి పథకంలో భాగంగా చేపడుతున్న రాజీవ్ యువ వికాస పథకంలో. బ్యాంకు లింకేజీ తో కూడిన సిబిల్ స్కోర్ విధానం తప్పనిసరి. నిబంధనను చేర్చడం మూలంగా లక్షల మంది నిరుపేద యువకులు. అవకాశం కోల్పోతారని ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలోని అనేక కుటుంబాల్లో ఏదో ఒక రూపంలో బ్యాంకు రుణాలు తీసుకొని అనేక కారణాల వలన సకాలంలో చెల్లించకపోవడం వలన. వారికి సిబిల్ స్కోర్ తక్కువ ఉండే అవకాశం ఉంటుంది. ఈ నిబంధన వల్ల లక్షల మంది యువతకు ప్రభుత్వం స్వయం ఉపాధి పథకంలో చేస్తున్న ఆర్థిక సహాయం బ్యాంకు లింకేజీ మూలంగా నిరుపేద యువకులు అవకాశం కోల్పోతున్నారు అని అన్నారు. ప్రభుత్వం పునరాలోచించి బ్యాంకు లింకేజీ లేకుండా లబ్ధిదారులను ఎంపిక చేసి నేరుగా యూనిట్లు గ్రౌండింగ్ చేసేలా ప్రభుత్వ కార్యాచరణ ఉండాలన్నారు. అదేవిధంగా గతంలో ఎస్సీ ఎస్టీ బీసీ కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేయబడ్డ లబ్ధిదారులందరినీ సబ్సిడీ రుణం మంజూరు చేయకుండానే తొలగించడం జరిగింది ప్రభుత్వం వారందరికీ రాజీవ్ యువ వికాస పథకంలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరుపేద యువకులకు న్యాయం జరగాలంటే ప్రభుత్వం నిబంధనలు సరళతరం చేసి వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లలో మరింత వేగం పెంచాలి

- హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య
- ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమీక్ష



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లాలో ఐకెపి, పిఎసిఎస్ ల ద్వారా చేపడుతున్న ధాన్యం కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం ఐకెపి, పీఏసీఎస్ ల ఆధ్వర్యంలో జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు ప్రక్రియకు సంబంధించిన అంశాలపై పౌర సరఫరాలు, డీఆర్డీఏ, సహకార, వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఇప్పటివరకు చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియ, ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద సరిపోను గన్నీ బ్యాగులు, ట్రాన్స్పోర్ట్ ఇబ్బందులు ఏవైనా ఉన్నాయా, ఎక్కడైనా ధాన్యం తడిసిందా, టార్పాలిన్లు సరిపోను ఉన్నాయా, ధాన్యం అమ్మిన రైతులకు సకాలంలో పేమెంట్ జరుగుతుందా అని సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రానున్న రోజుల్లో ఎంత ధాన్యం రానుందో అధికారులు అంచనా తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు పూర్తయిన వెంటనే కేటాయించిన మిల్లులకు తరలించాలన్నారు. ధాన్యం తరలింపులో రవాణా ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడవకుండా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకునే విధంగా ఎప్పటికప్పుడు సూచనలు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కొమరయ్య, సివిల్ సప్లై కార్పొరేషన్ మేనేజర్ మహేందర్, జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా సహకార అధికారి సంజీవరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి అనురాధ, డీపీఎం ప్రకాష్ పాల్గొన్నారు.

## వివాహానికి హాజరైన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



**వనపర్తి ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్) :** గోపాల్ పేట మండలం బుద్దారం గ్రామానికి చెందిన సోడె వెంకటయ్య కూతురు చరిత వివాహా ప్రధానానికి బుధవారం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరై ఆశీర్వదించారు. మాజీ మంత్రి వెంట మండల బీఆర్ఎస్ నాయకులు తిరుపతయ్య, శేఖర్, మతీన్, బిళ్ళకంటి రాజు, శ్రావణ్ కుమార్, వెంకటయ్య, కృష్ణారావు, హర్యా నాయక్, శేఖర్ గౌడ్, లక్ష్మయ్య, లచ్చ గౌడ్, పుల్యా, రాందాస్ వెంకటేష్, ఎండి.గౌస్, మల్లెల రాజు, సిద్ది రాములు, గోపాల్ రావు, కుర్మయ్య, తోళ్ల రవి, యాదయ్య, రాముడు, ఓంకార్, రాజు, మాసయ్య, కావలి కృష్ణయ్య, రంగయ్య, అర్జునయ్య, భీముడు, శ్రీను, వెంకట స్వామి, లక్ష్మణా చారి, మల్లేష్, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు

## మతి భ్రమించి మాట్లాడుతున్న కేటీఆర్

- కారు కూతలు కూస్తే ఊరుకునేది లేదు
- ఫామ్ హౌస్ పాలన కాదు ఇది.. ప్రజా పాలన
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మండిపాటు



**వనపర్తి ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్) :** మా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై నిరాధార ఆరోపణలు చేస్తూ మతి భ్రమించినట్లుగా మాట్లాడితే ఊరుకునేది లేదని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి మండిపడ్డారు. తండ్రి చాటు బిడ్డగా రాజకీయాల్లోకి వచ్చి పదేళ్లు అవినీతి, అధికారం అనుభవించిన నువ్వా మా సీఎం గురించి మాట్లాడేదని ఆయన దుయ్యబట్టారు.తెలంగాణ అమరవీరుల త్యాగాల చితిమంటల మీద పదేళ్ల పాటు రాష్ట్రాన్ని దోచుకుంది నువ్వు, మీ నాన్న కేసీఆర్ కాదా...? పదేళ్ల పాటు రాజభోగాలు అనుభవించి తెలంగాణ ప్రజలకు చిప్ప మిగిల్చింది మీరు కదా..అని ప్రశ్నించారు. మీరు తెలంగాణను ఎలా దోచుకున్నరన్న దాని గురించే కదా మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు, ఉద్యోగులకు చెప్పి వారికి వాస్తవ పరిస్థితిని వివరించారని అన్నారు. పదేళ్లలో ప్రభుత్వ ఉద్యోగులను ఎంత హీనంగా చూశారో అందరికీ తెలుసని, మీ హయంలో ఏ నాడైన మొదటి తేదీన ప్రభుత్వ ఉద్యోగులు జీతాలు తీసుకున్నారా..? ఒక్క రోజైనా వాళ్లను పిలిచి మాట్లాడారా..? ఉద్యోగుల పైన ప్రేమ ఉంటే 8వేల కోట్లు బకాయిలు ఎందుకు పెట్టి పోయారని చెప్పారు. ఉద్యోగుల రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వ చేతకాక వాళ్ల పదవీ విరమణ వయసును 61 ఏళ్లకు పెంచారని, ఆర్టీసీ కార్మికులపై కేటీఆర్ తెగ ప్రేమ చూపిస్తున్నాడని, 2019 లో ఏకంగా 52 రోజుల పాటు ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసినా పట్టించుకోని నియంతలు మీరు కాదా అని ఎద్దేవా చేశారు. మీ ప్రభుత్వ వైఖరి వల్ల ఖమ్మంలో ఆర్టీసీ డ్రైవర్ శ్రీనివాస్ రెడ్డి పట్టపగలు పెట్రోల్ పోసుకొని తగలపెట్టుకుని ఆత్మహత్య చేసుకున్నాడని, దాదాపు 40 మంది ఆర్టీసీ కార్మికులు చనిపోయినా ఆ నాడు మీరు పట్టించుకోలేదని విమర్శించారు. రాష్ట్ర ఆదాయం పెంచి ప్రతి ఉద్యోగికి న్యాయం చేస్తామని, మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన కేటీఆర్ వ్యక్తిగత విమర్శలు చేసి పైశాచిక ఆనందాన్ని పొందుతున్నాడని అన్నారు. బట్టకాల్చి మీదేసి కేటీఆర్ శాడిస్ట్ లా ఆనందపడుతున్నాడని,నోరు ఉంది కదా అని నోటికొచ్చిన ఆరోపణలు చేయడం కాదు నిరూపించు.. కాగితాలు బయట పెట్టు అని ఆయన సవాల్ విసిరారు.మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 42 సార్లు ఢిల్లీ వెళ్లారు..ఇంకా వెళ్తారు..ఆయన రహస్యంగా వెళ్లలేదు..శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుంచి బహిరంగంగానే ఢిల్లీ వెళ్లారు..నీ చెల్లి కవిత లాగా రహస్యంగా ఢిల్లీ వెళ్ల లేదు..నీ లాగా దుబాయ్ వెళ్లలేదని చెప్పారు. 2016 లో కేసీఆర్ చైనా, సింగపూర్ ఎలా వెళ్లారో నీకు తెలియదా కేటీఆర్..హైదరాబాద్ నుంచి స్పెషల్ ఫ్లైట్ వేసుకుని తానా తందానా బ్యాచ్ తో సింగపూర్, చైనా వెళ్లాడని, 2014 నుంచి 2022 వరకు ప్రతి యేడాది సరాసరి14 సార్లు కేసీఆర్ ఢిల్లీ వెళ్లారని ఆయన వివరించారు.2022, 2023 లో కేసీఆర్ ఏకంగా 21 సార్లు ఢిల్లీ లేదా ఇతర రాష్ట్రాలకు వెళ్లారని, వెళ్లిన ప్రతిసారి ప్రత్యేక విమానాలు ఉపయోగించాడని, పదేళ్లలో 8 లక్షల కోట్ల అప్పు ఎందుకు చేశావో ముందు తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఫామ్ హౌస్, గెస్ట్ హౌస్ లు, విల్లాలు ఎలా వచ్చాయో చెప్పు..కేటీఆర్.. నెత్తి, నోరు కొట్టుకొని నిరాధార ఆరోపణలు చేసి ప్రజలను మభ్య పెట్టాలనుకున్న తెలంగాణ ప్రజలు నిన్ను నమ్మరని అన్నారు

## ఆనకట్ట పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నూతనకల్ మే 7(నినాదం న్యూస్):** మండల పరిధిలోని తాళ్లసింగారం తేట్టేవాగులో రూ 3కోట్లు 48లక్షల వ్యయం మంజూరైన ఆనకట్ట పనులకు బుధవారం ఎమ్మెల్యే మందుల సామెల్ శంకుస్థాపన చేశారు. ఈ ఆనకట్ట ద్వారా ఇక్కడ నీటిని నిల్వ చేయడం వల్ల పరిసర రైతుల పొలాలకు నీటి సౌకర్యం కలుగుతుందన్నారు. భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయ బోర్లలో నీటిమట్టం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు చెవిటి వెంకన్న యాదవ్, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎస్సిఎస్ చైర్మన్ జయసుధ, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి, జయాకర్, కృష్ణ ప్రశాంత్, ప్రసాద్ రావు, పాల్వాయి నాగరాజు, పసుల అశోక్ యాదవ్, సజ్జన్, బద్రి, కృష్ణ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సంక్షేమంపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంది

- పందేండ్ల బీఆర్ఎస్ చేయలేని పనులు చేసి చూపిస్తున్నాం
- కళ్యాణ, షాదీ ముభారక్ చెక్కుల పంపిణీ సందర్భంగా
- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**మేడ్చల్ మల్కాజిగిరి,మే07,(నినాదం న్యూస్):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులు 36 మందికి ఎమ్మెల్యే శ్రీగణేష్ తన క్యాంపు కార్యాలయంలో రూ. 36 లక్షల 4 వేల 176 విలువైన చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమం పట్ల నిబద్ధతతో ఉందని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఏండ్ల తరబడి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం వేగంగా చెక్కులు అందచేస్తుందని అన్నారు. 10 ఏళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఇచ్చిన ఎన్నో హామీలు అమలు చేయలేదని , కాని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కంరెంటు అందిస్తుందని అన్నారు. రాష్ట్ర ఆర్ధిక పరిస్థితి సహకరించకున్నా ప్రభుత్వం సంక్షేమం విషయంలో వెనకడగు వేయడం లేదని అన్నారు. కాంగ్రెస్ కు ప్రజలు 5 ఏళ్ల పాటు అధికారం ఇచ్చారని, రానున్న కాలంలో ఇతర పథకాలను కూడా అమలు చేస్తామని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. చెక్కులు అందుకున్న లబ్దిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ కు ధన్యవాదాలు తెలియచేశారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**నాచారం, మే 7 (నినాదం న్యూస్) :** శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన మహోత్సవం సందర్భంగా మీర్పేట్ – హెచ్ బీ కాలనీ డివిజన్ ప్రధాన కూడలిలో ఉన్న స్వామీ విగ్రహానికి పూలమాలలు వేసి ఆరాధనలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు నూతలపాటి మల్లికార్జున, చైర్మన్ కేశోజు లక్ష్మీనారాయణ చారి, సమ్మని మురళీ చారి, శ్యామ్ సుందర్ రావు, సిద్దు చారి, నాగేశ్వర రావు, శంకర్, నాయకులు మునుగంటి రాంప్రదీప్, మల్లేష్ గౌడ్, నవీన్ గౌడ్, హరినాథ్ రెడ్డి, భూపాల్ గౌడ్, పూస రమేష్, వాసు చారి, భీష్మ చారి, పవన్ చారి, విష్ణు చారి, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

## వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**నాచారం, మే 7 ( నినాదం న్యూస్) :** నాచారం ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాసవీ కన్యకా పరమేశ్వరి కారణ జన్మురాలు, శక్తి స్వరూపిణి అని తెలిపారు. ఆర్యవైశ్యులు వ్యాపార రంగంలోనే కాకుండా సేవా కార్యక్రమాలను చేయడంలోనూ ఐకమత్యంగా ఉండటం అభినందనీ యమని తెలిపారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి పారిశు ద్ధ్య కార్మికులకు ఎమ్మెల్యే బట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, శ్రీ వాసవి ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షుడు శింగిరికొండ నరసింహ, అధ్యక్షుడు శ్రీరామ్ సత్యనారాయణ, జనరల్ సెక్రటరీగా బొగ్గారపు రమేష్, కోశాధికారి ఏగిన భాస్కర్, జాయింట్ సెక్రటరీ మహేశ్వర మూర్తి, అడిషనల్ జాయింట్ సెక్రటరీ ఎలిషాల లింగం, ఉపాధ్యక్షుడు పుల్లూరి లక్ష్మణ్, ముఖ్య సలహాదారులు సకినాల రమేష్ బాలకృష్ణ, బచ్చు మోహన్,గంప చంద్ర శేఖర్, సంగమేశ్, శ్రవణ్ కుమార్, సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం నింపేలా బోధన ఉండాలి

- రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసం అలవర్చుకోని జీవితంలో ముందుకు సాగేలా తీర్చిదిద్దాలని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్ ఉపాధ్యాయులకు సూచించారు. బుధవారం హఫీజ్పేట్ డివిజన్, వినాయక్ నగర్ రోడ్ లో హలో స్కూల్ కరస్పాండెంట్ ప్రసూన-బుచ్చయ్య గుప్తాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్కూల్ ను రవి కుమార్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీచర్స్ బృందం అత్యంత అనుభవిజ్ఞులై ఉండి పిల్లల పట్ల అంకితభావం కలిగిన వారై ఉండాలన్నారు. వారు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా, పిల్లలతో స్నేహంగా ఉంటూ, వారి సందేహాలను తీరుస్తూ వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ, ఆటపాటలతో కూడిన ఆహ్లాదకరమైన బోధనా అందించాలని సూచించారు. పిల్లలు నేర్చుకోవడం ఒక భారంగా కాకుండా ఒక ఆనందంగా పాఠాలు నేర్చుకుంటారని తెలుపుతూ స్కూల్ యాజమాన్యానికి ఫీజుల నియంత్రణ పద్ధతి పాటిస్తూ తల్లిదండ్రులపై భారం మోపకుండా ఒక నిర్దిష్టమైన ఫీజులను వసూలు చేయాలని రవి కుమార్ యాదవ్ ఈ సందర్భంగా నిర్వాహకులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబర్ కేశవ వీరమల్లు, సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, అధ్యక్షులు జితేందర్, లక్ష్మణ్, గణేష్, మహేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## డీసెల్టింగ్ పనులను ప్రారంభించిన బొంతు శ్రీదేవి



**నాచారం, మే 7 (నినాదం న్యూస్) :** చర్లపల్లి డివిజన్ లో డీసెల్టింగ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వర్షాకాలం ముందు జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో కాలనీలు, వీధులు వరద ముంపుకు గురికాకుండా కాలనీలలో ఆగకుండా ప్రజలు ఇక్కట్లకు గురికాకుండా నాలల క్లీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు. జమ్మిగడ్డ నుంచి నాగారం వరకు, డబుల్ బెడ్ రూమ్ చర్లపల్లి నుండి రాంపల్లి వరకు పూర్తిగా నాలాల డీసెల్టింగ్ పనులను చేపడుతున్నామని తెలిపారు.

## వ్యాపార వాణిజ్య సముదాయాలు ఆటంకం లేకుండా కొనసాగాలి

- అంబేద్కర్‌నగర్ ఆర్యవైశ్య సంఘం స్పష్టీకరణ



**జవహర్‌నగర్, మే 7 (నినాదం న్యూస్):** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని వ్యాపార వాణిజ్య సముదాయాలు ఎలాంటి ఆటంకం లేకుండా కొనసాగాలని అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం సభ్యులు తెలిపారు. బుధవారం అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి సందర్భంగా సంఘం సభ్యులతో కలిసి శ్రీ వాసవి మాత చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్య నిర్వాహ అధ్యక్షులు బల్లి శ్రీనివాస్ గుప్తా సంఘం అధ్యక్షులు నంగునూరు అశోక్ గుప్తా మాట్లాడుతూ దేశాన్ని పట్టిపీడిస్తున్న తీవ్రవాదాన్ని కూకటి వేళ్లతో పెకిలించాలని ప్రశాంతమైన వాతావరణంలో భారత్ ఒక ప్రత్యేక దేశంగా వెలుగొందాలని ఆకాంక్షించారు. భారతదేశం గొప్ప దేశమని మనమందరం భరతమాత ముద్దుబిడ్డలమని జ్ఞాన శీల ఏకత భారత్ ప్రత్యేకత అని భారత్ శాంతి కాముక దేశమని, తెలిపారు. దేశాన్ని పట్టిపీడిస్తున్న తీవ్రవాదాన్ని నిర్మూలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్లి శ్రీధర్ గుప్తా, పెద్ది మురళి, సతీష్ ,రాజేందర్, గంధ మల్లేశం ,సోమ రంగయ్య, గట్టు చందు, మురళీకృష్ణ , వెంకటేశం, రమేష్, వెంకటేష్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొని జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

## మల్లాపూర్‌లో మోగిన మాక్‌డ్రిల్ సైరన్





- అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తతపై అవగాహన కల్పించిన అధికారులు
- పరిశీలించిన కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్ మల్కాజిగిరి, మే07,(నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సైరన్ మొగ గాని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్ మండలంలోని మల్లాపూర్ గ్రామం మే ఫ్లవర్ గ్రాండ్ అపార్ట్మెంట్ల సముదాయంలో మార్క్ డ్రిల్ నిర్వహించడం జరిగింది అత్యవసర పరిస్థితులలో ఏ విధంగా అప్రమత్తంగా ఉండాలో మాకు డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు. పోలీసు ఫైర్ మెడికల్ హైడ్రా వివిధ శాఖల సంయుక్త సహకారంతో ఈ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ ఈ మాక్ డ్రిల్ ను పరిశీలించారు.

## ఆపరేషన్ సింధూర్‌పై సంబరాలు



**అల్వాల్, మే 7 (నినాదం న్యూస్):** భారత్ సైన్యం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్తావరాల పై దాడి చేసి ధ్వంసం చెయ్యటం పై మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ ఆధ్వర్యంలో సంబరాలు అంబరాన్ని అంటాయి.మోడీ కి చెప్పు అని ఉగ్రవాదులు అన్నారనిదానికి మోడీజీ సరైన సమాధానాన్ని ఇచ్చారని ఆయన అన్నారు.భారత్ తన సత్తా ఈరోజు ప్రపంచం వ్యాప్తంగా చాటిందని అన్నారు.ఈ కార్యక్రమం లో బక్క నాగరాజ్, సునీల్ యాదవ్, హరి, వేణుగోపాల్ యాదవ్ సాయి,రమేష్ శంకర్, ప్రేమ్, నర్సింహా మరియు ప్రజలు పాల్గొన్నారు.

## భాజపా పార్టీ మండలాధ్యక్షుడుగా శ్రావణ్ గౌడ్



**కొడంగల్,మే, 07 (నినాదం న్యూస్):** బొంరాస్ పేట్ మండల భాజపా పార్టీ అధ్యక్షుడు గా శ్రావణ్ గౌడ్ నియామకం అయినట్లు తాను తెలిపారు.తనకు మండల అధ్యక్షుడు గా నియామకానికి సహకరించిన పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు ఇచ్చిన బాధ్యత ను పరిపూర్ణత తో నిర్వహిస్తానని, పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తానని,కార్యకర్తలకు ఎప్పటికీ అందుబాటులో ఉంటానని చెప్పారు.

## ఈతకు వెళ్ళి బాలిక మృతి



**కొడంగల్, మే 07 (నినాదం న్యూస్):** ఈతకు వెళ్ళిన బాలిక అనంతలోకాలకు వెళ్ళిన ఘటన కొడంగల్ సమీపంలోని రేగడిమైలారంలో చోటుచేసుకుంది. రేగడిమైలారం గ్రామానికి చెందిన బలిజె ప్రవీణ్ కు ముగ్గురు సంతానం. అందులో మొదటి సంతానం అయిన భవ్యశ్రీ (11) కొడంగల్ లోని శ్రీవిద్య టెక్నో స్కూల్ లో మూడో తరగతి చదువుతుండేది. వేసవి సెలవులు కావడంతో ఇంటిదగ్గరే ఉండడంతో తోటి మిత్రులతో పాటు భవ్యశ్రీ ఊరి చివరన గల పటేల్ చెరువు లో ఈతకు వెళ్ళింది. ఈతకు వెళ్ళిన బాలిక నీటిలో మునిగిపోవడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. హుటాహుటిన వెళ్ళిన కుటుంబ సభ్యులు భవ్యశ్రీ ని బయటకు తీసి చూసేసరికి ప్రాణాలు కోల్పోయింది. అపురూపంగా పెంచుకున్న మొదటి సంతానం ఆడుతూ పాడుతూ బుజ్జి బుజ్జి మాటలతో తల్లిదండ్రులను సంతోష పెట్టే భవ్యశ్రీ ప్రాణాలు కోల్పోవడంతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు.ఈఘటన గ్రామ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది.

## వాసవి కన్యకా పరమేశ్వరి ఆశీస్సులతో..

# ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి

- మేడ్చల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్య నిర్వాహక అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్

**జవహర్‌నగర్, మే 7( నినాదం న్యూస్):** వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని మహిళల ఆత్మ గౌరవాన్ని చాటిన కలియుగ పార్వతి దేవిగా వాసవి అమ్మవారు నిలుస్తారని మేడ్చల్ జిల్లా ఆర్య వైశ్య మహాసభ కార్య నిర్వాహ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్ గుప్తా అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నంగునూరు అశోక్ గుప్త ఆధ్వర్యంలో బుధవారం వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ అహింస ఆత్మగౌరవం శాంతికి ప్రతిరూపాలుగా వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారని దేశాన్ని పట్టిపీడిస్తున్న తీవ్రవాదాన్ని నిర్మూలించి దేశ ప్రజలకు స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించాలని అన్నారు. అనంతరం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు.

ఈ కార్యక్రమంలో బల్లి శ్రీధర్ గుప్తా, మురళి, సతీష్ ,రాజేందర్, మల్లేశం, వెంకటేష్, రమేష్, చందు, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాలను ప్రతీఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి





- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్, మే 7 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ 132 జీడిమెట్ల డివిజన్ అయోధ్య నగర్‌లోని కమ్యూనిటీ హాల్‌లో "గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, బైబిల్ ఫౌండేషన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించి, మందులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్యశిబిరాలు ఎంతగానో ఉపయో గపడుతాయని, ఈ వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగ పరుచుకోవాలని సూచించారు. మానవ సేవే పరమావధిగా ముందుకు సాగుతున్న గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్‌కు, పేదలు అధికంగా నివసించే అయోధ్య నగర్ వంటి ప్రాంతాల్లో ఇలాంటి వైద్య శిబిరాలు ఏర్పాటుచేసిన బైబిల్ మిషన్ కు నా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బైబిల్ మిషన్ పాస్టర్ చిట్టి బాబు, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, జిహెచ్ఎంసి డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, నదీమ్ రాయ్, ఎల్లా గౌడ్, విజయ్ హరీష్, శ్రీకాంత్, గుబ్బల లక్ష్మీనారాయణ, పందిరి యాదగిరి, అయోధ్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యేసు, ఉపాధ్యక్షులు ఉమేష్ సింగ్, కోశాధికారి సత్యనారాయణ, సభ్యులు బాల్ రాజ్ గౌడ్, సోమనర్సయ్య, మహిళా నాయకురాలు నర్మదా, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక నాలుగు నల్ల చట్టాలను రద్దు చేయాలి

- మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి
- జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో సమ్మె నోటీసుల పంపిణీ
- సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకాని లక్ష్మణ్



**కుత్బుల్లాపూర్, మే 7 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను చేపట్టనున్నట్లు ఆ సమ్మెను విజయవంతం చేయుటకు అన్ని వర్గాల కార్మికులు కదలి రావాలని సిఐటియు కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలకని లక్ష్మణ్ తెలిపారు. సమ్మె నోటీసులను జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలోని కంపెనీలలో సిఐటియు నేతలతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ బిజెపి ప్రభుత్వం కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అమలుపరుస్తూ కార్పోరేట్ శక్తులకు అనుకూల విధానాలను అమలుపరచడం అమానుష పేర్కొన్నారు. కార్పోరేట్ శక్తులకు బడా బాబులకు అనుకూల విధానాలను అమలు పరుస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ దేశంలో ఉన్న మెజార్టీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 20వ తారీకు జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఆయన సమ్మె నోటీసులు యాజమాన్యాలకు అందజేశారు. దేశవ్యాప్త సమ్మెకు యాజమాన్యాలు కూడా పూర్తి మద్దతు తెలుపాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 78 సంవత్సరాల తర్వాత కూడా రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను నేడు బిజెపి ప్రభుత్వం ఉన్న చట్టాలను రద్దుచేసి యజమానులకు, కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్లను అమలులోకి తెస్తున్నారని వాపోయారు. 12 నుంచి 16 గంటల పనిని చట్టబద్ధత చేసి, సామాజిక భద్రతా పథకాలకు నిధులు తగ్గిస్తున్నారని కార్మిక సంఘాల రిజిస్ట్రేషన్ ను కఠిన తరం చేసి కార్మిక సంఘాలను రద్దు చేసేందుకు కుట్ర జరుగుతుందన్నారు. సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తూ సమ్మె చేయలేని పరిస్థితులను ఈ కోడ్ల ద్వారా తీసుకువచ్చి కార్మికులను తిరిగి బానిసత్వంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు నల్ల చట్టాలను తిప్పి కొట్టి కార్మిక చట్టాలను కార్మిక హక్కులను కాపాడుకునేందుకు ఈనెల 20వ తారీకు జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు పసుల అంజయ్య, మండల నాయకులు కృష్ణ, సంతోష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## టిపిసిసి లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్‌టిఐ కన్వీనర్‌గా చంద్రశేఖర్ గుప్త



**మహేశ్వరం, మే 7 (నినాదం న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ హ్యూమన్ రైట్స్ అండ్ ఆర్ టి ఐ కన్వీనర్ గా ఖమ్మం బార్ అసోసియేషన్ కు చెందిన కోన చంద్రశేఖర్ గుప్తా నియమితులయ్యారు. ఈ మేరకు లీగల్ సెల్ రాష్ట్ర చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. కోన చంద్రశేఖర్ గుప్తా గతంలో ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురామరెడ్డి, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు స్వామి రమేష్ కుమార్, దండా సుధాకర్, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ సింగం జనార్ధన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉపాధిహామీ కూలీలకు 200 పనిదినాలు కల్పించాలి

- సిపిఐ నాయకులు



**కొడంగల్,మే 07 (నినాదం న్యూస్):** ఉపాధి హామీ కూలీలకు 200 పనిదినాలు కల్పించి, రోజుకు 700 రూపాయల చొప్పున కూలీడబ్బులు ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. మేడే ఉత్సవాలను పురస్కరించుకుని దౌల్తాబాద్ మండలంలోని నీటూరు గ్రామంలో జెండా ఆవిష్కరణ అనంతరం వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తుందని మండిపడ్డారు. ఈనెల 20న జాతీయ స్థాయిలో జరిగే ధర్నా కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని కార్మికులు అధిక సంఖ్యలో తరలిరావాలనీ పిలుపునిచ్చారు. గ్రామాల్లో మహిళలపై ఇంకా వివక్ష జరుగుతూనే ఉందని ఇది సరికాదని అన్నారు. మహిళా కూలీలకు పురుషులతో సమానంగా కూలీడబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు మాజీ సర్పంచ్ సున్నపు వెంకటప్ప,కొడంగల్ నియోజకవర్గ కార్యదర్శి ఎండి మహమూద్, మండల కార్యదర్శి మూతుల రాజు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రహీం, మహిళా నాయకురాలు అనంతమ్మ, మల్లప్ప, సురేష్ గౌడ్, ఎండి రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగా స్వాగత తోరణాలు




**అల్వాల్, మే 7 (నినాదం న్యూస్):** మిస్ వరల్డ్ పోటీల్లో భాగంగాఅల్వాల్ సర్కిల్ లో మిస్ వరల్డ్ పోటీలో భాగంగా పలు ప్రధాన కూడల వద్ద తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల ప్రకారంగా మామిడి. అరటి.ఆకులు పూలతో స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. ఓల్డ్ అల్వాల్ చౌరస్తా, సుభాష్ నగర్, కౌకూర్, తుర్కపల్లి. చౌరస్తాలో జిహెచ్ఎంసి సిబ్బంది ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, సిబ్బంది వెంకటేష్, చిత్తారి, పాల్గొన్నారు.

## హనుమాన్ జయంతికి ఆలయం ముస్తాబు



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు కేశవాపూర్ లో గల భక్తాంజనేయ స్వామి ఆలయానికి రంగులు వేసి హనుమాన్ జయంతి కి సర్వం సిద్ధం చేసినట్లు కాంగ్రెస్ నాయకుడు పాతకాల ప్రవీణ్ తెలిపారు. రాబోయే హనుమాన్ జయంతి నీ పురస్కరించుకొని కేశవాపురం గ్రామంలోని భక్తాంజనేయ స్వామి ఆలయాన్ని శుభ్రపరచి చందనంతో ఆలయానికి రంగులు వేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. హనుమాన్ మాల వేసుకున్న భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయాన్ని ముస్తాబు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని భక్తులు గ్రామస్తులు వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 15వ వార్డు అధ్యక్షుడు సురేష్ నాయకులు రమేష్ రాకేష్ రాజకుమార్ సంతోష్ నవీన్ సునీల్ ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన దినోత్సవం

**-ప్రత్యేక పూజలు నిర్వహించిన విశ్వబ్రాహ్మణులు**

**-త్వరలోనే వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన**



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
జమ్మికుంట పట్టణంలో బుధవారం విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి 332వ ఆరాధన గురుపూజ మహోత్సవాన్ని విశ్వబ్రాహ్మణులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో పట్టణానికి చెందిన విశ్వబ్రాహ్మణులు వీరబ్రహ్మేంద్ర స్వామి 332 వ ఆరాధన మహోత్సవం కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాల సమీపంలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణ పూజారి బెజ్జంకి కరుణాకర శాస్త్రి ఆధ్వర్యంలో హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు భారీ ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పూజారి బెజ్జంకి కరుణాకర్ శాస్త్రి మాట్లాడుతూ దేవాలయంలో పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవాన్ని అతి తొందరలోనే విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చేపడతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతేకాకుండా బుధవారం సాయంత్రం పట్టణంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి శోభాయాత్ర నిర్వహించనున్నట్లు ఈ శోభాయాత్రకు జమ్మికుంట మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణులందరూ కూడా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## శిశుగృహ ఆడ శిశువు దత్తత

**-సిసిఐ నుండి బాలుని దత్తత**

**-కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):**
మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న 5 నెలల ఆడ శిశువును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతులమీదుగా హైదరాబాద్ పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. చైల్డ్ కేర్ ఇనిస్టిట్యూట్లో పెరుగుతున్న 13 సంవత్సరాల బాబును కరీంనగర్ కు చెందిన పిల్లలు లేని దంపతులకు దత్తత ఇచ్చారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. రక్త సంబంధీకుల నుండి కూడా చట్టబద్ధమైన దత్తత తప్పనిసరి అన్నారు. ఇందుకు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం భగత్ నగర్ కరీంనగర్ లో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, డిసిపిఓ పర్వీన్, పిఓ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్విని, సీసీఐ నిర్వాహకురాలు సిరిల్, సోషల్ వర్కర్ రాజేష్ పాల్గొన్నారు.

## పిడి లక్ష్మీరాజంను సన్మానించిన విశ్రాంత అధ్యాపకులు

**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):**



ప్రపంచ అథ్లెటిక్స్ దినం సందర్భంగా కరీంనగర్ శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ కళాశాల విశ్రాంత ఫిజికల్ డైరెక్టర్ కె లక్ష్మీరాజంను అదే కళాశాల విశ్రాంత ఆచార్యులు ఘనంగా సన్మానించి, నాలుగు దశాబ్దాల ఉద్యోగ జీవితంలో ఆయన క్రీడాకారులను తయారు చేయడంలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. లక్ష్మీరాజం నేతృత్వంలో వేల మంది కళాశాల యువత వివిధ క్రీడల్లో మెలకువలు పొంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో రాణించారని, వారందరికీ వివిధ ప్రభుత్వ శాఖల్లో క్రీడా కోటాలో ఉద్యోగాలు పొందారని గుర్తు చేశారు. విశ్రాంత ప్రిన్సిపల్స్ డా కె మురళి, డా బుర్ర మధుసూదన్ రెడ్డి, సీనియర్ విశ్రాంత అధ్యాపకులు ఏ ఆనందరావు, బండి చంద్రశేఖర్లతో పాటు విశ్రాంత ఉద్యోగులు, క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కె లక్ష్మీరాజం మాట్లాడుతూ, తన విధులను తాను నిర్వహించానని, ఈ సన్మానం ఏర్పాటు చేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

## అపర భద్రాద్రిలో బిజెపి నేతల ప్రత్యేక పూజలు

**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**



కాశ్మీర్ పహల్గామ్ లో జరిగిన పాక్ ఉగ్రవాద దాడులతో అమాయక భారత ప్రజలను చంపిన పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను మంగళవారం రాత్రి ఆపరేషన్ సింధూర్ పేరుతో ధ్వంసం చేసిన భారతదేశ ఆర్మీ సైన్యానికి, దేశ ప్రజలకు ఏలాంటి నష్టం వాటిల్లకుండా ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈసందర్భంగా జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్రవాద దాడి తర్వాత మోడీ పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను గుర్తించి వాటిని నిర్మూలించడానికి భారత త్రివిధ దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు, నిన్న రాత్రి ఆపరేషన్ సింధూర్ పేరుతో పాకిస్థాన్ లోని 9 ఉగ్రవాద సంస్థల కార్యాలయాలను నేలమట్టం చేశారని, ఇప్పుడు నరేంద్ర మోడీ ప్రభుత్వం గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా అన్ని అస్త్రాలు ప్రయోగిస్తూ పాకిస్థాన్ దేశాన్ని అష్ట దిగ్బంధం చేశారని ఇప్పటికైనా పాక్ తన తీరు మార్చుకొని ఉగ్రవాద సంస్థలను నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.

# మున్సిపల్ కమిషనర్‌కు యూత్ కాంగ్రెస్ నాయకుల సన్మానం

- **మున్సిపల్ కమిషనర్ కు యూత్ కాంగ్రెస్ నాయకుల సన్మానం**



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మున్సిపాలిటీ ఆస్తి పన్నుల వసూళ్లలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుకు గాను అందుకు కృషి చేసిన జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి అయాజ్ ను యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శులు పింగళి చైతన్య రమేష్, దొడ్డి సంధ్య నవీన్ లు బుధవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సత్కరించి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి పింగిలి చైతన్య రమేష్ మాట్లాడుతూ ఆస్తి పన్నుల వసూళ్ల విషయంలో తెలంగాణ రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచినందుగాను తెలంగాణ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ శ్రీదేవి మూడు కోట్ల నిధులను జమ్మికుంట మున్సిపాలిటీకి మంజూరు చేసినందుకు జమ్మికుంట ప్రాంతానికి చెందిన యువతి యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న నేపథ్యంలో నిరుద్యోగులకు జమ్మికుంట గ్రంథాలయంలో సరైన వసతులు లేక కరీంనగర్ హన్మకొండ వరంగల్ హైదరాబాద్ వెళ్లి చదువుకోవాల్సి వస్తుందనీ అన్నారు. దీనివల్ల నిరుద్యోగుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడడమే కాకుండా చదివించే స్తోమత లేక నిరుద్యోగులుగా మిగిలిపోతున్నామనే మానసిక ఇబ్బంది నుండి తల్లిదండ్రులకు ఆర్థిక భారాన్ని కలిగిస్తున్నామని ఆవేదనను దృష్టిలో ఉంచుకొని కుంగిపోతున్నారనీ తెలిపారు. నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చగల మన జమ్మికుంట గ్రంథాలయంలో 15 లక్షల విలువ గల పుస్తకాలతో పాటు త్రాగునీటి వసతి కుర్చీలు బాత్రూంలు సమకూర్చాలని అలాగే జమ్మికుంట పట్టణ జనాభా పెరుగుదల దృష్ట్యా మంచినీటి ఎద్దడి ఒక లక్ష యాభై వేల లీటర్ల సౌకర్యం గల మంచినీళ్ల ట్యాంకును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మహమ్మద్ సజ్జత్ అలీ, అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు గోస్కుల నాగమణి, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శులు గొడుగు మానస, రోమాల రాజకుమార్, పాతకాల రమేష్,మండల అధ్యక్షుడు బొడిగె శ్రీకాంత్, ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, మహేష్, కార్యదర్శులు రవి, అజయ్, 15వ వార్డు అధ్యక్షులు మైస సురేష్, 22వ వార్డ్ అధ్యక్షులు మలుగూరి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్‌తో దీటుగా బదులిచ్చిన ఇండియన్ ఆర్మీ

- **ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణం**
- **బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్**



**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):**
పహల్గాం లో ఉగ్రవాదులు చేసిన దాడితో భారతీయుల రక్తం మరిగిందని , భారతీయ మహిళల నుదుట సింధూరాన్ని తొలగించిన ఉగ్రవాదులకు "ఆపరేషన్ సింధూర్ తో ఇండియన్ ఆర్మీ దీటుగా బదులిచ్చిందని , ఉగ్రముకల పీచమని చేల భారత ఆర్మీ మెరుపు దాడులు చేయడాన్ని స్వాగతిస్తు న్నామని , ఆపరేషన్ సింధూర్ దేశానికే గర్వకారణమని , ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో పెకిలించాలని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆపరేషన్ సింధూర్ పేరిట భారత్ ఆర్మీ చేపట్టిన మెరుపు దాడుల్లో విజయం సాధించిన నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో గల శ్రీ ప్రసన్న ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు , ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, పహల్గామ్ దాడి జరిగిన 15 రోజుల తర్వాత భారతదేశం ప్రతీకారం తీర్చుకుందన్నారు. అర్ధరాత్రి 1.28 భారత్ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ఆపరేషన్ పాకిస్తాన్ , 0 ఆక్రమిత జమ్మూ కాశ్మీర్లోని 9 ఉగ్రవాద స్థావరాల ధ్వంసమే జరిగిందని తెలిపారు. బవహవల్ పూర్ లోని మసూద్ అజర్ స్థావరం సహా 9 ఉగ్రవాదుల స్థావరాలపై భారత దళాలు క్షిపని దాడులు చేశాయని , ఈ దాడిలో లష్కరే తోయిబా, జై ఏ మహమ్మద్ , హిజ్ బుల్ ముజాహిద్దీన్ వంటి భారత వ్యతిరేక ఉగ్రవాద సంస్థల స్థావరాలన్నీ ధ్వంసం అయ్యాయని , 100 మంది ఉగ్రవాదులు హతమయ్యారని తెలిపారు. విజయవంతంగా సాగిన ఆపరేషన్ సింధ్ తో దేశ సత్తా ఏంటో ముష్కరులకు, పాకిస్తాన్ కు, ప్రపంచానికి తెలిసి వచ్చింద న్నారు. ఉగ్రవాదాన్ని రూపుమాపే విధంగా ఉగ్ర సంస్థల ప్రధాన కార్యాలయాలను లక్ష్యంగా చేసుకుని భారత సైనికులు చేపట్టిన ఆపరేషన్ సింధూర్ ముష్కరులకు , ఉగ్రవాద ప్రేరేపిత పాకిస్తాన్ కు గుణపాఠం లాంటిదని తెలిపారు. మోడీ ప్రభుత్వం , త్రివిధ దళాలు తీసుకున్న చర్యతో యావత్ దేశం, ప్రపంచంలోని అనేక మెజార్టీ దేశాలు మద్దతుగా నిలిచాయని తెలిపారు. ఆపరేషన్ సింధ్ పరిపూర్ణంగా విజయం సాధిస్తుందన్నారు. దేశ సత్తా చాటి చెప్పిన త్రివిధ దళాలకు , ప్రధానమంత్రి మోదీ నాయకత్వానికి బిజెపి జిల్లా శాఖ పక్షాన సెల్యూట్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మీడియా కన్వీనర్ కటక%శీ% లోకేష్, కార్పొరేటర్లు కొలగాని శ్రీనివాస్, బిజెపి నార్త్ జోన్ ప్రెసిడెంట్ పాదం శివరాజ్ ఈస్ట్ జోన్ ప్రెసిడెంట్ అవదుర్తి శ్రీనివాస్, చిట్టిబాబు, మాసం గణేష్, రాము బత్తిని మహేష్ గౌడ్, పైడి ప్రసాద్ , ఆవునూరు భరత్, కొలిపాక అరవింద్, గడ్డం సందీప్,నిఖిల్, మధు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల పట్ల సీఎం వ్యాఖ్యలు సముచితం కాదు



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
ఉద్యోగుల వల్లనే రాష్ట్రం అప్పులపాలవుతందనే విధంగా , ఉద్యోగస్తులు ఏవేవో గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నారనే విధంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాట్లాడడం శోచనీయమని కరీంనగర్ జిల్లా డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు ఆవాల నరహరి ప్రధాన కార్యదర్శి రాంమోహన్‌లు ఒక సంయుక్త ప్రకటనలో ఖండించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఉద్యోగులుగా కొత్త కొత్త కోరికలు ఏమీ కోరడం లేదని ఉద్యోగులకు న్యాయంగా రావాల్సిన పెండింగ్ డీఏలను రెండు సంవత్సరాలుగా రావాల్సిన పీఆర్సీ లను మాత్రమే అడుగుతున్నామని , అలాగే మేము దాచుకున్న జీపీఎఫ్ , జీఎల్ఐసీ డబ్బులను సంవత్సరాలుగా పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే ఇవ్వమని అడుగుతున్నామని అన్నారు. ఇవి కూడా ఎన్నికల మానిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ పొందుపరిచిందనే విషయాన్ని గుర్తు చేశారు. ఎన్నికల ముందు ఒక్కమాట ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరొక మాట మాట్లాడడం సముచితం కాదని అన్నారు . ప్రజల్లో ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల ద్వేషాన్ని రగిల్చి , ప్రజలకు ఉద్యోగులకు మధ్య విభేదాలు సృష్టించే విధంగా మాట్లాడడం సరికాదన్నారు. ఉద్యోగ , ఉపాధ్యాయులవల్ల రాష్ట్రం ఎప్పుడూ అప్పుల పాలు కాదని , దివాలా తీయదని పాలకుల అనాలోచిత నిర్ణయాల వలన , అసమంజస పథకాల వల్ల మాత్రమే అప్పులపాలవతుందనే విషయాన్ని గమనించాలని అన్నారు. ప్రజలకు మేలు కలిగే ఎలాంటి పథకాలకైనా ఉద్యోగులు వ్యతిరేకం కాదని కానీ అవి న్యాయబద్ధంగా సరైన , అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే అందేలా ప్రభుత్వం చూడాలని అన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల అనుచితంగా మాట్లాడిన మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా పెండింగ్ లో ఉన్న డీఏ బకాయిలు, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు , రిటైర్మెంట్ ఐన ఉద్యోగులకు రావాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ , జీపీఎస్ పార్టు ఫైనల్ బిల్లులు వెంటనే మంజూరు చేసి పీఆర్సీ నివేదికను తెప్పించుకుని అమలు చేయాలని లేనిపక్షంలో ఉద్యమాలు తప్పవన్నారు.

## ప్రతీకారం ఎలా ఉంటుందో చూపించిన భారత సైన్యం



**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):**
కాశ్మీర్ లోని పహల్గామ్ లో హిందువుల పై పాక్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన మారణ హోమంకు ప్రతీకారంగా నిన్న అర్ధరాత్రి 1:44 నిమిషాలకు భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో 9 ఉగ్రవాద శిబిరాలను, స్థావరాల పై మెరుపు దాడి చేసి మట్టుబెట్టడంతో పాటు టెర్రరిస్టులను హతమార్చి హిందు ఆడబిడ్డల నుదుట సింధూరాన్ని తుడిచిన దానికి ప్రతీకారం తీర్చుకోవడంతో పాటు ఆడబిడ్డల కసి నెరవేరినట్టయిందని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. హిందు ఆడబిడ్డల కళ్లముందే తమ భర్తలను, తండ్రులను అతి కిరాతకంగా చంపి ఆడబిడ్డల నుదుట కుంకుమ తుడిచేసిన టెర్రరిస్టులను, వారి స్థావరాలను మట్టుబెట్టడానికి ఆపరేషన్ సింధూర్ ను భారత సైన్యం చేపట్టి ప్రతీకారం తీర్చుకోవడాన్ని యావత్ దేశం గర్విస్తోందని బేతి మహేందర్ రెడ్డి కొనియాడారు. కొంతమంది సెక్యూలర్ ముసుగులో ఉండి దేశానికి వ్యతిరేకంగా, మోదీ సర్కార్ కు వ్యతిరేకంగా తప్పుడు వార్తలను చూపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మీడియా, యూట్యూబ్ ఛానళ్ల వారికి ఇది చెంపదెబ్బ లాంటిదని, అలాగే ఎలక్ట్రానిక్ మీడియా డిబేట్స్ లలో కాంట్రవర్సీ స్టేట్మెంట్స్ ఇచ్చే పార్టీల నాయకులకు కూడా ఆపరేషన్ సింధూర్ ఒక చెంపదెబ్బ లాంటిదని మహేందర్ రెడ్డి ఘాటుగా ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని భారత్ సర్కార్ పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులను ఏ విధంగా మట్టుబెట్టాలో గతంలో సర్జికల్ స్ట్రైక్ ద్వారా, నేడు ఆపరేషన్ సింధూర్ ద్వారా ప్రతీకారం ఎలా తీర్చుకోవాలో ప్రపంచానికి భారత్ చాటి చెప్పిందని, అలాగే 9 ఉగ్రవాద శిబిరాలు అనగా స్థావరాల పై దాడి చేసి వందల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టితే పాకిస్థాన్ కు వచ్చిన నొప్పి ఏమిటోనని, ప్రతీకారం తీర్చుకుంటామని ఏకంగా పాకిస్థాన్ ప్రభుత్వమే స్టేట్మెంట్ ఇవ్వడాన్ని ఉగ్రవాద దేశంగా తమకు తామే ఒప్పుకున్న విషయాన్ని చైనాతో పాటు పాకిస్థాన్ కు మద్దతు తెలిపే దేశాలు పాకిస్థాన్ నిజస్వరూపాన్ని తెలుసుకోవాలని, ఈ ఆపరేషన్ సింధూర్ తో ఆగకుండా భవిష్యత్ లో ప్రపంచ పటంలో పాకిస్థాన్ అనే దేశమే లేకుండా చేయడమే లక్ష్యా%శీ%గా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ ప్రభుత్వం అడుగులు వేస్తున్నదని బీజేపీ రాష్ట్ర నాయకులు బేతి మహేందర్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.

## భాగ్యరెడ్డి వర్మ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



**కరీంనగర్, మే 7(నినాదం న్యూస్):**
మే 22 న కరీంనగర్ మాత శిశు చౌరస్తాలో నిర్వహించే శ్రీ మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ 137 వ జయంతి వేడుకలను ప్రభుత్వపరంగా ఘనంగా నిర్వహించాలని మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు అధికారులకు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, సోషల్ వెల్ఫేర్ డిడి పి పవన్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మహాత్మా జ్యోతిబాపూలే జయంతి కార్యక్రమాలు నిర్వహించినట్టు డా. మ్యాదరి భాగ్యరెడ్డి వర్మ జయంతిని కూడా అధికారికంగా ఘనంగా నిర్వహించాలని ప్రజా ప్రతినిధులను అధికారులు కలిసి విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రాలను ఇవ్వడం జరిగినది.. ఈ కార్యక్రమంలో మాల సంఘాల జేఏసీ చైర్మన్ బొగ్గుల మల్లేశం జాతీయ మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య మాల సంఘ నాయకులు దండి రవీందర్, మద్దెల రాజేందర్, జంజుపల్లి వివేక్ మహేష్ పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య

**-ప్రేమించిన యువతి మోసం చేసిందని సెల్ఫీ వీడియో**



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్) :**
ప్రేమించిన యువతి మోసం చేసి తనను కాదని వేరే వ్యక్తిని వివాహం చేసుకుందని తీవ్ర మనస్తాపం చెందిన ఓ యువకుడు సెల్ఫీ వీడియో తీసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జమ్మికుంటలో చోటుచేసుకుంది. కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలోని లక్ష్మణ పల్లి గ్రామానికి చెందిన దార ఎల్లేష్(24) అనే యువకుడు హైదరాబాదులోని ఓ యువతితో గత ఏడు సంవత్సరాల నుండి ప్రేమ వ్యవహారం నడిపాడు. తనతో సహజీవనం చేసిన అమ్మాయి తనను కాదని వేరే అబ్బాయిని పెళ్లి చేసుకోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన ఆ యువకుడు తన మరణానంతరం ఆ యువతని అక్కడికి తీసుకుని వచ్చి వారిపై చర్యలు తీసుకోవాలని సెల్ఫీ వీడియో తీసి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ తిరుపతి తెలిపారు.

## అభాగ్యులకు అండగా ఆలయ ఫౌండేషన్



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామానికి చెందిన మ్యాక మల్ల మొగిలి అనే కార్మికునికి ప్రమాదవశాత్తు తన కుడికాలు కోల్పోయి ఆలయఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ను సంప్రదించగా ఆలయఫౌండేషన్ మార్గదర్శకులు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి చొరవతో బాధితునికి భగవాన్ మహావీర్ ట్రస్ట్ హైదరాబాద్ వారి సౌజన్యంతో జైపూర్ కృత్రిమ కాలును అమర్చారు. బాధితుడు మ్యాకమల్ల మొగిలి అతని కుటుంబ సభ్యులు ఆలయ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి కి జీవిత కాలం రుణపడి ఉంటామని మాకు ఆయన చేసిన మేలు జీవితాంతం మర్చిపో మని అన్నారు. ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు.

## ఘనంగా ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం

**-సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు బండ శ్రీనివాస్‌కు ఘన సన్మానం**



**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
ప్రపంచ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని జమ్మికుంట లోని గాంధీ చౌరస్తా లో సీనియర్ క్రీడాకారులు కేక్ కటింగ్ చేసి ఘనంగా ప్రపంచ క్రీడా దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధిగా సీనియర్ జాతీయ హాకీ క్రీడాకారులు మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గత నాలుగు ప్రశాబ్దాలుగా జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతాలలో ఉన్న క్రీడాకారులు రాష్ట్ర జాతీయ అంతర్జాతీయ పోటీలలో పాల్గొని ఎన్నో పతకాలు సాధించిన ఘనత ఉందన్నారు. క్రీడాల పట్ల ఆసక్తి ఉన్నవారికి ఎల్లవేళలా మా సహాయ సాకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం జాతీయ క్రీడాలరులు బండ శ్రీనివాస్, రామ్ రాజా బాబు, అంబాల ప్రభాకర్ (ప్రభు) లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రామ్ శ్రీనివాస్, డి కె స్వామి, కుమార్, ఎగిత అశోక్, గండికోట సమ్మయ్య, రామ్ శ్రీనివాస్, తిరుపతి శ్రీనివాస్, కొలుగూరి సురేష్ ,నరేష్, శ్యామ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదలైన అడ్మిషన్లు


**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్):**
జమ్మికుంట లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభ మైయ్యాయని, ఇంటర్ పూర్తి చేసిన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ అండ్ పీ జీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి రమేష్ పిలుపుని చ్చారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో బుధవారం అధ్యాప కులు ఐదు బృందాలుగా ఏర్పడి ఇల్లందకుంట, జమ్మికుంట వీణవంక, హుజురాబాద్ మండలాలలోని పలు గ్రామాలలో నూతన విద్యా సంవత్సరం 2025-26 లో అడ్మిషన్ల కోసం ప్రచారం చేశారు. గ్రామాలలో ఇంటింటా తిరుగుతూ కర్ర పత్రాలను పంపిణి చేశారు. విద్యార్థులతో మాట్లాడి తమ కళాశాలలో చేరాలని కోరారు. కళాశాలలోని వస తుల గురించి వివరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభమైనవని తెలిపారు. విద్యార్థిని, విద్యార్థులకు వేర్వేరు హాస్టల్ వసతి ఉందన్నారు.



# హిమోగ్లోబిన్ తక్కువగా ఉందా..?

**హిమోగ్లోబిన్ తగ్గితే..**

**బాడీలో హిమోగ్లోబిన్ స్థాయిలు తగ్గితే రక్తహీనత ఏర్పడుతుంది. దీంతో నీరసం, బలహీనమవ్వడం, ఇతర సమస్యలకి కారణమవుతుంది. ఇలాంటప్పుడు హిమోగ్లోబిన్ స్థాయిలు పెరిగేందుకు డాక్టర్‌ని సంప్రదించడం చాలా ముఖ్యం. మీ ఆహారంలో ఐరన్ రిచ్ పుడ్స్ తీసుకుంటే మీ హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు.**



**మన శరీరంలో హిమోగ్లోబిన్ ఎర్ర రక్త కణాల్లో ఉంటుంది. ఇది ఒక ప్రోటీన్. ఐరన్ సహాయంతో హిమోగ్లోబిన్ ఊపిరి తిత్తుల్లో ఉండే ఆక్సిజన్‌ను గ్రహించి శరీర భాగాలకు చేరవేస్తుంది. మళ్లీ శరీర భాగాల్లో ఉండే కార్బన్ డయాక్సైడ్‌ను తీసుకుని ఊపిరితిత్తు లకు చేరవేస్తుంది. అంతేకాకుండా రక్తంలో ఉండే పోషకాలను కూడా కణాలకు అందిస్తుంది. ఇలా హిమోగ్లోబిన్ మన శరీరంలో విధులను నిర్వహిస్తుంది. అయితే శరీరంలో తగినంత ఐరన్ లేకపోతే హిమోగ్లోబిన్ ఉత్పత్తి కాదు. దీంతో శరీర భాగాలకు ఆక్సిజన్ సరిగ్గా లభించదు. ఫలితంగా శ్వాస తీసుకోవడం కష్టంగా మారుతుంది. అలాగే రక్తహీనత సమస్య కూడా వస్తుంది. కనుక శరీరంలో హిమోగ్లోబిన్ తగిన మోతాదులో ఉండేలా చూసుకోవాలి. అయితే పలు రకాల ఆహారాలను తినడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు.**



**యాపిల్, దానిమ్మ పండ్లు..**

యాపిల్ పండ్లలో విటమిన్ సి, ఐరన్ అధికంగా ఉంటాయి. అందుకని రోజుకు ఒక యాపిల్ ను తింటే కావల్సినంత ఐరన్ లభిస్తుంది. మన శరీరం ఈ ఐరన్‌ను శోషించుకుంటుంది. దీంతో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. అలాగే దానిమ్మ పండ్లనుకూడా తినవచ్చు. ఈ పండ్లలోనూ ఐరన్, విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఎర్ర రక్త కణాల ఉత్పత్తిని పెంచుతాయి. దీంతో హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. అరటి పండ్లలోనూ ఐరన్ ఎక్కువగానే ఉంటుంది. అలాగే ఈ పండ్లలో విటమిన్ బి6 ఎక్కువగా ఉంటుంది. ఇవి హిమోగ్లోబిన్ తయారీకి దోహదం చేస్తాయి. దీని వల్ల శరీరంలో హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి.

**నారింజ పండ్లు..**

నారింజ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారాల్లో ఉండే ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీంతో హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది. జామ పండ్లలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఐరన్ కూడా వీటి ద్వారా సమృద్ధిగానే లభిస్తుంది. ఇవి ఎర్ర రక్త కణాల తయారీకి దోహదం చేస్తాయి. దీని వల్ల హిమోగ్లోబిన్ లెవల్స్ పెరుగుతాయి. స్ట్రాబెర్రీలలో విటమిన్ సి, ఐరన్



అధికంగా ఉంటాయి. వీటిని తింటే శరీరం ఐరన్‌ను ఎక్కువగా శోషించుకుంటుంది. ఇది హిమోగ్లోబిన్ తయారీకి ఉపయోగపడుతుంది.

**పుచ్చకాయలు..**

పుచ్చకాయలను తినడం వల్ల శరీరంలోని వేడి తగ్గడమే కాదు, ఇంకా అనేక ప్రయోజనాలు కలుగుతాయి. పుచ్చకాయల్లో నీటి శాతం అధికంగా ఉంటుంది. అలాగే ఐరన్, విటమిన్ సి కూడా ఎక్కువగానే ఉంటాయి. పుచ్చకాయలను రోజువారి ఆహారంలో భాగం చేసుకుంటే హిమోగ్లోబిన్ ఉత్పత్తిని పెంచవచ్చు. దీంతో ఎర్ర రక్త కణాల ఉత్పత్తి కూడా పెరుగుతుంది. కివి పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్‌ను శరీరం శోషించుకునేలా చేస్తుంది. దీని వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలు పెరుగుతాయి. ఇలా పలు రకాల ఆహారాలను తినడం వల్ల హిమోగ్లోబిన్ స్థాయిలను పెంచుకోవచ్చు. దీంతో జీవక్రియలు సక్రమంగా నిర్వహించబడతాయి. ఆరోగ్యంగా ఉంటారు.





# దివ్య ఔషధం చెరుకు రసం

## పుష్కలంగా పోషకాలు

కల్తీ లేకుండా స్వచ్ఛమైన పానీయాల్లో కొబ్బరిబోండం ఒకటిగా, రెండోది చెరుకు రసం దీనిని అన్ని కాలాల్లో తయారుచేసి విక్రయిస్తుంటారు. ప్రధానంగా వేసవిలో విక్రయాలు జోరుగా సాగుతుంటాయి.

***ప్రస్తుతం పల్లె, పట్టణం అని తేడా లేకుండా చెరుకు రసాన్ని విక్రయిస్తున్నారు. ధర కూడా అందు బాటులో ఉండి ఆరోగ్యానికి చెరుకు రసంలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయని, మండు టెండల నుంచి ఉపశమనం పొందేందుకు ఎంతో ఉపయోగపడుతుందని వైద్యాధికారులు సూచిస్తున్నారు. చెరుకు రసం తీసుకోవడం ద్వారా జీర్ణక్రియ పెరగడంతోపాటు ఎలాంటి వ్యాధులు దరి చేరవని, ప్రతి ఒక్కరు క్రమంగా చెరుకు రసాన్ని తీసుకోవాలని సూచిస్తున్నారు.***

**చెరుకు రసం వల్ల ఉపయోగాలు..**

- ★ చెరుకు రసంతో అలసట తీరడమే కాకుండా సమస్యలు నివారిస్తుంది.
- ★ రక్తంలో చక్కర శాతం తగ్గి కళ్ళు తిరుగుతున్నట్లు అనిపించినప్పుడు చెరుకు రసం తాగుతే ఉపశమనం పొందవచ్చు.
- ★ ప్రతినిత్యం గ్లాసు రసం తాగితే ఆరోగ్యానికి చాలా మంచిది.
- ★ కొద్దిగా నిమ్మరసం కలిపి తాగితే జీర్ణశక్తి సులువుగా అవుతుంది.
- ★ చెరుకు రసంలో ఉత్తమ రకం లోహం లభ్యమవుతుంది.
- ★ చెరుకు రసంలో అల్లం కలిపి తాగితే గొంతు గరగర నుంచి ఉపశమనం పొందవచ్చు.
- ★ పచ్చకామెర్ల వ్యాధిగ్రస్తులు రసం తాగితే ఎంతో మేలు కామెర్లను చాలా వరకు కంట్రోల్ చేస్తుంది.
- ★ విటమిన్ బి ఉన్నందున దీన్ని సర్వ శ్రేష్టమైన సరువు టానిక్ అని అంటారు.
- ★ వాంతులు జరిగినప్పుడు దీని తాగితే సమస్యలు నివారిస్తుంది.





మార్కెట్

## రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్-440 బైక్ విక్రయాలు బంద్..!

భారత్‌కు చెందిన ప్రముఖ ద్విచక్ర వాహనాల కంపెనీ రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 మోడల్ బైక్ అమ్మకాలను నిలిపివేసింది. ఐదు నెలల కింద లాంచ్ చేసిన ఈ బైక్ ఇంజిన్‌లో సాంకేతిక లోపాలు తలెత్తాయని.. అందుకే విక్రయాలను తాత్కాలికంగా నిలిపివేసినట్లు సమాచారం. ఈ పరిణామంతో ఈ మోడల్ బైక్‌ని కొనుగోలు చేసిన వాహనదారులు ఆందోలనకు గురవుతున్నారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ స్క్రామ్ 440 మోడల్ బైక్‌ని రూ.2.08లక్షలకు (ఎక్స్‌షోరూం) ధరతో మార్కెట్‌లోకి లాంచ్ చేసింది. మార్కెట్‌లో ఈ బైక్‌కు మంచి ఆదరణ లభిస్తున్నది. తాజాగా ఈ బైక్‌లో ఇంజిన్ కీలక భాగంలో సాంకేతిక సమస్య తలెత్తినట్లు తెలుస్తున్నది. స్క్రామ్ 440 ఇంజిన్‌లోని మాగ్నెటిక్ కాయిల్‌లో అమర్చే 'వుడ్రఫ్ కీ' భాగంలో లోపాన్ని గుర్తించింది. దీని కారణంగా బైక్ కొంత దూరం వెళ్లాక ఆపిన సమయంలో తిరిగి స్టార్ కావడం లేదంటూ పలువురు ఫిర్యాదు చేశారు. ఇంజిన్ నడుస్తున్న సమయంలో మధ్యలో ఆగిపోవడం వంటి సమస్యలు ఏం లేవని.. కేవలం ఒకసారి ఇగ్నిషన్ స్విచ్ ఆఫ్ చేశాక తిరిగి ఇంజిన్ ప్రారంభం కాకపోవచ్చని సమాచారం. దీన్ని గ్రహించిన కంపెనీ స్క్రామ్ 440 అమ్మకాలు, బుకింగ్స్, డెలివరీలను తాత్కాలికంగా నిలిపివేసింది. ఇప్పటికే విక్రయించిన బైక్‌లో సమస్య తలెత్తిన, లోపాలు లేని బైక్‌లకు సైతం వుడ్రఫ్ కీలను పంపే ప్రక్రియను కంపెనీ ప్రారంభించిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. వాటిని సర్వీస్ సెంటర్ల ద్వారా బైక్‌లకు ఉచితంగానే అమర్చనున్నట్లు కంపెనీ వర్గాలు చెప్పాయి. ఇప్పటి వరకు కంపెనీ ఉత్పత్తి చేసిన స్క్రామ్ 440 మోడల్‌లో కేవలం రెండుశాతం బైక్‌లలో మాత్రమే ఈ సమస్య ఉన్నట్లు అంచనా. వినియోగదారుల భద్రత, రైడింగ్ అనుభవానికి ప్రాధాన్యం ఇస్తూ కంపెనీ ఈ నిర్ణయం తీసుకుందని సంబంధిత వర్గాలు తెలిపారు. మళ్లీ బైక్‌ల బుకింగ్, డెలివరీ ఎప్పుడు పునః ప్రారంభిస్తుందనేది కంపెనీ ప్రకటించలేదు. కంపెనీ సమస్య ఉన్న బైక్‌లను సరి చేసిన తర్వాతనే ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తున్నది. అయితే, దీనిపై కంపెనీ అధికారికంగా స్పందించలేదు.



## ఆపరేషన్ సింధూర్‌తో స్టాక్ మార్కెట్‌పై ప్రభావం

పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లో భారతదేశం దాడులు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం ప్రారంభ ట్రేడింగ్‌లో బెంచ్‌మార్క్ స్టాక్ సూచీలు సెన్సెక్స్, నిఫ్టీ సాపేక్షంగా ప్రశాంతంగా ఉన్నాయి. పాకిస్థాన్ మిలటరీ క్యాంపులను గానీ, పౌరులను కానీ లక్ష్యంగా దాడులు జరగకపోవడం కేవలం ఉగ్రవాద శిబిరాల పైనే దాడులు జరగడం వల్ల మార్కెట్‌లో పెద్దగా ప్రభావం చూపదని నిపుణులు చెబుతున్నారు. కచ్చితంగా భారతదేశంలో ప్రతీకారం తీర్చుకుంటుందని ఎప్పటి నుంచో ఊహిస్తున్న విషయమే. అందువల్ల మార్కెట్‌లో ఈ ప్రభావం పెద్దగా పడలేదు. బుధవారం మార్కెట్ ప్రారంభంలో బీఎస్ఈ సెన్సెక్స్ 0.2% లేదా 155.7 పాయింట్లు క్షీణించి 80,641 వద్ద స్థిరపడగా, ఎన్ఎస్ఇ నిఫ్టీ 50 0.3 శాతం లేదా 81.55 పాయింట్లు పడిపోయి 24,379 వద్ద ముగిసింది. నిఫ్టీలో అగ్రస్థానంలో ఉన్న వాటిలో అదానీ ఎంటర్‌ప్రైజెస్, జియో ఫైనాన్షియల్, ఎస్‌బీఐ లైఫ్, ట్రెంట్, ఎటర్నల్ ఉన్నాయి. అయితే భారతదేశ విస్తృత మార్కెట్లు బాగా నష్టపోయాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ 150 2 శాతం తగ్గాయి. అలాగే నిఫ్టీ స్మాల్‌క్యాప్ 250 2.2% పడిపోయాయి. బీఎస్ఈలో ట్రేడవుతున్న 4,072 స్టాక్‌లలో 3,209 క్షీణించగా, 742 మాత్రమే పురోగమించాయి. ఇది విస్తృత బలహీనతను



సూచిస్తుంది. భారతదేశం, పాకిస్తాన్ మధ్య ఇటీవల పెరిగిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల నేపథ్యంలో గత రెండు వారాలుగా మార్కెట్ పెద్దగా పుంజుకోలేదని నిపుణులు వివరిస్తున్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న అనిశ్చితి కారణంగా నిఫ్టీ 200–400 పాయింట్లు సరిదిద్దుకోగలిగినప్పటికీ పరిస్థితి పూర్తి స్థాయి సంఘర్షణగా దిగజారితే తప్ప లోతైన క్షీణత అసంభవమని చెబుతున్నారు. ఈ రోజే ఫెడరల్ రిజర్వ్ ద్రవ్య విధాన ఫలితం వెలువడనున్న నేపథ్యంలో పెట్టుబడిదారులు చాలా జాగ్రత్తగా ఉన్నారు. భారతదేశం ప్రతీకార చర్యల వల్ల మార్కెట్ ప్రభావితం అయ్యే అవకాశం లేదని ఎందుకంటే మార్కెట్‌కు ముందే తెలుసని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. అయితే ఆపరేషన్ సింధూర్‌పై పాకిస్థాన్ తీసుకునే చర్యలు.. భారత్ ప్రతిస్పందన వంటి విషయాలపై మార్కెట్ ఆధారపడి ఉందని, వెంటనే కలిగే నష్టం ఏదీ లేదని పేర్కొంటున్నారు . ఫెడరల్ రిజర్వ్ రేట్లు కూడా స్థిరంగా ఉంచుతుందనే అంచనాల నేపథ్యంలో స్వల్పకాలికంగా మార్కెట్ దిశను ప్రభావితం చేసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.

## గృహ రుణాలపె బీవోబీ శుభవార్త

ప్రభుత్వరంగ బ్యాంకింగ్ దిగ్గజాల్లో ఒకటైన బ్యాంక్ ఆఫ్ బరోడా(బీవోబీ) గృహ రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. గృహ రుణాలపై వడ్డీరేటును ఒకేసారి 40 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు నిర్ణయం తీసుకున్నది. ఈ తగ్గింపు కొత్తగా గృహ రుణాలు తీసుకునేవారికి వర్తించనున్నదని పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో వేతన జీవులు తీసుకునే రూ.15 లక్షలకు పైగా గృహ రుణాలపై వడ్డీరేటు 8 శాతంతో ప్రారంభంకానున్నాయి. గరిష్ఠంగా 9.50 శాతం వసూలు చేస్తున్నట్టు పేర్కొంది. వారి క్రెడిట్ స్కోర్ ఆధారంగా వడ్డీరేట్లను నిర్ణయించనున్నట్టు, అలాగే ప్రాసెసింగ్ ఫీజు, ఇతర ఫీజులపై డిస్కౌంట్‌ను కల్పిస్తున్నది. ఇప్పటికే బ్యాంక్ రెపో రేటుతో అనుసంధానమైన రుణాలపై వడ్డీరేటును తగ్గించిన విషయం తెలిసిందే. అలాగే మహిళా రుణగ్రహీతలకు 5 బేసిస్ పాయింట్ల రాయితీని కల్పిస్తున్న బ్యాంక్..40 ఏండ్ల లోపు మహిళలు తీసుకునే గృహ రుణాలు, లోన్ ట్రాన్స్‌ఫర్ చేసుకునే వారికి 10 బేసిస్ పాయింట్లు తగ్గిస్తున్నట్టు బీవోబీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంజయ్ ముదలియర్ తెలిపారు. గృహాలు కొనుగోలు చేసేవారికి తక్కువ వడ్డీకే రుణాలు అందించాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. అలాగే గత నెలలో మార్జినల్ కాస్ట్ ఆఫ్ లెండింగ్ రేటు(ఎంసీఎల్ఆర్)ని కూడా సవరించింది. ఒక్కరోజు కాలపరిమితి కలిగిన రుణాలపై ఎంసీఎల్ఆర్‌ని 8.15 శాతానికి, ఏడాది రుణాలపై 9 శాతంగా నిర్ణయించింది. ఇప్పటికే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, కెనరా బ్యాంక్‌లు గృహ రుణాలపై వడ్డీరేట్లను తగ్గించాయి.



బ్యాంక్ లాభం రూ.5,048 కోట్లు.. బీవోబీ ఆశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. మార్చి త్రైమాసికానికిగాను బ్యాంక్ రూ.5,048 కోట్ల నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన రూ.4,886 కోట్ల లాభంతో పోలిస్తే కేవలం 3 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షకాలంలో బ్యాంక్ ఆదాయం రూ.33,775 కోట్ల నుంచి రూ.35,852 కోట్లకు ఎగబాకినట్టు బీఎస్ఈకి సమాచారం అందించింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆస్తుల విలువ 2.92 శాతం నుంచి 2.26 శాతానికి దిగిరాగా, నికర ఎన్‌పీఏ 0.68 శాతం నుంచి 0.58 శాతానికి దిగొచ్చాయి. మరోవైపు, 2024–25 ఆర్థిక సంవత్సరానికిగాను రూ.1,38,089 కోట్ల ఆదాయంపై రూ.19,581 కోట్ల నికర లాభాన్ని గడించింది. అలాగే గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.2 ముఖ విలువ కలిగిన ప్రతిషేరుకు రూ.8.35 డివిడెండ్‌ను బ్యాంక్ బోర్డు ప్రతిపాదించింది. నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించడంతో బ్యాంక్ షేరు కుప్పకూలింది. మార్కెట్ ముగిసే సమయానికి 10.27 శాతం తగ్గి రూ.223.65 వద్ద ముగిసింది. దీంతో బ్యాంక్ మార్కెట్ విలువ రూ.13,238.68 కోట్లు కరిగిపోయి రూ.1,15,657.52 కోట్లుగా నమోదైంది.



## ఏటీఎం మోసాలు పట్ల జాగ్రత్త వహించాలి

టెక్నాలజీ పెరిగే కొద్దీ ప్రజలు తమ పనులను చాలా సులువుగా చేసుకోగలుగుతున్నారు. గతంలో రోజంతా కష్టబడి చేసే పనులు.. నేడు నిమిషాల మీద జరిగిపోతున్నాయి. ఇదే సమయంలో సైబర్ నేరగాళ్లు విపరీతంగా పెరిగిపోయారు. వివిధ రకాల మోసాలతో బ్యాంకు ఖాతాల్లో డబ్బులను కాజేస్తున్నారు. ముఖ్యంగా ఏటీఎంల దగ్గర అనేక రకాల మోసాలు జరుగుతున్నాయి. వాటితో జాగ్రత్తగా ఉండాలని ప్రజలను ప్రభుత్వం హెచ్చరిస్తోంది. ఇటీవల సోషల్ మీడియాలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. ఏటీఎంలో బ్యాంకు డెబిట్ కార్డును పెట్టే ముందు రద్దు చేయి బటన్ ను రెండు సార్లు నొక్కితే మోసాల బారిన పడకుండా ఉండొచ్చని దాని సారాంశం. అది నిజమేనా.. దాని వెనుక ఉన్న అసలు సంగతి ఏమిటో తెలుసుకుందాం. ఏటీఎంలో లావాదేవీలు నిర్వహించే ముందు మెషీన్‌లోని రద్దు చేయి అనే బటన్ రెండు సార్లు నొక్కితే మంచిదని ఇటీవల సోషల్ మీడియలో ఓ పోస్టు వైరల్ అవుతోంది. అది రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా విడుదల చేసినట్టు ప్రచారం జరుగుతోంది. దీంతో చాలామంది వినియోగదారులు దాన్ని నిజమనుకుంటున్నారు. ఏటీఎం వద్దకు వెళ్లినప్పుడు అలాగే చేస్తున్నారు. అసలు ఇది నిజమేనా అనే సందేహాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా పోస్టు నేపథ్యంలో ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూర్ (పీఐబీ) రంగంలోకి దిగింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పోస్టును పరిశీలించింది. అనంతరం అది నకిలీ పోస్టుగా తేల్చింది. ఏటీఎం మెషీన్ లో అలా చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని వెల్లడించింది. రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆ పోస్టు చేయలేదని కూడా తేల్చి చెప్పింది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఏటీఎం వద్ద అపరిచితులను నమ్మవద్దని హెచ్చరించింది. టెక్నాలజీపై అవగాహన పెంచుకుని, దానికి అనుగుణంగా లావాదేవీలు నిర్వహిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని తెలిపింది. ఆధునిక కాలంలో పెరిగిన సాంకేతికతతో బ్యాంకు లావాదేవీలు చాలా సులువుగా జరుగుతున్నాయి. గతంలో డబ్బులను తీసుకోవాలంటే ఉదయాన్నే బ్యాంకుకు వెళ్లాల్సి వచ్చేది. అక్కడ లైన్ లో నిలబడి మన వంతు వచ్చాక డబ్బులను తీసుకునేవాళ్లం. ఈ పని చేయడానికి దాదాపు ఒక పూట సమయం పట్టేది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది. ప్రతి ఊరిలోనూ ఏటీఎం లు వచ్చేశాయి. ఏ సమయంలోనైనా అక్కడకు వెళ్లి చాలా సులువుగా డబ్బులు తీసుకోవచ్చు. అయితే ఏటీఎం వద్ద అనేక మోసాలు జరుగుతున్న నేపథ్యంలో జాగ్రత్తల పేరుతో నకిలీ పోస్టులు కూడా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. వాటితో కూడా చాలా జాగ్రత్తగా ఉండాలని అధికారులు చెబుతున్నారు.

# పట్టణాభివృద్ధి పనులు కట్టు దిట్టంగా చేపట్టాలి

- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- మే 20 నాటికి లబ్ధిదారులకు 2బీ.హెచ్.కే ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలి
- పట్టణంలో ఆస్తి పన్ను 6 కోట్లకు పెంచుకునేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు
- పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనులపై సమీక్షించిన కలెక్టర్



**పెద్దపల్లి, మే07(నినాదం న్యూస్):**
ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించే పట్టణ అభివృద్ధి పనులను కట్టుదుట్టంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పెద్దపల్లి మున్సిపాలిటీలో అభివృద్ధి పనుల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ సరఫరా, సీవరేజి లైన్ మొదలగు మౌలిక వసతుల పనులు పూర్తి చేశామని అన్నారు. త్రాగు నీటి సరఫరా పకడ్బందిగా ప్రతి ఇంటికి జరుగుతుందో లెదో పరిశీలించి 15 రోజులలో అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ఇంటికి లబ్ధిదారుని పేరు పై విద్యుత్ మీటర్ కనెక్షన్ ఇవ్వాలని, మే 20 నాటికి లబ్ధిదారులకు ఇండ్లు అందించేందుకు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి 2 బీ.హెచ్.కే ఇంటికి పైప్ లైన్ ద్వారా త్రాగు నీరు అందాలని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద 25 కిలో మీటర్ల పైప్ లైన్, 3 ట్యాంకులు, 2 వేల ఇండ్లకు కనెక్షన్ మంజూరు జరిగిందని , వీటిని సకాలంలో పూర్తి చేయాలని అన్నారు. పట్టణంలో చేపట్టిన సిసి రోడ్డు, డ్రైయిన్ నిర్మాణ పనుల పై నివేదిక అందించాలని అన్నారు. రాబోయే 10 సంవత్సరాలలో పట్టణ ప్రగతిని అంచనా వేస్తూ ప్రతి రోజు త్రాగునీటి సరఫరా చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని కలెక్టర్ సూచించారు.వేసవి కాలంలో పట్టణంలో ఎక్కడా కూడా త్రాగు నీరు ఇబ్బంది రావద్దని, మిషన్ భగీరథ అధికారులతో సమన్వయం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. మే చివరి నాటికి పెద్దపల్లి పట్టణంలో ఎక్కడా డార్క్ స్పాట్ లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.పెద్దపల్లి టౌన్ లో కమర్షియల్ కార్యకలాపాలు జరుగుతున్న భవనాలు, ప్రజల నివాసాల నుంచి వసూలు చేసే ఆస్తి పన్నును సమీక్షించుకోవాలని, సంవత్సరానికి కనీసం 6 కోట్ల రూపాయల ఆస్తిపన్ను వసూలు జరిగేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో ఉన్న లేఔట్ ప్రతిపాదనల పై కలెక్టర్ చర్చించారు. పట్టణంలో ఎక్కడా కూడా అక్రమ లేఔట్ ఉండటానికి వీలు లేదని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. మున్సిపాలిటీ నుంచి తీసుకున్న అనుమతి కంటే అధికంగా ఫ్లోర్ నిర్మించే వారి పై చట్ట రిత్యా చర్యలు తీసుకోవాలని అన్నారు.పారిశుధ్య నిర్వహణ పై కలెక్టర్ సమీక్షిస్తూ, తడి చెత్త పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం పై మహిళా సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలని అన్నారు. డిసెంబర్ 31 వరకు 100% సేగ్రిగేషన్ సాధ్యం కావాలని అన్నారు. ప్రజల ముందే చెత్త వెసి తడి చెత్త, పోడి చెత్త వేరు చేయడంలో మున్సిపల్ సిబ్బంది పడుతున్న ఇబ్బందులను చూపించాలని వేరు వేరుగా చేసి మున్సిపల్ సిబ్బందికి అందించే ప్రజలను సన్మానించాలని అన్నారు.పట్టణంలో ఎక్కడా విద్యుత్ 3వ వైర్ లేకుండా ఉండటానికి వీలు లేదని అన్నారు. పట్టణంలో 3వ విద్యుత్ వైర్ పెండింగ్ ఉన్న చోట్ల వెంటనే చేపట్టాలని అవసరమైన ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. పట్టణ అభివృద్ధి పనుల్లో భాగంగా అవసరమైన చోట విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్ షిఫ్టింగ్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. మున్సిపల్ అధికారు లతో విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, అధికారులు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో వాసవీ మాత జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, మే 07 (నినాదం న్యూస్):**
ఆర్యవైశ్యులఆరాధ్య దైవమైన వాసవి కన్యకా ప రమేశ్వరి ఏడవ వార్షికోత్సవ వేడుకలు సుల్తానా బాద్‌లో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో అర్చకులు ఉప్పరమల్యాల చంద్ర శే ఖర్ శర్మ ఆధ్వర్యంలో అర్చకులు రామయ్య,పో లాస అశోక్, సుబ్రమణ్యం, అంజు ప్రత్యేక పూజలు చేశారు. గణేష్ పూజతో ప్రారంభం కాగా హెూమం, కుంకుమ పూజ, అమ్మవారికి పాలాభిషేకం, ఓడి బియ్యం,అమ్మవారి పల్లకి సేవ వేడుకలు ఘనంగా జరిగాయి. హెూమం పూజ కార్యక్రమంలో వాసవి మాత దేవాలయం చైర్మన్ చకిలం మారుతి లతా, పట్టణ ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కొ మురవెల్లి రామ్మూర్తి సత్తెమ్మ , పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కొమురవెల్లి భాస్కర్ లక్ష్మి , ప ట్టణ ఆర్యవైశ్య సంఘం మహిళా అధ్యక్షురాలు బాదం వాణి శంకర్ , కొల్లూరి జనార్ధన్ వసంత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్దపల్లి జిల్లా రైస్ మిల్లర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు నగునూరి అశోక్ కుమార్, మాదురి ప్రసాద్,అయితు రమేష్ ,ఆర్యవైశ్య సం ఘం జిల్లా కార్యదర్శి అల్లంకి లింగమూర్తి,పల్ల కి షన్,శివాలయం చైర్మన్ అల్లంకి సత్యనారాయణ , అల్లంకి నందన్న, కొమురవెల్లి శ్రీనివాస్, తోడుపు నూరి రాజేంద్రప్రసాద్, పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య యూత్ అధ్యక్షుడు పల్ల అనిల్, వాసవి క్లబ్ అ ధ్యక్షులు అల్లంకి హరీష్ , సిరిపురం రమేష్ , పు ల్లూరి రమేష్ , రామిడి రవీందర్ పలువురు పాల్గొ న్నారు.

## విద్యుత్ షాక్‌తో గేదె మృతి



**సుల్తానాబాద్,మే 07 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామంలో వి ద్యుత్ షాక్ తో గేదె మృతి చెందినట్లు రైతు కొల్లూ రు రాజయ్య తెలి పారు. బుధవారం గేదె పశు గాసం మేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు వి ద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింద ని తెలిపారు. చనిపోయిన గేదె విలువ 80 వేల రూ పాయలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవా లని వేడుకున్నారు.

## భూ భారతి చట్టంతో భూ సమస్యల పరిష్కారం
### -కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**సుల్తానాబాద్, మే 07 (నినాదం న్యూస్):**
ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన ఆర్వోఆర్ చ ట్టం భూ భారతి తో గ్రామాలలో ఉన్న భూ సమ స్యలకు పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ కో య శ్రీ హర్ష అన్నారు. బుధవారం సుల్తానాబాద్ మండలంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహన కా ర్యక్రమం లోజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, అ దనపు కలెక్టర్ డి.వేణు లతో కలిసి పాల్గొన్నారు.భూ భారతి చట్టం లోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్ట ర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, కోర్టు కేసులు, కు టుంబ వివాదాలు మినహాయించి మిగిలిన అన్ని రకాల భూ సమస్యలకు భూ భారతి చట్టం పరి ష్కారం చూపుతుందని అన్నారు. భూమి ఉన్న ప్ర తి రైతుకు భూ భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్ర భుత్వం భూ భారతి చట్టం ప్రవేశపెట్టిందని అన్నా రు. భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ముందు తప్పనిసరిగా భూమి సర్వే జరిపించి మ్యాప్ త యారు చేయాల్సి ఉంటుందన్నారు. భూముల వి స్తీర్ణం మార్పులు చేర్పులకు అవకాశం ఉందని తె లిపారు. భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉ న్నట్లు భూమికి భూ దార్ కార్డు అందించడం జరు గుతుందని అన్నారు.తెల్ల కాగితాల పై కొనుగోలు చేసిన సాధా బైనామా భూముల పట్టాలు అందిం చాలని గత ప్రభుత్వం తీసుకున్న దరఖాస్తుల ప రిష్కారం పై ధరణిలో అవకాశం లేనందున హై కో ర్టు స్టే విధించిందని, పెండింగ్ సాధా బైనామా పరి ష్కారం కోసం భూ భారతి చట్టం సెక్షన్ 6 క్రింద ఆ ర్డిఓ లకు బాధ్యతలు అందించిందని అన్నారు. చి న్న సన్నకారు రైతులు 2014 కంటే ముందు కొను గోలు చేసిన గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూ ములకు మాత్రమే సాధా బైనామా పట్టా లభిస్తుం దని అన్నారు. గడిచిన 12 ఏళ్ళలో సాధా బైనా మా భూముల అనుభవంలో ఉన్న వారికి మాత్ర మే దరఖాస్తులు పరిష్కారం అవుతాయని అన్నా రు.భూ భారతి చట్టం ప్రకారం అధికారులు అం దించిన ఆర్డర్ల పై సంతృప్తి చెందకుంటే బాధితులు అప్పీల్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భూ భారతి చట్టం ద్వారా పక్కగా భూ సరిహద్దు లు నిర్ణయిస్తారని, రైతులకు, భూ హక్కుదారుల కు ఉచిత న్యాయ సాయం అందుబాటులో ఉం టుందని అన్నారు. వారసత్వం లేదా వీలునామా ద్వారా భూమిపై హక్కుల సంక్రమిస్తే తహసిల్దార్ విచారణ జరిపి రికార్డుల్లో మ్యూటేషన్ చేస్తారని, నిర్ణీత గడువు 30 రోజుల లోగా మ్యూటేషన్ పూర్తి చేయకుంటే ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రజా ప్రభుత్వం పట్ల సామాజిక మాధ్యమాలలో విష ప్రచారాలు, తప్పుడు వీడియోలను సర్క్యులే ట్ చేస్తున్నారని, వీరి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మ న్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్, తహసీల్దార్ రామచందర్ రావు,రైతులు, ప్రజా ప్ర తినిధులు ,వివిధ వర్గాల ప్రజలు, సంబంధిత అ ధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మురళీధర్ రావు ఆశయాలను కొనసాగించాలి

- మాజీ సర్పంచ్ ధన్నాయక్ దామోదర్ రావు
- మురళీధర్ రావుకు ఘన నివాళులు



**సుల్తానాబాద్, మే 07 (నినాదం న్యూస్):**
మురళీధర్ రావు ఆశయాలను కొనసా గించాలి అ ని గట్టేప ల్లి మాజీ సర్పంచ్, ఎంపీటీసీ దన్ నాయ క్ దామోదర్ రావు ప్రజలకు పిలుపునిచ్చారు. బు ధవారం సుల్తానాబాద్ మండలం గట్టేపల్లి గ్రామం లోని స్వర్గీయ మురళీధర్ రావు విగ్ర ఆవిష్కరణ చేసి మూడు సంవత్సరాల సందర్భంగాపూల మా లవేసి ఘనంగానివాళులర్పించా రు.ఈ సందర్భం గాదామోదర్ రావు మాట్లాడుతూ, గట్టేపల్లి ము రళీధర్ రావు గ్రామానికి కాకుండా రాష్ట్రానికి ఎన లేని సేవలు చేయడమే కాకుండా గరీబీ హటావో అనే నినాదం తో ఆనాడు భూస్వాములు పెత్తం దారి వ్యవస్థను రూపుమాపే దిశలో పేదలకు న్యా యం చేసి గ్రామాలలో ఉన్నటువంటి హిందూ ము స్లిం క్రిస్టియన్స్ వ్యత్యాసాలు లేకుండా అందర్నీ మమేకం చేసినటువంటి గొప్ప మహానుభావుడు అని కొనియాడారు.వారి అడుగుజాడల్లో నడుస్తు న్న టువంటి వారి కుమారుడు యోగ సంపత్ కు మార్ అందరి మన్నలను పొందుతూ ఒక రిటైర్డ్ ఉద్యోగాక కరాటే యోగా తోపాటు అనేక పుస్తకం లను రచించినటువంటి మహానుభావుడు వారి తండ్రి జ్ఞాపకార్థం గ్రామంలో గ్రామస్తుల సహకారం తో విగ్రహాన్ని ఆవిష్కరణ చేసుకొని ప్రతి సంవత్స రం కూడా ఏదో ఒక కార్యక్రమం చేపడుతూ ముం దుకు పోతున్నటువంటి విషయం అని దామోదర్ రావు గుర్తు చేసుకున్నారు.మురళీధర్ రావు అన్ని విద్యలతో పాటు జలస్తంభన విద్య తో పాటు అ నేక విలువిద్యలు నేర్చుకొని ఎంతోమంది అక్రమా ర్కుల గుండెల్లో నిద్రపోయినట్టు పేర్కొన్నారు. మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కోడి కనకయ్య గ్రామ పెద్దలు జానా మధురయ్య,బండ శంకర్ పాల్గొన్నారు.

## రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

- ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి
- కలెక్టర్ కోయ శ్రీ.హర్ష
- అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి
- ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ



**పెద్దపల్లి,మే07(నినాదం న్యూస్):**
యాసంగి పంట కొనుగోలు లో కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ముత్తారం మండలంలోని ముత్తారం, మచ్చుపేట, పారుపల్లి,కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని శ్రీరాంపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డ్, పెద్దరాత్ పల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా నాణ్యమైన ధాన్యం కొనుగోలు ప్రక్రియ జిల్లాలో వేగవంతంగా జరగాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యానికి వెంటనే చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు.అకాల వర్షాలు వస్తున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు అప్రమత్తంగా ఉండాలని, నాణ్యమైన ధాన్యం స్టాక్ వేచి ఉండకుండా ఎప్పటికప్పుడు కాంటా వేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజు కొనుగోలు కేంద్రాల నుంచి కనీసం 6 నుంచి 8 లారీల వరకు లోడ్ రైస్ మిల్లులకు తరలించాలని , ఎక్కడ హమాలీల , రవాణా వాహనాల కొరత రాకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు.అకాల వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం కురిస్తే టార్పాలిన్ కవర్లతో ధాన్యం తడిసిపోకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు.కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన వసతులు కల్పించాలని అన్నారు. ముత్తారం మండల హెడ్ క్వార్టర్ లో జరుగుతున్న వరంగల్, మంచిర్యాల జాతీయ రహదారి సి.ఎన్.జి పనులను పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో ఉన్న చెల్లింపులను వెంటనే పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ముత్తారం తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ సురేష్, కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీష్ రావు, డిప్యూటీ తహసిల్దార్ శంకర్, ఏ.డి.ఏ వ్యవసాయ శాఖ అధికారి అంజని, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి ఉత్సవాలు

- నెలరోజుల పాటు నిర్వహించిన ఉత్సవాలు



**మంథని టౌన్ మే 07 (నినాదం న్యూస్ ) :** మంథని పట్టణంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో వాసవి మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. నెల రోజుల నుండి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న ఉత్సవాల్లో ఆర్యవైశ్యులె కాకుండా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గత నెల రోజులగా వాసవి మాత జయంతి వేడుకలు నిర్వహించడం విశేషం. బుధవారం వాసవి మాత జయంతి సందర్భంగా దేవాలయంలో ఉదయం ఐదు గంటల 30 నిమిషాలకు మంగళ స్నానం, అమ్మవారి అలంకరణ,, అభిషేకాలు, లలితా పారాయణం, వాసవి జీవిత చరిత్ర విశిష్టత, భజనతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం మంగళహారతి తీర్థప్రసాద వితరణ అనంతరం భోజన కార్యక్రమాన్ని ఆలయ నిర్వహకులు ఏర్పాటు చేశారు. అలాగే సాయంత్రం మంథని పురవీధుల గుండా వాసవి మాత ఉత్సవ విగ్రహాలతో శోభ యాత్ర లో మహిళా భక్తుల కోలాటాలు వివిధ సంగీత కార్యక్రమాలు భక్తులను అలరించాయి.ఈ కార్యక్రమాల్లో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నలమాస ప్రభాకర్ తో పాటు నిర్వాహకులు, దేవాలయ కమిటీ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్, పట్టణ ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు ఎల్లంకి వంశీధర్, మహిళా సంఘం అధ్యక్షురాలు రాచర్ల తిరుమల, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేసేందుకే భూభారతి

- సీడువడ్ల కొనుగోలులో వ్యాపారుల పట్ల జాగ్రత్త
- పెద్ద పల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు
- గీత కార్మికులకు కాటమయ్య కిట్లను అందజేసిన ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, మే 07(నినాదం న్యూస్):**
రైతులకు న్యాయం చేసేందుకే భూభారతిని తీసు కురావడం జరిగిందని ఎమ్మెల్యే చింతకుంట విజ య రమణా రావు స్పష్టం చేశారు. సుల్తానాబాద్ పట్టణంలోని యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో బుధవారం భూ భారతి పై నిర్వహించిన అవగా హన సదస్సులో జిల్లా కలెక్టర్ శ్రీహర్ష, అదనపు క లెక్టర్ డి.వేణు తో పలు శాఖల అధికారులతో కలి సి పాల్గొన్నారు.అనంతరంపెద్దపల్లి నియోజకవ ర్గంలోని గీతా కార్మికులకు కాటమయ్య కిట్ల ను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అలాగే వివిధ గ్రామా లకు చెందిన 52 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ము బారక్ లబ్దిదారులకు అరవై లక్షల ముప్పై రెండు వేల రూపాయల విలువ గల చెక్కులను అలాగే 152 మంది సీ.ఎం.ఆర్.ఎఫ్ లబ్దిదారులకు 44, లక్షల 36 వేల విలువ గల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను స్థానిక నాయకు లతో కలిసి పంపిణి చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మోసపోయిన రైతులను ఆదుకునేందుకు కొత్తగా తీసుకువచ్చిన భూభారతి చట్టం ఎంతో ప్రయో జనం చేకూర్చుతుందన్నారు. భూమి రికార్డులు, రిజిస్ట్రేషన్లు పూర్తి పారదర్శకంగా ఈ చట్టం ద్వా రా చేసుకోవచ్చున్నారు. ఎలాంటి సమస్యలు ఉ న్నప్పటికీ పరిష్కార మార్గాలు ఉంటాయని తెలి పారు. ఎంతోమంది రిటైర్డ్ ఉన్నతాధికారులు, అ నుభవజ్ఞులతో సుదీర్ఘ కాలం పాటు చర్చలు జరిపి భూభారతి ని తీసుకురావడం జరిగిందని ఎమ్మె ల్యే తెలిపారు. గీత కార్మికుల సంక్షేమం, వారి రక్ష ణ కోసం రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య కిట్లను అందజేస్తుందని చెప్పారు. వీటిని సద్విని యోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు జాప్యం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ఎమ్మెల్యే చెప్పారు. ఈ కార్య క్రమంలోతహసిల్దార్, ఎక్సైజ్ అధికారులు, మార్కె ట్ చైర్మన్ ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, కాంగ్రెస్ లీడర్లు సాయిరి మహేందర్, సా రయ్య గౌడ్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, బిరు దు కృష్ణ, దామోదర్ రావు, మార్కెట్ కమిటీ డైరె క్టర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మా జీ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు అందజేత



**మంచిర్యాల ప్రతినిధి, మే 7 (నినాదం న్యూస్):**
వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు క్రీడ కిట్లు పంపిణీ చేయడం జరిగిందని, క్రీడాకారులు ఈ కిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా క్రీడా యువజన సేవల శాఖాధికారి కీర్తి రాజ్ వీరు తో కలిసి స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ వారు అందించిన క్రీడా కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వేసవి సందర్భం గా ప్రత్యేక క్రీడా శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యార్థులు ఈ శిబిరాలను సద్విని యోగం చేసుకోవాలని తెలిపారు. ఖేలో ఇండి యా సెంటర్ బాక్సింగ్ కోచ్ చిలువేరు రాజేష్, ఫుట్బాల్, వాలీబాల్, కరాటే శిక్షకులు వనిత, పున్నం చందు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పైనుంచి పడి గీతా కార్మికుడికి గాయం



మంథని మే 7 (నినాదం న్యూస్):
మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి చెందిన వంగల శంకర్ తాడి చెట్టు మీద నుండి క్రిందపడి గాయపడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. వృత్తిలో భాగంగా శంకర్ తాడిచెట్టు ఎక్కగా అనుకోకుండా కిందపడడంతో కాలు, చెయ్యి, తలకు గాయాల య్యాయి. స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించారు.

## భారీ వృక్షం నేల కూలి చికెన్ సెంటర్ ధ్వంసం



**మంథని మే 7( నినాదం న్యూస్):**
భారీ వృక్షం నేలకూలి చికెన్ సెంటర్ ధ్వంసమైన సంఘటన బుధవారం మంథని మండలం దుబ్బపల్లి గ్రామంలో చోటు చేసుకున్నట్లు బాధితులు ఎండి అంకుస్ తెలిపారు. ఈదురు గాలులతో భారీ వృక్షం చికెన్ సెంటర్ పైన పడటం వలన రేకులు, చికెన్ సెంటర్ పూర్తిగా ధ్వంసం అయ్యాయని, ప్రధాన రహదారి అడ్డుగా పడడం వలన ప్రజలు అనేక ఇబ్బందులకు గురైనట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. ప్రభుత్వం స్పందించి వెంటనే ఆదుకోవాలని ఆయన కోరారు.

## తోటి ఉద్యోగి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**మంచిర్యాల ప్రతినిధి, మే 7(నినాదం న్యూస్):**
శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6 గని ఉద్యోగులు మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసి మానవత్వం చాటారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 6 గనిలో విధులు నిర్వహించిన కాల్వల సంపత్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. తోటి ఉద్యోగులు, సూపర్వైజర్స్, అధికారులు కలిసి స్వచ్ఛందంగా రూ. 1.02.500 జమ చేశారు. ఈ మొత్తాన్ని బుధవారం గని ఆవరణలో మేనేజర్ తిరుపతి చేతుల మీదుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వల సంపత్ మృతి చెందడం బాధాకరమని పేర్కొన్నారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఆర్థిక సాయం చేయడానికి ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని అభినందించారు.

## ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌కు మద్దతు తెలుపుతు బైక్ ర్యాలీ

**చెన్నూర్ మే 7 (నినాదం న్యూస్):**
చెన్నూర్ పట్టణంలో ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ కు మద్దతు తెలుపుతూ పలు రాజకీయ పార్టీల నేతలు, ప్రజా సంఘాల నాయకులు, హిందూ సంఘాల ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు.. ఉగ్రదాడిలో అసువులు బాసిన అమాయక భారత పౌరుల ఆత్మ శాంతికై ఒక నిమిషం మౌనం పాటించారు..పహల్గాం ఉగ్రదాడికి ప్రతి చర్యగా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాక్ ఆక్రమిత కాశ్మీర్లో 9 ఉగ్రవాద స్థావరాలపై భారత్ వైమానిక దాడి జరిపి 30కి పైగా ఉగ్రవాదులను హతమార్చడం హర్షించదగ్గ విషయమని పలువురు పేర్కొన్నారు..ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్ కు భారత ప్రభుత్వం తగిన బుద్ధి చెప్పాలని ఆకాంక్షించారు. తామంతా కూడా భారత సైన్యానికి, భారత ప్రభుత్వానికి ఎల్లప్పుడూ మద్దతుగా ఉంటామని పేర్కొన్నారు..

# పేదవారి కలలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**రాష్ట్రం అప్పుల్లో ఉన్నప్పటికీ అర్హులందరికీ సంక్షేమ ఫలాలు..**

**అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యం..**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**వెంకటాపురం (నూగూరు) మే 7, నినాదం న్యూస్:** ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ చిత్తశుద్ధితో అభివృద్ధి, సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని, పేద వాడి కలలను నిజం చేయడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం జిల్లాలోని వాజేడు మండలం టేకులగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజా, నాగారం నుండి పాయబట్ల వరకు 400 లక్షలతో బి.టి రోడ్డు నిర్మాణ పనులు, 150 లక్షల అంచనా విలువతో వాజేడు మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణం, ఎద్దుర్లపల్లి నుండి ముత్తారం వరకు 300 లక్షలతో బి.టి.రోడ్డు నిర్మాణం పనులను శంకుస్థాపనలు, 14 లక్షలతో నిర్మించిన బేబీ బర్త్ వెయిటింగ్ భవనము ను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, భద్రాచలం శాసనసభ్యులు డా. తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పీ శబరిష్, ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా లతో కలిసి ప్రారంభించినారు. అనంతరం కొంగాల గ్రామం 57 మందికి, నాగారం గ్రామం 64 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. అనంతరం వెంకటాపురం మండలం కేంద్రంలో అంచనా విలువ 60లక్షల నిధులతో ఉపకార్య నిర్వాహక ఇంజనీర్ (పి.ఆర్) కార్యాలయ భవన నిర్మాణ పనులకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్రమిశ్రాలతో కలిసి శంకుస్థాపన చేశారు. పాత్రపురం గ్రామంలోని రైతు వేదికలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు మంత్రి అందచేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రంలో 8లక్షల 19వేల కోట్ల రూపాయల అప్పులు చేసి ప్రజలపై పెను భారం మోపిందని, ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం గత పాలకులు చేసిన అప్పులు తీర్చడంతో పాటు సంక్షేమ ఫలాలను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రతి నిరుపేద ఆడబిడ్డకు ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇవ్వాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబానికి 5 లక్షల రూపాయలతో ఇండ్లను నిర్మించుకోవడానికి అవకాశం కల్పించిందని, వాజేడు, వెంకటాపూరం మండలాలలో నిరుపేదలు ఇండ్లు నిర్మించుకోవడానికి, పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఈరోజు శంకుస్థాపనలు చేయడం జరుగుతుందని తెలిపారు.

గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేయడానికి కార్యక్రమాలను చేపట్టిన ఈ సంవత్సరం ఉగాది నుండి ధనికుడు తినే సన్న బియ్యాన్ని పేదలకు అందించాలని లక్ష్యంతో ప్రతిఒక్కరికి ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందజేస్తున్నామని అన్నారు. గతంలో పాలించిన దొర కాలంలో అరకొరగా ఉద్యోగ అవకాశాలు కల్పించగా నేటి ప్రజా ప్రభుత్వం పది నెలల కాలంలోనే 57 వేల 662 ఉద్యోగ అవకాశాలు కల్పించిందని, రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం భూ భారతి చట్టం తెచ్చి పేద రైతులకు చుట్టంగా మార్చిందని అన్నారు. రాష్ట్రంలోని నిరుద్యోగులకు భరోసా కల్పించాలని ఉద్దేశంతో రాజీవ్ వికాస్ పథకం కింద ఆర్థిక సహాయం చేయాలని లక్ష్యంతో అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని, అర్హులైన వారందరికీ జూన్ 2వ తేదీన ఆరువేల కోట్ల రూపాయలను అందజేయడం జరుగుతుం దని అన్నారు. నిరుపేద విద్యార్థినీ, విద్యార్థులకు నూతన పరిజ్ఞానంతో విద్యను బోధించడానికి చర్యలు తీసుకోవడంతో పాటు నిరుపేదలు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య సేవలు పొందడానికి పది లక్షల రూపాయలను పెంచడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదల పట్ల సవతి తల్లి ప్రేమ కనపరిచినప్పటికీ నేటి ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి పేదల కన్నీళ్లను చూడచడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారని తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రంలో 20 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపట్టడం జరుగుతుందని, రానున్న రోజులలో రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక పరిస్థితి మెరుగుపరిన అనంతరం నూతన పథకాలను అమలు చేయడం జరుగుతుందని మంత్రి వివరించారు. అనంతరం. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని.ఐ టి డి ఏ పరిధిలోని గ్రామాల నిరుపేద ప్రజలకు అదనంగా ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డిని కోరారు. తన నియోజకవర్గం పరిధిలోని వాజేడు, వెంకటాపురం మండలాలలోని అన్ని గ్రామాలలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలు ఉన్నారని వారందరికీ దశల వారీగా ఇండ్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు. పేదవారి సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ ఫలాలను అర్హులైన నిరుపేదల అందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటానని హామీఇచ్చారు. తాను ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేస్తానని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణ పనులను త్వరత గతిన పూర్తి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ తీసుకుంటున్నదని అన్నారు. వాజేడు మండలంలోని టేకులగూడెం గ్రామంలో 106 ఇల్లు మంజూరు కాగా 62 ఇండ్లు గ్రౌండ్ లెవెల్ లో ఉన్నాయని 15 ఇండ్లు గ్రౌండ్ ఇండ్లు నిర్మాణం పూర్తి కావడంతో లబ్ధిదారులకు మొదటి విడత డబ్బులు చెల్లించడం జరిగిందని వివరించారు. ఇండ్ల నిర్మాణం కోసం సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేస్తూ నిర్మాణ పనులను పూర్తి చేయడానికి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం జిల్లాను ప్రతిష్టాత్మకంగా తీసుకొని నిరుపేదలకు ఐటిడిఏ పరిధిలోని ఆదివాసి గిరిజనులకు ఇండ్ల నిర్మాణం కోసం అదనపు ఇండ్లను కేటాయించిందని అన్నారు. ఈ కార్యక్రమములలో ఏఎస్పి శివం ఉపాధ్యాయ, డిఎఫ్ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ వెంకటేష్,,నాయకులు బాలసాని లక్ష్మీనారాయణ, చిడెం మోహనరావు, సయ్యద్ హుస్సేన్, పాయం రమణ, చిడెం శివ, బాలసాని వేణు, తదితరులు పాల్గొన్నారు.







## ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్‌లను వెంటనే అందజేయండి

**బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడే**

**టౌన్ ప్లానింగ్ అధికారులతో సమీక్ష సమావేశం**

**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** ఎల్ ఆర్ ఎస్ ప్రొసీడింగ్‌లను వెంటనే అందజేయాలని బల్దియా కమిషనర్ డా.అశ్విని తానాజీ వాకడే టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ అధికారులతో జరిగిన సమావేశంలో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్ ద్వారా 30,500 దరఖాస్తులను ప్రాసెసింగ్ చేయడం ద్వారా బల్దియాకు సుమారు రూ.130 కోట్ల ఆదాయం సమకూరిందని, డబ్బులు చెల్లించిన దరఖాస్తు దారులకు క్రమబద్ధీకరణకు చెందిన ప్రొసీడింగ్‌లను అందజేయాలని అన్నారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని నగర వ్యాప్తంగా శిథిలావస్థలో ఉన్న భవనాలను గుర్తించి నోటీసులు అందజేయాలని సూచించ గా, ఇప్పటివరకు 348 భవనాలకు నోటీసులు అందజేసినట్లు సిటీ ప్లానర్ తెలిపారు. బడా భవనాలలో ఉన్న సెల్లార్‌లలో ఏమైనా నిర్మాణాలు ఉంటే తొలగింపు, ఖాళీ చేయించాలని సెల్లార్‌లలో ఉండే ఎలక్ట్రికల్ డివైజ్‌లు మొదటి అంతస్తులో ఉండేలా చూడాలని, మోటార్ పంపు సెట్ లను అందుబాటులో ఉంచాలని, టిజి బిపాస్‌లో బిల్డింగ్ పర్మిషన్‌లను నిర్దిష్ట గడువు లోగా అనుమతిలు మంజూరు జరిగేలా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్ ఏసిపిలు శ్రీనివాస్ రెడ్డి రజిత ఖలీల్ నస్రీన్ టిపిఎస్‌లు రోజారెడ్డి సుమన శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఈఈ కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేయండి

**వనపర్తి ప్రతినిధి, మే7 (నినాదం న్యూస్) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని పానగల్ రోడ్డులో నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ఈఈ కార్యాలయం ఉంది. ఈ కార్యాలయానికి బోర్డు లేకపోవడంతో ఇది నివాస గృహమా.. లేక ప్రభుత్వ కార్యాలయమా అనే అయోమయ పరిస్థితి ఉంది. ప్రతిరోజు ఆ కార్యాలయం అధికారులు, కాంట్రాక్టర్లు వచ్చి పోతుంటారు. అటువైపు నుండి వెళ్లే ప్రజలు ఇది కార్యాలయమా.. లేక నివాసగృహమా.. అనే సందేహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రంలోని నడిబొడ్డులో ఉన్న ఈఈ కార్యాలయానికి ఇది ఏ కార్యాలయమో సూచించే విధంగా బోర్డును ఏర్పాటు చేయకపోవడంలో అంతర్యం ఏమిటని పలు పలువురు సందేహం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యాలయం ఆవరణలోనే వనపర్తి సబ్ డివిజన్ కార్యాలయంతో పాటు సీఈ కార్యాలయం కూడా ఉంది. అయినా ఈ కార్యాలయానికి బోర్డు ఏర్పాటు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నీటిపారుదల శాఖ ఈఈ కార్యాలయానికి బోర్డును ఏర్పాటు చేయాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



NINADAM CINEMA



## ఓటీటీలోకి వస్తున్న నితిన్ రాబిన్‌హుడ్

'సంక్రాంతి వస్తున్నాం', తదితర చిత్రాలను ఒకే సమయంలో అటు ఛానల్‌లో, ఇటు ఓటీటీలోకి తీసు కొచ్చింది 'జీ 5' సంస్థ. ఇప్పుడు 'రాబిన్‌హుడ్' విషయంలోనూ అదే ఫాలో అవుతోంది. మే 10న సాయంత్రం 6 గంటలకు ఈ సినిమా 'జీ తెలుగు' ఛానల్‌లో ప్రసారం కానుందని సోషల్ మీడియా వేదికగా ప్రక టించింది. నితిన్, శ్రీలీల జంటగా వెంకీ కుడుముల తెరకెక్కించిన చిత్రం 'రాబిన్ హుడ్'. ఆస్ట్రేలియా క్రికెటర్ డేవిడ్‌వార్నర్ ఈ సినిమాతోనే తెరంగేట్రం చేసిన సంగతి తెలిసిందే. మార్చి 28న థియేటర్లలో విడుదలైందీ సినిమా. రామ్ అలియాస్ రాబిన్‌హుడ్ (నితిన్) ఎవరూ లేని అనాథ. తనలాంటి తోటి పిల్లలతో కలిసి ఓ అనాథ శరణాలయంలో ఆశ్రయం పొందుతుం టాడు. ఆకలి, అవసరాల కోసం నేరాలబాట పట్టిన రామ్.. తెలివిగా చోరీలుచేస్తూ అనాథ శరణా లయాలకు అండగా నిలుస్తుంటాడు. పెరిగి పెద్దయ్యాక కూడా అదే బాటలో అతడి ప్రయాణం కొనసాగుతుంది. బంగారం చోరీకేసులో ఐపీఎస్ అధికారి విక్టర్ వర్ఘీస్ (షైన్ టామ్ చాకో) చేతికి చిక్కినట్లే చిక్కి త్రుటిలో తప్పించుకున్న రామ్, కొన్నాళ్ల తర్వాత నేరాల బాట వీడి ఉద్యోగం చేయాలనుకుంటాడు. అలా జాన్ సున్నిపెంట అలియాస్ జాన్ స్నో (రాజేంద్రప్రసాద్) నడుపుతున్న ఇండియాస్ నంబర్‌వన్ సెక్యూరిటీ ఏజెన్సీలో చేరి, ఆస్ట్రేలియా నుంచి వచ్చిన నీరా వాసుదేవ్ (శ్రీలీ) రక్షణ బాధ్యతల కోసం రంగంలోకి దిగుతాడు. అసలు ఎవరీ నీరా వాసుదేవ్? ఆమె ఇండియాకి ఎందుకొచ్చింది? అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారం చేస్తున్న డ్రగ్ మాఫియా ఆమెని ఎందుకు టార్గెట్ చేసింది? అపాయంలో ఉన్న నీరా వాసుదేవ్‌కి రామ్ రక్షణ కల్పించాడా లేదా? అనేది మిగతా కథ.

## వినోదాత్మక చిత్రం సింగిల్



నవ్వించడం కష్టమన్న నటి కేతికశర్మ

ఆద్యంతం వినోదంతో నిండిన సినిమా 'సింగిల్'. ఈ చిత్రం చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటూనే ఉంటారని అంటోంది నటి కేతిక శర్మ. శ్రీవిష్ణు జంటగా నటించిన ఈ చిత్రాన్ని కార్తీక్ రాజు తెరకెక్కించారు. ఇవానా మరో కథానాయిక. ఈ సినిమా ఈనెల 9న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలో కేతికహైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకుంది. గీతా ఆర్ట్స్ సంస్థలో చేయాలని ఎప్పటి నుంచో నా కోరిక. అది ఈ సినిమాతో నెరవేరినందుకు ఆనందంగా ఉంది. నేను ఈ కథ వింటున్నంత సేపు నవ్వుతూనే ఉన్నా. ఇది పూర్తిగా రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్‌గా ముస్తాబైంది. దీంట్లో ప్రేమకథ కూడా చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఇందులో నేను పూర్వా అనే పాత్రలో కనిపిస్తాను. తను చాలా ప్రాక్టికల్‌గా ఉండే అమ్మాయి. ఈ కథలో ఎమోషన్ తన పాత్ర ద్వారానే వస్తుంది. ఈ పాత్ర అందరికీ కనెక్ట్ అయ్యేలా ఉంటుందని తెలిపింది. ఈ చిత్ర విషయంలో కామెడీ నాకు చాలా కష్టంగా అనిపించింది. ఎందుకంటే వినోదం పండించడం అంత తేలికేం కాదు. అందులోనూ కామెడీ టైమింగ్ విషయంలో శ్రీవిష్ణును మ్యాచ్ చేయడం మరింత కష్టం. ఈ సినిమాలో ఇంటర్వెల్ ఎపిసోడ్ చాలా సవాల్‌గా అనిపించింది. ప్రేక్షకులు పొట్టచెక్కలయ్యేలా నవ్వుకునేలా కార్తీక్ ఈ చిత్రాన్ని రూపొందించారని చెప్పింది. రాబిన్‌హుడ్'లోని నా ప్రత్యేక గీతం 'అదిదా సర్‌ప్రైజ్'కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషాన్నిచ్చింది. అయితే ఆ పాట విషయంలో తలెత్తిన వివాదం నుంచి ఓ విషయం నేర్చుకున్నా. భవిష్యత్తుల్లో అలాంటి పాటలు చేసేటప్పుడు స్టెప్పుల విషయంలో మరింత జాగ్రత్త వహించాలని నిర్ణయించుకున్నా. ప్రస్తుతం నేను హిందీలో ఓ సినిమా చేస్తున్నా. అలాగే తమిళ తెలుగు ద్విభాషా చిత్రం ఒకటి చేస్తున్నా. మరికొన్ని సినిమాలు లైనప్‌లో ఉన్నాయి. వాటి వివరాల్ని త్వరలో ప్రకటిస్తారని కేతిక తెలిపింది.

## రాణి అహల్యాబాయి జీవిత చరిత్ర

**చిత్రం తీస్తామని వెల్లడించి మహా సీఎం**

ఇప్పటికే ఎంతోమంది ధీరుల బయోపిక్‌లు ప్రేక్షకులను ఆకట్టుకున్న క్రమంలో తాజాగా మరాఠి రాణి అహల్యా బాయి హోల్కర్ జీవితం తెరకెక్కనుంది. ఆమె జీవితగాథ ఆధారంగా సినిమా తీయనున్నట్లు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ప్రకటించారు. రాణి అహల్యా బాయి హోల్కర్ 300వ జయంతిని పురస్కరించుకొని మహారాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రమంతటా కొన్ని ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టింది. అలానే ఆమె జీవితం ఎంతోమందికి స్ఫూర్తి అని అందుకే సినిమాగా ప్రేక్షకులకు అందించాలని నిర్ణయించుకున్నట్లు సీఎం తెలిపారు. దీనిపై ఇప్పటికే చర్చలు ప్రారంభమైనట్లు వెల్లడించారు. మరాఠీతో పాటు ఇతర భాషల్లోనూ ఈ సినిమా విడుదల చేయనున్నట్లు చెప్పారు. దూరదర్శన్, ఇతర ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లలోనూ రాణి అహల్యా బాయి హోల్కర్ బయోపిక్ అందుబాటులో ఉండేలా చూస్తామని అన్నారు. ఇటీవలే మరాఠా యోధుడు శంభాజీ మహారాజ్ వీరగాథ 'ఛావా' ప్రేక్షకుల ముందుకువచ్చి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో నటించిన ఈ సినిమా విడుదలైన అన్ని భాషల్లోనూ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న 'ఛావా' ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులో ఉంది.




## బాలీవుడ్ నటుడు అమీర్‌తో అల్లు అర్జున్ భేటీ

బాలీవుడ్ అగ్ర కథానాయకుడు అమీర్‌ఖాన్‌ను అల్లు అర్జున్ కలిశారు. ముంబయిలోని ఆమిర్ నివాసానికి వెళ్లిన బన్నీ ఆయనతో కలిసి కొంత సమయం ముచ్చటించారు. ప్రస్తుతం ఈ ఫొటో వైరల్ అవుతుండగా.. అభిమానులు వీరిద్దరి కాంబినేషన్‌లో సినిమా వస్తుందేమోనని ఆశిస్తున్నారు. ఇటీవల ఆమిర్‌ఖాన్ మాట్లాడుతూ తన డ్రీమ్ ప్రాజెక్ట్ 'మహా భారతం' గురించి తెలిపారు. అందులో అగ్ర కథానాయకులు భాగం కానున్నట్లు చెప్పారు. దీంతో బన్నీ ఈ ప్రాజెక్ట్‌లో నటించనున్నారా అనే సందేహాలు వస్తున్నాయి. ప్రస్తుతం అట్లీ– సినిమాతో బిజీగా ఉన్నారు అల్లు అర్జున్. ఇందులో ఆయన ద్విపాత్రాభినయంలో నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం దీని ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఇందులో అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారు. దీనికోసం అట్లీ, అల్లు అర్జున్ లాస్ ఏంజెలెస్‌లోని ప్రముఖ వీఎఫ్ఎక్స్ సంస్థను ఇటీవల సంప్రదించారు. ఇందులో హాలీవుడ్ తరహాలో విజువల్స్ ఉండనున్నట్లు తెలిపారు.



## తెలుగు వెబ్ సిరీస్‌లోకి కోవై సరళ



లేడీ కమెడియన్ ఎవరంటే ఠక్కున గుర్తొచ్చే పేరు కోవై సరళ. అప్పట్లో ఇండస్ట్రీలో ఆమె పేరు మారుమోగింది. ముఖ్యంగా బ్రహ్మానందం, కోవై సరళ జోడికి ప్రత్యేకంగా ఫ్యాన్స్ ఉండేవారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో అనేక చిత్రాల్లో నటించి, తనదైన బాషతో డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్‌తో దాదాపు రెండు దశాబ్దాల పాటు కోవై సరళ అందరినీ మెప్పించింది. అయితే కారణాలు ఏవైనా ఆమె కొంతకాలంగా తెలుగు సినిమాలకు దూరమైంది. తెలుగు అని కాదు తమిళంలో కూడా అడపాదడపా సినిమాలు చేస్తోంది. అలా తెలుగులో డబ్ అయ్యి వచ్చిన సినిమాలను మాత్రమే తెలుగు వాళ్ళు చూసి ఆనందించాల్సిన వస్తుంది. అయితే తాజా సమాచారం ప్రకారం ఇప్పుడు కోవై సరళ ఓ తెలుగు వెబ్ సీరిస్‌లో ఎంట్రీ ఇస్తోందట. యంగ్ హీరోయిన్ రీతూ వర్మ, శివ కందుకూరి జంటగా నటిస్తున్న వెబ్ సీరిస్ 'దేవిక అండ్ డానీ'. ఈ సిరీస్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్ ఇటీవలే రిలీజ్ అయింది. రీతూవర్మ కు ఇదే మొదటి వెబ్ సీరిస్. 'శ్రీకారం' మూవీ ఫేమ్ బి. కిశోర్ ఈ వెబ్ సీరిస్ ను డైరెక్ట్ చేశాడు. అతనితోపాటు– ఇందులో సూర్య వశిష్ఠ, సుబ్బరాజు, మౌనికా రెడ్డి, సోనియా సింగ్, చాగంటి సుధాకర్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. జయ్ క్రిష్ దీనికి మ్యూజిక్ అందించాడు. త్వరలో ఈ వెబ్ సీరిస్ జియో హాట్ స్టార్ లో స్ట్రీమింగ్ కానుంది. మరి కోవై సరళ కామెడీ కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురుచూస్తున్న తెలుగువారికి ఆమె ఈ వెబ్ సీరిస్ తో ఎలాంటి వినోదాన్ని పండిస్తుందో చూడాలి.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741